శతారుణ గీతాంజలి
రూ.180/-
పేజీలు:180



నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



పోలీసింగ్‌లో సమూల మార్పులు
బెయిల్ పిటిషన్ ఉపసంహరించుకున్న బండి భగీరథ 10
ఘటనలు అసాంఘిక శక్తుల పనే... కుట్రపూరితంగానే రైళ్లలో అగ్నిప్రమాదాలు 07



సంపుటి 09, సంచిక: 171 | గురువారం | 21-05-2026 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00


## కోనేరులో పడి ముగ్గురు చిన్నారులు మృతి

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండపూర్ గ్రామంలో విషాదచాయలు

ప్రజాపక్షం/జగిత్యాల



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండపూర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆటలాడుకుంటూ వెళ్లిన ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తు కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. బుధవారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ ఘటనలో ఒకేసారి ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు తరువాయి 12లో

## కుల గణన సమర్థనీయమే

- వెనుకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలుచేయాలంటే సంఖ్య తెలియాల్సిందే
- విధానపరమైన అంశాల్లో జోక్యం చేసుకోలేం
- జనగణనలో కులగణనకు మినహాయింపు పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ :** జనాభా లెక్కల్లో కులాల వివరాల సేకరణను మినహాయించాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఇది విధానపరమైన అంశమని అందువల్ల జోక్యం చేసుకోలేమని స్పష్టంచేసింది. వెనుకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే వారి సంఖ్య ప్రభుత్వానికి తెలియాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఏజెన్సీలు కులగణన సమాచరాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సర్వోన్నత తరువాయి 8లో



సాస్కి కింద తెలంగాణకు అదనంగా

## రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం చేయండి

- విద్యారంగ పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బిఎం మినహాయింపునివ్వండి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్

స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెంట్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ (సాస్కి) కింద తెలంగాణ రాష్ట్రానికి అదనంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. విద్యా రంగ పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బిఎం మినహాయింపును ఇవ్వాలని కోరారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భట్టి విక్రమార్క న్యూఢిల్లీలో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, విద్యా రంగంలో చేపడుతున్న భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలు, మౌలిక వసతుల విస్తరణకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, విద్యా రంగంలో తరువాయి 12లో

## హైదరాబాద్ వెలుపల జిసిసిలు

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీ

డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రత్యేక పాలసీ

ఫ్యూచర్ సిటీలో ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయింపు

- జిల్లాలకూ ఐటి విస్తరణ : ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలను కొత్త వృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దాలి
- పెట్టుబడులు కేవలం హైదరాబాద్‌కే కేంద్రీకృతం చేయొద్దు
- భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలి
- పరిశ్రమల శాఖపై సమీక్షలో అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణలో ఐటి, పరిశ్రమల అభివృద్ధిని ఇక హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా జిల్లాలకు విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలను కొత్త వృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దుతూ, హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జిసిసిలు), డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే విధానాన్ని రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఐటి, పరిశ్రమల శాఖలపై బుధవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం పలు కీలక నిర్ణయాలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పరిశ్రమల శాఖ తరువాయి 8లో




ఒఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచండి
ఎండల పట్ల జిల్లా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి 08


## ఏకపక్ష,ఆధిపత్యవాదాలు విజృంభిస్తున్నాయ్

ట్రంప్‌పై పరోక్షంగా జిన్‌పింగ్ బహిరంగ విమర్శ

- పశ్చిమాసియా ఘర్షణలను తక్షణమే ముగించాలి
- హేతుబద్ధ ప్రపంచ సాధనకోసం కలిసి పనిచేద్దాం
- భద్రతామండలిలో దీర్ఘకాలిక,వ్యూహాత్మక దృక్పథం
- పుతిన్‌తో భేటీలో చైనా అధ్యక్షుడు పిలుపు



**బీజింగ్:** పశ్చిమాసియాలో ఘర్షణలు-వైరాలను తక్షణం ముగించాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ పిలుపు ఇచ్చారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్‌లో సమావేశం జరిపారు. అంతర్జాతీయ పరిస్థితి పూర్తి అస్థిరంగా, అల్లకల్లోలంగా ఉందని జిన్‌పింగ్ అన్నారు. ఏకపక్షవాదం, ఆధిపత్యవాదం మళ్ళీ విజృంభిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరు ప్రస్తావించకుండా బాహాటంగా విమర్శలు చేశారు. ప్రపంచ పాలనావ్యవస్థను మరింత హేతుబద్ధంగా, న్యాయబద్ధంగా తీర్చి దిద్దడానికి ఇరు దేశాలు కలిసి పనిచేయాలని, చైనా-రష్యా మధ్య మరింత సన్నిహిత సమన్వయం కొనసాగాలని పిలుపు ఇచ్చారు.ప్రపంచ వ్యవహారాలను చక్కదిద్దడంలో ఐక్యరాజ్యసమితిలో కలిసి పనిచేద్దామని రష్యాను కోరారు. "ప్రపంచ వేదిక ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వత సభ్యదేశాలుగా రష్యా,చైనా రెండూ ప్రపంచంలో ముఖ్యమైన పెద్ద దేశాలు, కనుక ఒక వ్యూహాత్మకమైన,దీర్ఘకాలిక దృక్పథాన్ని అనుసరించాలి, ఆ దృక్పథంతో సమన్వయంగా ముందుకు ప్రయాణం చేయాలి,అభివృద్ధికి మార్గదర్శనం చేయాలి, ముందుకు తీసుకువెళ్ళాలి,సమగ్ర,సంపూర్ణ వ్యూహాత్మక సమన్వయంతో అతున్నతమైన నాణ్యతా ప్రమాణాలతో గౌరవప్రదమైన మన రెండు దేశాలను పునరుజ్జీవింపజేయాలి, ప్రపంచ పాలనావ్యవస్థను, న్యాయబద్ధంగా హేతుబద్ధంగా తీర్చిదిద్దడానికి రష్యా-చైనా ఉమ్మడిగా కృషి చేయాలి" అని జిన్‌పింగ్ తరువాయి 8లో

## ఘోస్ట్ సిమ్ నెట్‌వర్క్‌పై 'ఆపరేషన్ ఆక్టోపస్ 3.0'

13 రాష్ట్రాల్లో దాడులు.. 66 మంది నిందితుల అరెస్ట్
544 సిమ్‌కార్డులు స్వాధీనం

ప్రజాపక్షం/హైదరాబాద్



సైబర్ నేరగాళ్లకు వరంలా మారుతున్న ఘోస్ట్ సిమ్ కార్డుల నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని హైదరాబాద్ సిటీ పోలీసు సైబర్ క్రైమ్ విభాగం 'ఆపరేషన్ ఆక్టోపస్ 3.0'ను నిర్వహించింది. గతంలో మ్యూల్ ఖాతాదారులపై ఆపరేషన్ ఆక్టోపస్ 1.0, నేరాలకు సహకరిస్తున్న బ్యాంకు అధికారులపై ఆపరేషన్ ఆక్టోపస్ 2.0 నిర్వహించగా.. తాజాగా సైబర్ నేరాలకు వెన్నెముకగా నిలుస్తున్న 'ఘోస్ట్ సిమ్' వ్యవస్థపై 'ఆపరేషన్ ఆక్టోపస్ 3.0'తో ఉక్కుపాదం మోపింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించిన 1194 ఘోస్ట్ సిమ్ కార్డుల ఆధారంగా 18 ప్రత్యేక బృందాలు దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లో ఏడు రోజుల పాటు దాడులు నిర్వహించాయి. ఈ క్రమంలో మొత్తం 66 మంది నిందితులను అరెస్ట్ చేశారు. మొత్తంగా 544 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. వాటిలో 432 సీల్డ్ సిమ్ లు ఉండగా.. 112 ఓపెన్డ్ సిమ్ లు ఉన్నాయి. వీరిలో 44 మంది ఘోస్ట్ సిమ్ కార్డుల వినియోగదారులు, 20 మంది పాయింట్ ఆఫ్ సేల్ ఏజెంట్లు లేదా టెలికాం ప్రమోటర్లు, ఇద్దరు సిమ్ కార్డుల సరఫరాదారులు ఉన్నారు. వీరంతా కలిపి దేశవ్యాప్తంగా నమోదైన 76 సైబర్ నేరాల్లో భాగస్వాములైనట్లు తేలింది. ఈ నేరాలకు సంబంధించిన మొత్తం మోసం విలువ రూ.101.87 కోట్లు. టెలికాం నెట్‌వర్క్ వారీగా పరిశీలిస్తే.. అరెస్టయిన పీఓఎస్ ఏజెంట్లలో వొడాఫోన్ ఐడియాకు చెందిన వారు 10 మంది, ఎయిర్‌టెల్‌కు చెందిన వారు ఏడుగురు, జియోకు చెందిన వారు ముగ్గురు ఉన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, హర్యానా, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లో ఈ దాడులు జరిగాయి. ఈ కేసుల విచారణలో కీలక విషయాలు బయటకు వచ్చాయి. వినియోగదారులు కొత్త సిమ్ తీసుకోవడానికి తరువాయి 12లో

## హైదరాబాద్ మెట్రో రెండో దశకు ఇబ్బందేమీ లేదు

- 50 : 50 నిష్పత్తి ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుచేసే ప్రాతిపదికన ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం సిద్ధం
- ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 162 కిలోమీటర్ల మేర విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించింది
- సానుకూలంగా పరిశీలించి కేంద్రం తదుపరి చర్యలు చేపడుతుంది
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో భేటీ

ప్రజాపక్షం/హైదరాబాద్



హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టు పట్ల కేంద్ర ప్రభుత్వానికి సూత్రప్రాయంగా ఎటువంటి ఇబ్బంది లేదని, ఈ ప్రాజెక్ట్‌ను 50:50 నిష్పత్తి ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుచేసే ప్రాతిపదికన కేంద్రం ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 162 కిలోమీటర్ల మేర మెట్రో రెండో దశ విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించిందని, దీనిని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, తదుపరి చర్యలు చేపడుతుందన్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో కొనసాగుతున్న వివిధ కీలక ప్రాజెక్టుల అంశంపైన వారు సమీక్ష నిర్వహించాను. ఈ సందర్భంగా నగరాభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, ప్రజా రవాణాకు తరువాయి 12లో



## నీట్ ప్రశ్నా పత్రం లీకేజీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- వామపక్ష పార్టీల నేతలు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్

నీట్ ప్రశ్నా పత్రం లీకేజీ ఘటన కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని, ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వామపక్ష పార్టీల నేతలు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో "నీట్ పరీక్ష పేపర్ లీక్ విద్యార్థుల భవిషత్తు, విద్యా వ్యవస్థపై ప్రభావం" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పుట్టా లక్ష్మణ్(ఎఐఎస్ఎఫ్), టి. నాగరాజు (ఎస్ఎఫ్ఐ), ఎస్. అనిల్ (పిడిఎస్‌యు), పొడపంగి నాగరాజు(పిడిఎస్‌యు) అధ్యక్షత వహించారు. రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు తరువాయి 12లో

## వర్తక సంఘంలో 'ప్రక్షాళన'!

- యాదగిరిగుట్టలో టిటిడి తరహా విధానాల అమలుకు అధికారుల కసరత్తు
- లబ్ధిదారుల ఎంపికకు రేషన్, ఓటర్ కార్డులే ప్రామాణికం
- ఒకే కుటుంబంలో ఒకరికే షాపు.. సంపన్నులకు ఇక నో ఎంట్రీ!
- సుమారు 30 మందిపై ప్రభావం.. స్థానికంగా తీవ్ర చర్చనీయాంశం



ప్రజాపక్షం/యాదాద్రి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కొండపై వ్యాపారాల నిర్వహణలో దేవాదాయ శాఖ అధికారులు ప్రక్షాళన పర్వానికి శ్రీకారం చుట్టారు. గత కొన్నేళ్లుగా సాగుతున్న వర్తక సంఘం దుకాణాల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా మార్చేందుకు దేవస్థాన ఇఒ భవాని శంకర్ కసరత్తు ముమ్మరం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం అనుసరిస్తున్న పద్ధతులను ఇక్కడా అమలు చేసేందుకు అధికారులు వ్యూహరచన చేస్తున్నారు. దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం దారిద్ర రేఖకు దిగువన ఉన్న స్థానిక పేదలకే దుకాణాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నారు. 2016 సంవత్సరానికి ముందు యాదగిరిగుట్ట కొండపై వివిధ వ్యాపారాలకు సంబంధించి విడివిడిగా షాపులు ఉండేవి. అయితే, యాదాద్రి ఆలయ పునర్నిర్మాణ పనుల క్రమంలో కొండపైన ఉన్న దుకాణాలన్నింటినీ అధికారులు నేలమట్టం చేశారు. దీనివల్ల ఉపాధి కోల్పోయిన సుమారు 113 మంది దుకాణదారులు తామంతా తరువాయి 8లో

## నేటి నుంచి సరస్వతీ అంత్య పుష్కరాలు

- జూన్ 1 వరకు కొనసాగింపు
- 30 నుండి 40 లక్షల మంది హాజరయ్యే అవకాశం
- విస్తృత ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- పుష్కరాలు వైభవంగా జరుపుకోవాలి సిఎం రేవంత్‌రెడ్డి పిలుపు

ప్రజాపక్షం/ హైదరాబాద్



కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను చేసింది. పుష్కర స్నానాలు ఈ నెల 21 నుండి 12 రోజుల పాటు (జూన్ 1 వరకు) జరగనున్నాయి. ఈ పుష్కరాలకు 30 నుండి 40 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల సందర్భంగా జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద కాయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో తరువాయి 8లో

# విద్యామంత్రి ప్రధాన్ బాధ్యతా రాహిత్యం

నీట్–అండర్ గ్రాడ్యుయేట్ 2026 ప్రశ్నాపత్రం లీకేజి మాఫియా చేతికిచిక్కి లక్షలాది విద్యార్థుల భవితవ్యంతో వారు చెలగాటమాడిన నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా సమర్పించాల్సిందిపోయి బాధ్యతారహితంగా వ్యవహరించటం క్షంతవ్యం కాదు. సుప్రీంకోర్టు నుంచి, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నుంచి అనేక సిఫారసులు, ఉత్తర్వులు ఉన్నప్పటికీ కేంద్రప్రభుత్వం టెస్టింగ్ ఏజన్సీని వ్యవస్థాగతంగా సంస్కరించలేదు. 2024లో పేపర్‌లీక్, మాల్‌ప్రాక్టీసు కుంభకోణం బయటపడినాక కూడా మాటలు తప్ప చేతల్లో అదే తాత్సారం. అశ్రద్ధ. ఈ సంవత్సరం మే3న నిర్వహించిన పరీక్ష అనంతరం మళ్లీ లీకేజీ స్కాం బయటపడింది. కేసును సిబిఐకి అప్పగించారు, వారు రోజువారీ చేస్తున్న అరెస్టులు ఈ కుంభకోణం నెట్‌వర్క్ లోతు, విస్తృతిని బయటపెడుతున్నది.

నేరం జరిగినట్లు గుర్తించినాక దర్యాప్తు సాధారణమైన అనుసరణీయ ప్రక్రియ. నేరం జరగకుండా ఎందుకు నిరోధించలేకపోయారు, సంస్థాగతంగా ఎవరు బాధ్యులు? నిర్ధారించవలసింది విద్యామంత్రిత్వశాఖ అంతర్గత దర్యాప్తు. 'నీట్ పునఃపరీక్షకు ఫీజు ఉండదు, పరీక్ష పకడ్బందీగా నిర్వహిస్తాం, వచ్చే ఏడాది నుంచి పరీక్ష ఆన్‌లైన్ లో నిర్వహిస్తాం' వంటి ప్రకటనలు కన్నీటి తుడుపు మాటలే. అనేక భాషల్లో నిర్వహించే పరీక్ష ఆన్‌లైన్ ప్రశ్నాపత్రం పెద్ద సవాలు. ఆన్‌లైన్‌ను ఖరారు చేసేముందే సంతృప్తికరమైన, ఫలప్రదమైన టెస్టులు టెస్టింగ్ ఏజన్సీకి పరీక్ష. ఎందుకంటే దానికి సొంత యంత్రాంగం లేదు. ప్రైవేటు వ్యవస్థలపై ఆధారపడవలసిందే. పదేపదే పేపర్ లీకులకు మూలం ఇదే. ఎన్‌టిఏకి డబ్బు కొరత లేదు. ప్రభుత్వం నుంచి రూ.25కోట్ల ఆరంభ గ్రాంట్‌తో 2017లో కేంద్ర క్యాబినెట్ నిర్ణయం ద్వారా ఏర్పాటైన ఈ జాతీయ టెస్టింగ్ ఏజన్సీ 2018–19 మరియు 2023–24 మధ్య విద్యార్థుల నుంచి రూ.3,512.98 కోట్ల పరీక్ష – దరఖాస్తు ఫీజు వసూలు చేసింది. 2026 పరీక్షకు వసూలు సుమారు రూ.355కోట్లు.

ప్రభుత్వం ఇచ్చిన కార్పస్ ఫండ్‌ను ఎన్‌టిఏ తన అంతర్గత టెస్టింగ్ సామర్థ్యం నిర్మాణానికి లేదా వెండార్ మానిటరింగ్‌కు ఉపయోగించాలని విద్యపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 2025 నివేదికలో సిఫారసు చేసింది. అంతకుముందు మార్చిలో ఈ ప్యానల్, వార్షిక నివేదికను రూపొందించాలని ఎన్‌టిఏను కోరింది. దాన్ని పాటించకపోవటంతో అదీ సిఫారసును పునరుద్ఘాటించింది. మే 15 పత్రికాగోష్టిలో మంత్రి ప్రధాన్‌ను దీనిపై ఒక విలేకరి ఈ విషయమై ప్రశ్నించగా, ఆయన సమాధానం ఎంతో తలబిరుసుగా ఉంది. "పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రెడ్‌ఫ్లాగ్‌లపై (అభ్యంతరాలు) నేను వ్యాఖ్యానించను. అందులో ప్రతిపక్ష సభ్యులు కూడా ఉంటారు. వారు విషయాలను ఒక పద్ధతిలో రాస్తారు, మీకు కూడా తెలుసు" అన్నారు. ఇవి దుర్మార్గమైన వ్యాఖ్యలు.

ఈ వ్యాఖ్యలు పార్లమెంటును అవమానిస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు జైరాం రమేశ్ మంత్రిపై తమ ప్రివిలేజ్ మోషన్‌లో పేర్కొన్నారు. నీట్ – యుజి 2024 పేపర్ లీక్ కేసులో సుప్రీంకోర్టు తమ తీర్పులో "ఈ కేసులో చేసిన లోటుపాట్లను ఎన్‌టిఏ ఇప్పుడు నివారించుకోవాలి" అని చురక అంటించింది. కోర్టు తమ తీవ్రమైన ఆందోళనను రికార్డు చేసి, సంస్థాగతంగా సంస్కరణలు ఆదేశించింది. కోర్టు ఆదేశాలను పాటిస్తున్నట్లు 2024 డిసెంబర్‌లో ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది కూడా. అయితే విద్య మాఫియా కింద పేపర్ లీకేజీకి విస్తృతమైన యంత్రాంగం ఉన్నట్లు ఈ 2026 లీకేజి వెల్లడించింది. ఎన్‌టిఏ విద్యామంత్రిత్వశాఖ కింద పనిచేస్తున్నందున, ఈ విధంగా పదేపదే ప్రశ్నాపత్రాల లీకేజీకి విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజకీయంగా, అడ్మినిస్ట్రేటివ్‌గా బాధ్యులు. 2024 పేపర్ లీక్ అయినప్పుడే, 'ఇది సంస్థాగత వైఫల్యం' అని వ్యాఖ్యానించిన ప్రధాన్ సంస్కరణలు చేబడతామన్నారు. అది రాజకీయ ప్రకటనగానే మిగిలిపోయింది. సుప్రీంకోర్టు, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆదేశాలున్నప్పటికీ ఎన్‌టిఏ సంస్కరణలు పూర్తిగా అమలు చేయని విద్యామంత్రి, ఎన్‌టిఏ వైఫల్యాలను, పేపర్ లీక్‌లను విమర్శించేవారిపై విరుచుకుపడడం బాధ్యతా రాహిత్యం కాక మరేమవుతుంది.

ఇదిలావుండగా, ఎన్‌టిఏలో సంస్కరణల అమలును సమీక్షించే నిమిత్తం 21వ తేదీ(గురువారం) తమ ముందుకు రావలసిందిగా పార్లమెంటరీ ప్యానెల్ మే 18న ఎన్‌టిఏ ఛీఫ్‌ను ఆదేశించింది. ఈ సమీక్ష పర్యవసానంగా అయినా ఎన్‌టిఏ పనితీరు మెరుగుపడితే లక్షలాదిమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషిస్తారు. ●



## రిజర్వేషన్ల వ్యవస్థను బలహీనపరుస్తోంది

**బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్ల వ్యవస్థను బలహీనపరుస్తోంది. రాజ్యాంగం ప్రకారం హామీ ఇవ్వబడిన హక్కులను పొందడానికి ప్రజలు కోర్టులను ఆశ్రయించవలసి వస్తోంది. రాజ్యాంగ నిబంధనలను అమలు చేయించుకోవడానికి విద్యార్థులు, ఆశావహులు కోర్టుల తలుపులు తట్టవలసి వస్తే, ప్రభుత్వం పక్షపాతంతో ఉందని అర్థం చేసుకోవాలి. పక్షపాతంతో ఉన్నవారు నమ్మకద్రోహులు కూడా. రిజర్వేషన్ అనేది సామాజిక న్యాయం, సమానత్వానికి ఒక సాధనం. సమాజంలోని అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడాన్ని అధికార పార్టీ కోరుకోవడం లేదు.**

- సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్

# 'చదరంగ భీష్మ' దర్భా వెంకయ్య

మన దేశంలో చెస్ అనగానే విశ్వనాధ్ ఆనంద్, కోనేరు హంపి తదితర క్రీడాకారుల పేర్లు గుర్తుకు వస్తాయి. కానీ డెబ్భై ఏళ్ల క్రితమే దేశంలో చెస్ కు బలమైన పునాదులు పడ్డాయి. మహారాష్ట్రకు చెందిన రామ చంద్ర భార్గవ్ సప్రే మన దేశంలో చెస్ అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఆయన ఎవరి దగ్గర ప్రత్యేకంగా ఎటువంటి శిక్షణ తీసుకోక పోయినప్పటికీ చెస్‌లో అంతర్జాతీయ స్థాయిలో రాణించారు. ఆయన 1949నుండి 1976వరకు వివిధ చెస్ టోర్నమెంట్‌లలో పాల్గొని విశేషంగా రాణించారు.

1955లో తొలిసారి జాతీయ స్థాయి చెస్ పోటీలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరులో జరిగాయి. అంతకు ముందు వివిధ ప్రాంతాల్లో ప్రాంతీయ స్థాయి చెస్ పోటీలు జరిగేవి. ఏలూరులో జరిగిన జాతీయ స్థాయి చెస్ పోటీల్లో రామ చంద్ర సప్రేతో పాటు తెలుగు వాడైన దర్భా వెంకయ్య కూడా పాల్గొని విశేషంగా రాణించారు. ఇద్దరు హోరాహోరీగా తలబడి సంయుక్త విజేతలుగా నిలిచారు.అయితే రామ చంద్రకు మాత్రం గుర్తింపు వచ్చింది. ఆయన జీవిత చరిత్ర ఇండియన్ చెస్ హిస్టరీ పేరుతో బయటకు వచ్చింది.

వెంకయ్యకు మాత్రం ఎటువంటి గుర్తింపు రాలేదు. ఆయనను చదరంగ భీష్మ అని కూడా పిలుస్తారు. ఆయన కాకినాడ కు చెందిన వారు. 1950నుండి 1985వరకు దేశంలో చెస్ అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారు.

తొలి జాతీయ స్థాయి చెస్ పోటీలు జరిగి 70ఏళ్లు పైన అయింది. దేశంలో తొలి తరం చెస్ క్రీడాకారుడైన వెంకయ్యకు ఎటువంటి గుర్తింపు రాకపోవడం విచారకరం. రామ చంద్ర పేరుతో ఇప్పటికీ మహారాష్ట్రలో పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. 2024లో ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు లో 62వ జాతీయ స్థాయి చెస్ పోటీలు జరిగాయి. దీన్ని పురస్కరించుకొని అసోసియేషన్ ప్రతినిధులు వెంకయ్య పేరును ప్రస్తావించారు.

చదరంగ భీష్మగా పేరు పొందిన దర్భా వెంకయ్య తూర్పు గోదావరి జిల్లా (ప్రస్తుత కాకినాడ జిల్లా )లోని తునిలో అప్పన్న శాస్త్రి, వెంకట సుబ్బమ్మ దంపతులకు 1916ఆగస్ట్ 16న జన్మించారు. చిన్నతనం నుంచి వీరి కుటుంబానికి దైవ చింతన ఎక్కువ. వెంకయ్య బాల్యం తునిలో గడిచింది. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం తునిలోనే జరిగింది.వెంకయ్య తండ్రి అప్పన్న శాస్త్రి ఆ రోజుల్లోనే ముంబైలో ఇంజినీరింగ్ కోర్స్ చదివారు. వెంకయ్యకు ఒక సోదరి ఉన్నారు. తర్వాతకాలంలో వారి కుటుంబం కాకినాడకు వచ్చింది.వెంకయ్యకు చెస్ అంటే చాలా ఇష్టం. ఆయన విద్యాభ్యాసం పూర్తి అయిన తర్వాత ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. ఆయన కాకినాడలోని యం. ఎస్. ఎన్ చారిటీస్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులుగా 35ఏళ్ల పాటు పనిచేసారు. ఆయనకు బోధన అంటే చాలా ఇష్టం. బోధనకు ఆటంకం కలుగుతుందని ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి లభించినా, తిరస్కరించారు.ఖాళీ సమయంలో చెస్ ఆడేవారు.

ఒకవైపు ఉపాధ్యాయ వృత్తిలో నిరంతరం బిజీగా ఉంటూనే, మరో వైపు చెస్‌లో తన ప్రతిభను కన బర్చేవారు.ఆయనకు సీతా మహాలక్ష్మి తో వివాహం జరిగింది. ఆయనకు ఏడుగురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు. వారందరికి వివాహం జరిగింది. వారి కుటుంబ సభ్యులు ఉద్యోగాల నిమిత్తం వేరు వేరు ప్రాంతాల్లో స్థిర పడ్డారు. కొందరు కాకినాడ లోనే ఉంటున్నారు.

1955 మే15నుండి 28వరకు ఏలూరులో జరిగిన తొలి జాతీయ చెస్ ఛాంపియన్ షిప్‌లో సప్రేతో పాటు సంయుక్త విజేతగా నిలిచిన వెంకయ్యకు పారితోషకం (నగదు బహుమతి)క్రింద 250రూపాయిలు లభించాయి. మరో విజేత సప్రే కు 250రూపాయలు వచ్చాయి. మూడవ స్థానంలో నిలిచిన ఆటగాడికి 300రూపాయలు లభించాయి. తర్వాత కాలంలో వెంకయ్యకు ఇతర దేశాల్లో ఆడటానికి అవకాశం వచ్చింది. రష్యా క్రీడాకారులతో తలపడే అవకాశం వచ్చినప్పటికీ, ఆర్థిక భారం కారణంగా ఆయన విదేశాలకు వెళ్లలేకపోయారు. ఆయన ఏ మాత్రం నిరాశ చెందకుండా చెస్ అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఆయన ఆధ్వర్యంలో ఏలూరు కేంద్రంగా రాష్ట్ర స్థాయిలో తొలి చెస్ సంఘం 1953లో ఏర్పడింది. వెంకయ్య అనేకమంది చెస్ ఆటగాళ్ళను ప్రోత్సహించారు. మాజీ ప్రపంచ ఛాంపియన్ గారీ కాస్పరోవ్ సైతం వెంకయ్య ప్రతిభను ప్రశంసించారు. ఆయన రష్యా వెళ్ళలేకపోయినప్పటికీ, లేఖల ద్వారా అక్కడి క్రీడాకారులతో చెస్ ఆడేవారు.

35ఏళ్లు సైన్స్ టీచర్‌గా పనిచేసి 1985లో పదవి విరమణ చేశారు. తీవ్ర అనారోగ్యంతో 1986మే 21నకాకినాడలో తుది శ్వాసవిడిచారు. ఆయన సతీమణి సీతా మహాలక్ష్మి 2009లో చనిపోయారు. దేశంలో చెస్ తొలి ఛాంపియన్‌గా నిలిచిన వెంకయ్యకు ఎటువంటి గుర్తింపు రాకపోవడం విచారకరం. ప్రస్తుతం తిరువూరుకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు, జెవివి ప్రతినిధి ఎం. రాం ప్రదీప్ వెంకయ్య జీవిత చరిత్రను రాస్తున్నారు. చెస్ ఆడితే మేధాశక్తి పెరుగుతుందని, కాబట్టి విద్యార్థులకు తప్పనిసరిగా చెస్ నేర్పించాలని ఆయన ఎప్పుడూ అంటూ ఉండేవారు.

*(మే 21 వెంకయ్య వర్ధంతి సందర్భంగా )*

**ఎం.రాం ప్రదీప్,** 9492712836

# దౌత్యనీతిని శాసిస్తున్న వాణిజ్యం

**టి.లక్ష్మీ నారాయణ**

*ఒకనాటి డంకల్ ప్రతిపాదనలు, అటుపై ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటిఒ) షరతులు భారతదేశ స్వావలంబనకు, వ్యవసాయ రంగానికి ప్రతికూలంగా ఉండడంతో వాటికి వ్యతిరేకంగా పోరాడిన ధన్యజీవి, రైతు మరియు కమ్యూనిస్టు ఉద్యమం ప్రముఖ నేత అమరజీవి **కా॥ కొల్లి నాగేశ్వరరావు**(1938–2020)ఆరవ వర్ధంతి మే 21సందర్భంగా ఈ వ్యాసం ప్రచురిస్తున్నాం – సం॥*



కా॥కొల్లి నాగేశ్వరరావు
ఆరవ వర్ధంతి

పెట్టుబడిదారీ ప్రపంచీకరణ మౌలికమైన మార్పులను తీసుకువచ్చి, ప్రపంచాన్ని పరస్పర ఆధారితంగా మార్చింది. అంతర్జాతీయ వాణిజ్యం ప్రపంచ ఆర్థిక స్వరూపాన్నే మార్చేసింది. సరఫరా గొలుసుల వ్యవస్థ జీవనాడిగా మారింది. వాణిజ్యాన్ని నియంత్రించే నియంత్రణ చట్రాలను ముఖ్యంగా పూర్వపు గాట్ మరియు దాని వారసురాలైన డబ్ల్యూటిఒ యొక్క ఆవిర్భావం, అది పోషించిన పోషిస్తున్న పాత్రను విశ్లేషించుకోవడం అవసరం. శక్తిమంతమైన దేశాలే డబ్ల్యుటిఒ తీర్పులను విస్మరిస్తుండటంతో, దాని మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. కొన్ని జంతువులు తమ పిల్లలనే చంపుకుని తింటాయట. ఆ రీతిలోనే డబ్ల్యూటిఒ ఆవిర్భావానికి ముఖ్యపాత్రధారి అయిన అమెరికానే దాని పతనానికి కారణమౌతున్నది. అసమతుల్య ప్రపంచం పేద, వెనుకబడిన, అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందిన దేశాలుగా వర్గీకరించబడింది. అభివృద్ధి చెందిన దేశాలు వాణిజ్య రంగంలో పేద, వెనుకబడిన, అభివృద్ధి చెందుతున్న దేశాలను దోపిడీ చేయకుండా నిరోధించే పటిష్టమైన వ్యవస్థలను ఏర్పాటు చేయడం అత్యంత అవసరంగా కనపడుతున్నది. 'సిల్క్ రోడ్' ప్రారంభ రోజుల నుండి, సుంకాలు, వాణిజ్యంపై సాధారణ ఒప్పందం(గాట్1948–94) మరియు1995లో ఆవిర్భవించిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటిఓ) వరకు వాణిజ్య చరిత్రను విహంగ వీక్షణంగా, సుంకాలపై ట్రంప్ అనుసరించిన వ్యూహం పర్యవసానాలు, డబ్ల్యూటిఓను నిర్వీర్యం చేసిన వైనాన్ని పరిశీలిద్దాం.

తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించారు. సుంకాల యుద్ధంతో చైనాను నాశనం చేస్తానని విర్రవీగిన ట్రంప్ బీజింగ్ పర్యటనకు 18 మంది బహుళ జాతి కంపెనీల సిఇఓలను వెంటపెట్టుకుని వెళ్ళారు. వారిలో హైటెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫైనాన్షియల్ దిగ్గజాలు ఉన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సిఇఓలతో సమావేశమై, వారికి భరోసా కల్పించారని చెబుతున్నారు. ట్రంప్ పర్యటన విఫలమయ్యిందని విమర్శకులు వ్యాఖ్యానించారు.చైనా పైచేయి సాధించిందన్న భావన సర్వత్రా నెలకొన్నది. అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ కూడా పెదవి విరిచారు. ట్రంప్ సుంకాల యుద్ధం, రష్యా–ఉక్రెయిన్, మరీ ముఖ్యంగా అమెరికా ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్ పై సైనిక దాడితో పశ్చిమాసియా సంక్షోభం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టాయి. అధిక దిగుమతి సుంకాలను కేవలం రక్షణాత్మక సాధనాలుగా కాకుండా, విస్తృత భౌగోళిక రాజకీయ సాధనాలుగా ఉపయోగించుకోవడం ద్వారా ట్రంప్, అమెరికా వాణిజ్య భాగస్వాములను వేగంగా ద్వైపాక్షిక ఒప్పందాల వైపు నెట్టారు.ఈ నేపథ్యంలోనే ట్రంప్ బీజింగ్ పర్యటన చేశారు. ఇది, అమెరికా చైనా మధ్య కొనసాగుతున్న సుంకాల యుద్ధంలో ఆర్థిక కాల్పుల విరమణకు దారితీసి ఉండవచ్చు. పెట్టుబడిదారీ ప్రపంచీకరణ ప్రక్రియలో చైనా క్రియాశీలకమైన భాగస్వామిగా అవకాశాలను అందిపుచ్చుకున్నది. 2001లో ప్రపంచ వాణిజ్య సంస్థలో చేరి అంతర్జాతీయ వాణిజ్యరంగంలో ఆధిపత్య స్థానానికి ఎదిగింది. సంపన్న దేశమైన అమెరికా తర్వాత రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఆవిర్భవించింది. అమెరికా, చైనా రెండూ సమానమైన గొప్ప అగ్రరాజ్యాలని ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలియజేశారు. అంటే, ఇంతవరకు ఏకధృవ శక్తిగా చెలామణి అయిన అమెరికా మారిన ప్రపంచంలో అమెరికా చైనా ద్విధృవ శక్తులుగా ఉన్నాయని అధికారికంగా ఒప్పుకోవడమే. వాస్తవానికి ప్రపంచం బహుళ ధ్రువ ప్రపంచంగా మారుతున్నది.

యు.ఎస్., చైనా వాణిజ్య మండలిని, పెట్టుబడి మండలిని ఏర్పాటు చేసి, ద్వైపాక్షిక వివాదాల పరిష్కారానికి ఉమ్మడి చట్రాన్ని ఏర్పాటు చేయడానికి ఉభయ దేశాలు అంగీకరించాయి. ఇది, అధికారిక సంస్థాగత రక్షణ లేకుండా అమెరికా అస్తవ్యస్తమైన, ఏకపక్ష ఆర్థిక చర్యలను చేపట్టకుండా నిరోధిస్తుందని భావిస్తున్నారు. సెప్టెంబరులో జిన్‌పింగ్ అమెరికా పర్యటన సందర్భంగా దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నది. కీలకమైన భౌగోళిక రాజకీయ రంగంలో, ముఖ్యంగా తైవాన్‌ను దాటలేని రెడ్ లైన్‌గా జిన్‌పింగ్ స్పష్టంగా పేర్కొని, దౌత్య సంబంధాలకు సంబంధించి ట్రంప్ ముందరి కాళ్ళకు బంధం వేశారు. ఇరాన్, మధ్యప్రాచ్య లాజిస్టిక్స్‌కు సంబంధించిన తన వ్యూహాత్మక ఎత్తుగడల విషయంలో చైనా ఎటువంటి విధాన మార్పులకు అవకాశం ఇవ్వలేదు. తద్వారా, వాణిజ్య ఒత్తిడి వల్ల తన విస్తృత భౌగోళిక రాజకీయ లక్ష్యాలపై ఏమాత్రం రాజీపడకుండా చైనా వ్యవహరించింది. అమెరికా, చైనాల మధ్య సుంకాల యుద్ధం ముగిసిందని ఎవరూ భావించడం లేదు. ఈ సంఘర్షణ ఒక అస్తవ్యస్తమైన, తీవ్రమైన ఆర్థిక యుద్ధం నుండి అత్యంత నియంత్రిత, సంస్థాగత పోటీ దశలోకి మారిందన్న భావన వ్యక్తమవుతున్నది. ట్రంప్–జిన్‌పింగ్‌లు కరచాలనాలు చేసుకున్నా, ప్రపంచ మార్కెట్లు, ఆర్థికవేత్తలు మరియు భౌగోళిక రాజకీయ విశ్లేషకులు ఈ ఫలితాన్ని శాశ్వత శాంతి ఒప్పందంగా కాకుండా, ఒక అస్థిరమైన, లావాదేవీల తాత్కాలిక సంధిగా చూస్తున్నారు. వివాదాన్ని ముగించడానికి బదులుగా, దానితో చురుకుగా జీవించడానికి శిఖరాగ్ర సమావేశం ఒక యంత్రాంగాన్ని మాత్రమే ఏర్పాటు చేసింది. 200 బోయింగ్ విమానాల ఆర్డర్లు, సోయాబీన్ కొనుగోళ్లపై అంగీకారం కుదిరిందని ట్రంప్ తన ప్రకటనలో పేర్కొని, సాధించిన ఫలితంగా చెప్పుకున్నారు.

వాణిజ్య నూతన శకం: 1991లో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసినతర్వాత క్రమంగా ప్రపంచ వాణిజ్య రంగం పెనుమార్పులకు లోనయ్యింది. పెట్టుబడీదారి ప్రపంచీకరణ 'సార్వత్రికవాద' నమూనాను అనుసరించింది. ఒకే రకమైన నియమాలను డబ్ల్యూటీఓ అమలు చేసింది. ఒకే కరెన్సీ అమెరికా డాలర్ ఆధిపత్యం చెలాయిస్తూ వస్తున్నది. వర్తమాన యుగంలో అంతర్జాతీయ వాణిజ్యం ఒక జీవిత సత్యం. మనం ఒక బటన్‌ను నొక్కితే ప్రపంచవ్యాప్తంగా వస్తువులను ఆర్డర్ చేయవచ్చు. అంతర్జాతీయ వాణిజ్యం ఒక భారీ పరిశ్రమ. ఇది వేగంగా విస్తరిస్తూ, అభివృద్ధి చెందుతున్నది.

మొదటి ప్రపంచ యుద్ధం (1914–18) తర్వాత మహా ఆర్థిక మాంద్యం వచ్చింది. ఆ విపత్తు నుండి కోలుకోవడానికి చాలా సంవత్సరాల కాలం పట్టింది. అనేక దేశాలు శిథిలావస్థలోకి నెట్టబడ్డాయి. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమయ్యే నాటికి తీవ్ర ఆర్థిక సంక్షోభానికి దారితీసింది. రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలంలో అంతర్జాతీయ వాణిజ్యంలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ఐక్యరాజ్య సమితిలో చేరిన దేశాల సంఖ్య పెరిగింది. సభ్య దేశాల మధ్య మరింత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను తీసుకువచ్చింది. ఈ కాలంలో అనేక బహుళజాతి సంస్థలు నెలకొల్పబడ్డాయి. ఈ సంస్థలు ప్రపంచ వాణిజ్యాన్ని చాలా వరకు నియంత్రించాయి. అత్యంత శక్తివంతమైన సంస్థలుగా మారాయి. విధాన రూపకర్తలను తమ గుప్పెట్లో పెట్టుకుని, ప్రభుత్వాలపై లాబీయింగ్ చేస్తున్నాయి. ప్రకటనల ద్వారా వినియోగదారులను భారీగా ఆకర్షించి, మార్కెట్ వాటాను గణనీయంగా పెంచుకున్నాయి. మార్కెట్ లో పోటీదారులను కొనుగోలు చేయడం లేదా తొక్కేయడం చేస్తున్నాయి.

వాణిజ్యం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మార్చింది. నూతన అంతర్జాతీయ రాజకీయ ఆర్థిక వ్యవస్థను సృష్టించింది. వాణిజ్యం అనేది అంతర్జాతీయ సరిహద్దుల మీదుగా వస్తువులు మరియు సేవల మార్పిడి. ఇది ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఆదాయాన్ని పెంచుతుంది. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. పర్యావరణ నాణ్యతను పెంచుతుంది. స్వేచ్ఛా వాణిజ్యాన్ని స్వీకరించిన ప్రపంచ దేశాల్లో, ఆర్థిక వ్యవస్థలో మార్పులు నాటకీయంగా సంభవించాయి. చైనా ఆర్థిక శక్తిగా ఎదగడం అత్యంత ముఖ్యమైన మార్పు. 2001 నుండి చైనా వస్తువులు, సేవలలో అతిపెద్ద ఎగుమతిదారుగా ప్రపంచంలో అగ్రగామిగా ఉంది. ఇది ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా మారింది. అమెరికా ఆర్థిక వ్యవస్థలో మొదటి స్థానం, వాణిజ్యంలో రెండవ స్థానంలో ఉన్నది. తరువాత స్థానాల్లో జర్మనీ, జపాన్, ఫ్రాన్స్ ఉన్నాయి. మన దేశం అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా, అలాగే రత్నాలు నగలు, సుగంధ ద్రవ్యాలు, టీ, కాఫీ, పొగాకు ప్రధాన ఎగుమతిదారుగా ఉన్నది.

అభివృద్ధి చెందుతున్న, వర్ధమాన, తక్కువ అభివృద్ధి చెందిన దేశాలుగా వర్గీకరించబడిన గ్లోబల్ సౌత్ దేశాలు, భౌగోళికంగా, ఈ దేశాలు ప్రధానంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా, కరేబియన్ లో(జపాన్, దక్షిణ కొరియా మరియు ఇజ్రాయెల్ మినహా) ఉన్నాయి. గ్లోబల్ సౌత్ విషయానికొస్తే, చరిత్ర అనేది వలసవాద దోపిడీ నుండి 'నియమాల ఆధారిత' వ్యవస్థ వైపుకు జరిగిన పరివర్తన. గాట్, డబ్ల్యుటిఒ హయాంలో, అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ సొంత మార్కెట్లను తెరవవలసి వస్తుండగా, పాశ్చాత్య దేశాల సబ్సిడీల వల్ల తమ వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టబడడం, ఎగుమతులు నిరోధించబడడం ద్వారా తీవ్రంగా నష్టపోయాయి.

ప్రపంచ మధ్యవర్తి వ్యవస్థలో సంక్షోభం: వాణిజ్యానికి సర్వోన్నత మధ్యవర్తిగా ఉన్న డబ్ల్యూటిఒ, ప్రస్తుతం స్తబ్దత స్థితిలోకి నెట్టబడింది. న్యాయమూర్తుల నియామకాలపై అమెరికా దిగ్బంధనం కారణంగా అప్పిలేట్ బాడీ పనిచేయకుండా పోయింది. పర్యవసానంగా 'విధ్వంసక రాజకీయాల' యుగంలోకి ప్రవేశించాం. ప్రత్యామ్నాయంగా 60కి పైగా దేశాలు బహుళపక్ష మధ్యంతర వేదికల చుట్టూ తిరుగుతున్నాయి. ఇది న్యాయం కోసం ఒక 'ప్లాన్ బి'గా పనిచేస్తున్నప్పటికీ, దీనికి అసలు డబ్ల్యూటిఓకున్నంత సార్వత్రిక పరిధి లేదు. ఫలితంగా అభివృద్ధి చెందని దేశాలకు ప్రపంచ రక్షణ కవచం లేకుండా పోయింది. వాణిజ్యవాదపు నూతన యుగంలో డబ్ల్యూటీఓ తన ప్రాముఖ్యతను కోల్పోతోంది. డబ్ల్యూటిఒలో 166 సభ్య దేశాలు ఉన్నాయి. ఇవి సమిష్టిగా ప్రపంచ వాణిజ్యం లో 98% వాటాను కలిగి ఉన్నాయి. మార్కెట్లు ఒకదానికొకటి మూసుకుపోయినప్పుడు, ప్రపంచం మరింత ప్రమాదకరంగా, తక్కువ సంపన్నం గా మారుతుంది.

మనుగడ వ్యూహంగా ప్రాంతీయవాదం: ప్రపంచ వ్యవస్థ విచ్ఛిన్నమవుతున్న కొద్దీ, అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రాంతీయ వాణిజ్య కూటములను 'ఆర్థిక రక్షక పడవలు'గా భావిస్తున్నాయి. ఆఫ్రికాలో, కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా సుంకాలకు అతీతంగా డిజిటల్ చట్టాలు, కార్మిక ప్రమాణాలను సమన్వయం చేస్తూ, పాశ్చాత్య డిమాండ్ ఒడిదుడుకులకు తక్కువగా ప్రభావితమయ్యే అంతర్గత మార్కెట్‌ను సృష్టిస్తోంది. బ్రిక్స్ వంటి కూటములు 'దక్షిణ–దక్షిణ వాణిజ్యం'కు ప్రధాన చోదకాలుగా ఉన్నాయి. యూఎస్ డాలర్‌ను ఒక ఆయుధంగా మార్చడం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపులోని అస్థిరత, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై పునరాలోచనకు దారితీశాయి. డాలర్ నియంతృత్వం నుండి బయటపడి, స్థానిక కరెన్సీ సెటిల్మెంట్ విధానంలో చమురు, వ్యవసాయ ఉత్పత్తులు, టెక్నాలజీని రూపాయిలు, యువాన్లు లేదా దిర్హామ్‌లలో కొన్ని దేశాలు వర్తకం చేస్తున్నాయి. డబ్ల్యూటీఓ తన ఉనికిని నిలుపుకోవాలంటే, 'బహుళపక్ష వేదిక'గా దృఢంగా నిలబడాలి. ప్రతిఒక్కరికీ భద్రతను, వివాద పరిష్కారాన్ని పరిరక్షించే ప్రధాన నిబంధనల సమితిగా నిలవాలి. అదే సమయంలో, 'బహుళపక్ష' సమూహాలు హైటెక్ వాణిజ్యంలో వేగంగా ముందుకు సాగడానికి అనుమతించాలి. అభివృద్ధి చెందని, అభివృద్ధి చెందుతున్న దేశాలకు, కేవలం ప్రపంచ మార్కెట్‌లో 'ప్రవేశం' పొందడం వరకే కాకుండా వాటిలో స్వీయ నిర్ణయాధికారం సాధించే లక్ష్యంగా ఉండాలి. ప్రాంతీయ కూటములు, ప్రత్యామ్నాయ కరెన్సీలను ఉపయోగించుకోవడం ద్వారా గ్లోబల్ సౌత్ చివరకు నియమాలను పాటించేవారి స్థాయి నుండి నియమాలను రూపొందించేవారి స్థాయికి ఎదగాలి.

అమెరికా వాణిజ్య భాగస్వాములపై అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలు సమాఖ్య చట్టాన్ని ఉల్లంఘించాయని ఆ దేశ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ట్రంప్ ప్రభుత్వ ఆర్థిక ఎజెండాకు పెద్ద ఎదురుదెబ్బగా అభివర్ణించబడింది. అక్రమంగా వసూలు చేసిన 160 బిలియన్ డాలర్లు అదనపు సుంకాలను తిరిగి చెల్లించే ప్రక్రియ కొనసాగుతున్నది. అంతర్జాతీయ వాణిజ్య రంగంలో అస్థిరత, సంక్షోభం నెలకొన్నది. ప్రతిపాదిత అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పందం కేవలం ఆర్థిక ఒప్పందం మాత్రమే కాదు, అది వ్యూహాత్మక, విదేశాంగ, ఆర్థిక స్వావలంబన అంశాలను తాకే విస్తృతమైన పరిణామం. దాని షరతులు మన దేశ ప్రయోజనాలకు ప్రమాదకరమైనవన్న చర్చ జరుగుతున్నది.

# స్తంభించిన స్థిరాస్తి వ్యాపారం...నిలిచిన క్రయ, విక్రయాలు..

రెండు దశాబ్దాల పాటు మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా వర్థిల్లిన స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) వ్యాపారం ఇప్పుడు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. రెండేళ్లుగా క్రయ, విక్రయాలు నిలిచిపోయి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు వెలవెలబోతున్నాయి. ఇది ఒక ప్రాంతానికో ఓ జిల్లాకో పరిమితం కాలేదు. మొత్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలైంది. రూపాయికి రూపాయి లాభం వస్తుండడంతో చాలా మంది ఇండ్లు, నివాస స్థలాలు, వ్యవసాయ భూముల కొనుగోళ్లు, అమ్మకాలపై దృష్టిసారించారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగగా ఖమ్మం, హైదరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఈ జోరు ఎక్కువగా సాగింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, మహరాష్ట్రకు చెందిన పలువురు వ్యాపారులు ఖమ్మం, హైదరాబాద్ చుట్టు పక్కల స్థానికులతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేశారు. ఒక ఖమ్మంను ఉదాహరణగా తీసుకుంటే ఖమ్మం నగరానికి 25 కిలో మీటర్ల ఎటు చూసినా వ్యవసాయ భూములన్ని రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిపోయాయి. కొనుగోలు దారులు, అమ్మకందారులు వస్తూ పోతూ కార్ల జోరుతో శివారు ప్రాంతాలు కొత్త సందడిని సంతరించుకున్నాయి. నివాస స్థలాలు, భవనాలతో పాటు వ్యవసాయ భూముల ధరలు కూడా గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఖమ్మం నగరంలోనే 50వేల కుటుంబాలు రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ప్రత్యక్షంగా ఆధారపడగా లక్షల కుటుంబాలు పరోక్షంగా ఆధారపడి జీవించాయంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు కొనుగోళ్లు, అమ్మకాలు లేక మరో ఉపాధి మార్గం లేక సతమతమవుతున్నారు. కొందరు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి కుటుంబాలే ముఖం చాటేసే పరిస్థితి దాపురించింది. భవన నిర్మాణాలు వేగంగా జరుగుతున్న సమయంలో నిర్మాణ రంగంపై ఆధారపడిన సుతారులు, సెంట్రీంగ్, రాడ్ బెండింగ్, పెయింటర్స్‌తో పాటు ఇసుక, ఇటుక, సిమెంట్ రంగాల్లో పనిచేసే కార్మికులకు చేతినిండా పని దొరికేది. భవన నిర్మాణంపై ఆధారపడిన వ్యాపారాలు కూడా బాగా పుంజుకున్నాయి. కానీ ఇప్పుడు రియల్ వ్యాపారం సంక్షోభంలో కూరుకుపోయిన తర్వాత దీనిపై ఆధారపడిన వ్యాపారాలు చతికిలబడగా మరో ఉపాధి మార్గం లేక లక్షల కుటుంబాలు నైరాశ్యంలో కూరుకుపోయాయి. ఒక రూపాయికి రూపాయి లాభం వస్తుందని ఆశ పడి భూములు, నివాస స్థలాలు అప్పులు చేసి కొనుగోలు చేసిన వారు ఇప్పుడు వాటిని విక్రయించ లేక, కొనేనాధుడు లేక వడ్డీలు చెల్లించలేక



నరక యాతన అనుభవిస్తున్నారు. గతంలో ఉన్న ఆస్తులు మొత్తం ఊడ్చిపెట్టుకుని పోయే దయనీయ పరిస్థితి ఏర్పడింది. ధర తగ్గించి అమ్ముదామన్న అసలు కొనే నాధుడే లేడు. ఖమ్మం చుట్టు పక్కలతో పాటు జిల్లా వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వెంచర్లలో పిచ్చిచెట్లు కర తుమ్మలు మొలుస్తున్నాయి. సిమెంటు రోడ్లు, బిటి రోడ్లు వేసిన వెంచర్లలో సైతం కనీసం జన సంచారం కనిపించడం లేదు. రియల్ భూమ్‌లో వ్యవసాయ భూముల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. ఎక్కడో మారుమూల గ్రామాల్లో సైతం వ్యవసాయ భూమి ఎకరా రూ.25లక్షలకు పైబడి పలికింది. మధిర, వైరా, సత్తుపల్లి, పాలేరు నియోజక వర్గాల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో వ్యవసాయ భూములను కొనుగోలు చేశారు. ఇప్పుడు ఆ భూములు తిరిగి కొనేవారు లేరు. రియల్ ఎస్టేట్ వ్యాపారం స్తంభించడంతో ప్రతి నెల కోట్లలో టర్నోవర్‌లో ఉండే వ్యాపారాలు నిలిచిపోయాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం సంక్షోభంలో ఉన్న దశలో భూముల ధరలు పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ఉందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాపోతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం తిరిగి పుంజుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. రియల్ ఎస్టేట్ సంక్షోభం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి యేటా కోట్లాది రూపాయల ఆదాయాన్ని కోల్పోతుంది. ఒక ఖమ్మం జిల్లాలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా వచ్చే ఆదాయంలో సుమారు 60 శాతాన్ని కోల్పోయిందంటే రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలోచించుకోవచ్చు.

**ఏనుగు వెంకటేశ్వరరావు**

# బొగ్గు గ్యాసిఫికేషన్‌కు సింగరేణీ సిద్ధమే

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



ప్రజాపక్షం/హైదరాబాద్: దేశ వ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వివరించారు. కోల్ ఇండియా చేపడుతున్న గ్యాసిఫికేషన్ కార్యక్రమాల తరహాలోనే సింగరేణి కూడా తన బొగ్గు వనరులను ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతంగా వినియోగించే అవకాశాలను పరిశీలిస్తోందని,ఇందుకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానంలో బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారం అందించాలని కోరారు. న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో భట్టి విక్రమార్క బుధవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్ 2 మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ, బొగ్గును కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారితంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు, ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయన్నారు. సింగరేణి దక్షిణ భారతదేశ బొగ్గు సరఫరా, విద్యుత్ రంగ అవసరాలను తీర్చడంలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తుందని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణికి కొత్త బొగ్గు వనరుల సమీకరణ అత్యవసరమని ఆయన చెప్పారు.

**'కొయ్యగూడెం బ్లాక్'ను సింగరేణికి కేటాయించండి**

గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్స్ పరిధిలోని కొయ్యగూడెం బ్లాక్III తెలంగాణ విద్యుత్ అవసరాలకు కీలకమని, గతంలో ఈ బ్లాక్ వేలంలో కేటాయించినప్పటికీ నాలుగేళ్లు గడిచినా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని భట్టి విక్రమార్క కేంద్ర మంత్రికి వివరించారు. కొయ్యగూడెం బ్లాక్IIIను సింగరేణి సంస్థకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాడిచెర్ల కోల్ బ్లాక్IIకు సంబంధించి సింగరేణి ఇప్పటికే ప్రీమైనింగ్ కార్యకలాపాలు, అన్వేషణ పనులను చేపట్టిందని, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తాడిచెర్ల కోల్ బ్లాక్IIకు ఎంఎండిఆర్ చట్టం, 1957లోని సెక్షన్5 కింద ముందస్తు అనుమతి మంజూరు చేసి, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. సింగరేణి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రణాళికలు, కొయ్యగూడెం బ్లాక్III కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్II మైనింగ్ లీజ్ అంశాలపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో త్వరలోనే సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హామీనిచ్చారని భట్టి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సిఎండి జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ పొట్రు, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రొఫెసర్ మహమ్మద్ అన్సారి మృతి పట్ల కూనంనేని సంతాపం

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మహమ్మద్ అన్సారి మృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు సంతాపం,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మహమ్మద్ అన్సారి తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉస్మానియా వేదికగా జరిగిన అనేక ఉద్యమాలలో విద్యార్థులకు సహకారం అందించి, తాను కూడా పాల్గొన్నారన్నారు. ఇటీవల కాలంలో ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు ఆయనకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం అలుపెరుగని పోరాటం చేశారని, ఈ అంశంపై శాసనసభలో ప్రస్తావించినప్పటికీ అధికారులు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కుటుంబ సభ్యులకి అందే విధంగా చొరవ తీసుకోవాలని కూనంనేని సాంబశివరావు బుధవారం ఓ ప్రకటనలో కోరారు.

# కుల గణనపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

### జన గణనలో కుల గణన లెక్కిస్తేనే సామాజిక న్యాయం: మంత్రి పొన్నం





ప్రజాపక్షం/హైదరాబాద్: జన గణనలో కుల గణన లెక్కింపుకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. కుల గణన ద్వారా కచ్చితమైన లెక్కలున్నప్పుడే బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కుల గణన నిర్వహించి ఎవరెంతో వారికంతా అనే సామాజిక న్యాయంతో ముందుకు పోతుందని పేర్కొన్నారు. జన గణనలో కుల గణన చేస్తామని గతంలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి తరువాత కాలం 13లో బిసిల అంశం చేర్చలేదని ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనలో కాలం 13లో ఎస్‌సి, ఎస్‌టిలతో పాటు బిసి గణన లెక్కించాలని కోరామని గుర్తు చేశారు. కుల గణన వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సుప్రీం కోర్టు కొట్టివేయడం సామాజిక న్యాయానికి బలాన్నిచ్చేదిగా ఉందన్నారు. జన గణనలో కుల గణన లెక్కిస్తే సామాజిక న్యాయం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో బలహీన వర్గాలకు న్యాయం చేయడానికి కుల గణన నిర్వహించి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల చేయడానికి చట్టం చేశామని, ఆ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని, కేంద్ర ప్రభుత్వం బిల్లు ఆమోదింప చేయాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

**సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు కుల గణన కీలకం: మహేశ్ కుమార్ గౌడ్**

జనగణనలో కుల గణన చేపట్టాలన్న సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు టిపిసిసి అధ్యక్షుడు, ఎంఎల్‌సి బి.మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనగణనలో కుల వివరాల సేకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేస్తూ, వెనుకబడిన వర్గాల సంఖ్య ప్రభుత్వానికి తెలుసుకోవడం సంక్షేమ విధానాల రూపకల్పనకు అవసరమని వ్యాఖ్యానించిందన్నారు. దేశంలోని సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు కుల గణన కీలకమని కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోందన్నారు. కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కుల గణన అవసరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని, సామాజిక న్యాయం సాధనలో ఇది ముఖ్యమైన అడుగని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలకు వారి జనాభా ప్రాతిపదికన న్యాయం జరగాలంటే సమగ్ర కుల గణన తప్పని సరి అని కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విజయవంతమైందని, మంత్రులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో నిర్వహించిన ఈ సర్వే దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించిన కుల సర్వే నమూనాను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి దేశవ్యాప్తంగా అమలు చేయాలని మహేశ్ కుమార్ డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ సంబురాలు**

జనగణనలో కుల గణనకు మార్గం సుగమం చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతలు సంబరాలు నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని, సామాజిక న్యాయ దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగే ప్రక్రియలో న్యాయవ్యవస్థ తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కుల గణన అంశాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ప్రధాన చర్చగా తీసుకువచ్చారని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన కుల సర్వే సామాజిక న్యాయానికి దోహదపడిందని పేర్కొన్నారు.

## 22న 'ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక' జిల్లా స్థాయి సదస్సులు

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22వ తేదీన 'జిల్లా స్థాయి సదస్సు'లను నిర్వహించనుంది. '99 రోజుల యాక్షన్ ప్లాన్' పై అన్ని జిల్లాల్లో జిల్లా స్థాయి సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత మార్చి 6వ తేదీ నుండి జూన్ 12 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా '99 రోజుల యాక్షన్ ప్లాన్'ను అమలు చేసేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం సూచించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అన్ని జిల్లా కేంద్రాలలో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి సదస్సులలో మంత్రులు,ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఎలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొనే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా ఈ సదస్సులలో ముఖ్యమంత్రి సందేశం, '99 రోజుల యాక్షన్ ప్లాన్' చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు, ప్రజా ప్రతినిధుల సందేశాలు, రైతు భరోసా, ఇతర సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు వెల్లడించాలని ప్రభుత్వ సూచించింది. ప్రజాపాలనలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి(200 యూనిట్ల ఉచిత విద్యుత్), మహిళలకు రూ.500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మి పథకంతో ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం ఉచిత పంపిణీ, చేయూత పెన్షన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మహిళా స్వయం సంఘాలకు బ్యాంక్ లింకేజీ ఇందిరా మహిళాశక్తి, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ చీరలు, ఎంపిపి/జెడ్ పిపి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం భావించింది. అలాగే త్వరలో అమలు చేయనున్న కొత్త పథకాలపై కూడా జిల్లా స్థాయి సదస్సులలో ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఉదయం ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం, ఇంటర్మీడియేట్ చదివే దివ్యాంగుల విద్యార్థులకు మోటరైజ్డ్ వెహికిల్స్ పంపిణీ, రైతులకు సంబంధించి పంటమార్పిడి విధానాలు, ఆర్గానిక్ ఫామింగ్ తదితర అంశాలను కూడా జిల్లా స్థాయి సదస్సులలో ప్రస్తావించనున్నారు. ఈ సదస్సులను విజయవంతంగా నిర్వహించేందుకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్స్ పాటించాలని ఆయా విభాగాధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

## సుప్రీం తీర్పు కులగణన వ్యతిరేకులకు చెంపపెట్టు : జాజుల

ప్రజాపక్షం/హైదరాబాద్: జాతి జనగణనలో బిసి కులగణన చేపట్టవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, సుప్రీంకోర్టు తీర్పు కులగణన వ్యతిరేకులకు చెంపపెట్టు లాంటిదని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బిసి జనాభాను లెక్కించాలని, జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కాలని తాము దశబ్దాలుగా చేసిన పోరాట ఫలితమే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అని ఆయన తెలిపారు. కులగణన చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం బిసిలను మోసం చేయాలని చూసిందని, సుప్రీంకోర్టు తీర్పుతోనైనా కేంద్ర ప్రభుత్వం తమ మనసు మార్చుకుని ప్రస్తుతం మొదటి దఫా జరుగుతున్న కుటుంబాల లెక్కింపులో బిసి కుటుంబాల లెక్కింపు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# హైదరాబాద్‌కు మరో గ్లోబల్ దిగ్గజం..

● టెక్–ట్రావెల్ హబ్‌గా దూసుకెళ్తున్న నగరం ● 'సౌత్ వెస్ట్ ఎయిర్ లైన్స్' గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు




ప్రజాపక్షం/హైదరాబాద్: హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి టెక్–ట్రావెల్ క్లస్టర్‌గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యంతో పాటు అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలను ఆకర్షించేలా పటిష్ఠమైన పరిశ్రమ–ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. హైటెక్ సిటీలో అమెరికాకు చెందిన ప్రముఖ విమానయాన సంస్థ సౌత్ వెస్ట్ ఎయిర్ లైన్స్ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను బుధవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమానయానం, స్పేస్‌టెక్, డిఫెన్స్, డీప్‌టెక్ రంగాల్లో హైదరాబాద్ ఇప్పటికే వ్యూహాత్మక కేంద్రంగా ఎదుగుతోందన్నారు. గత రెండేళ్లలో వ్యాన్‌గార్డ్ మారియట్ ఇంటర్నేషనల్, హెచ్‌సిఎ హెల్త్ కేర్, హార్ట్‌ఫోర్డ్ బిఎఎస్ఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్‌ను తమ కార్యకలాపాల కేంద్రంగా ఎంచుకున్నాయని, తాజాగా సౌత్ వెస్ట్ ఎయిర్ లైన్స్ కూడా ఈ జాబితాలో చేరడం రాష్ట్రానికి గర్వకారణమని చెప్పారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా 'రెడీ టు వర్క్ ఫోర్స్' తయారీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పేర్కొన్నారు. ఆర్అండ్‌డీ, స్కిల్లింగ్, ఇన్నోవేషన్ రంగాల్లో గ్లోబల్ కంపెనీలతో భాగస్వామ్యానికి సమగ్ర రోడ్‌మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కొత్తగా ప్రారంభమైన ఈ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ సౌత్ వెస్ట్ ఎయిర్ లైన్స్‌కు వ్యూహాత్మక హబ్‌గా పనిచేస్తుందని, గ్లోబల్ నెట్‌వర్క్, సపోర్టింగ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, ఎంటర్‌ప్రైజ్ సామర్థ్యాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనుందని మంత్రి వివరించారు. డీప్ టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, డేటా అనలిటిక్స్, డిజిటల్ ఇంజినీరింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో నైపుణ్యం కలిగిన సుమారు వెయ్యి మందికి కొత్త ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. దీంతో అంతర్జాతీయ విమానయాన–సాంకేతిక రంగాల్లో హైదరాబాద్ బ్రాండ్‌కు మరింత గుర్తింపు లభించనుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ వెస్ట్ ఎయిర్ లైన్స్ వైస్ ప్రెసిడెంట్ & చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ లారెన్ వుడ్స్, గ్లోబల్ హెడ్ ఆఫ్ ఇన్నోవేషన్ (ఇండియా) కృష్ణ కల్లెపల్లి, ఐటి అడ్వైజర్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సిఆర్ ఫౌండేషన్‌లో జీవన వృద్ధాశ్రమం విలీనం

హైదరాబాద్ : కడప జిల్లా బక్రపేట వద్ద పోలీస్ బెటాలియన్ ప్రక్కన ఉన్న జీవన వృద్ధాశ్రయంను సంజీవమ్మ, మంచిరెడ్డి దంపతులు నిర్మించి, దానిని చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసి చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్‌కు విలీనం చేసి బహుకరించారు. వారి ఈ మహత్తర సేవాభావానికి, సామాజిక బాధ్యతకు చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ తరపున దాని గౌరవాధ్యక్షుడు కె.నారాయణ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ వృద్ధాశ్రయాన్ని జూలై 1వ తేదీన పునరుద్ధరించి తిరిగి ప్రారంభిస్తున్నామని, 65 సంవత్సరాలు పైబడిన మహిళలు, పురుషులు, సంస్థ నియమ నిబంధనలు అంగీకరించిన పక్షంలో, ఇందులో చేరవచ్చునని అయన తెలిపారు.



కె.నారాయణతో సంజీవమ్మ, మంచిరెడ్డి దంపతులు

## ఎస్‌పి ఎదుట మాజీ నక్సలైట్ లొంగుబాటు?

### నిర్ధారణకు రికార్డులు జల్లెడ పడుతున్న పోలీసులు
### హైదరాబాద్‌కు తరలింపు



ప్రజాపక్షం/సూర్యాపేట : తాను మాజీ నక్సలైట్‌నని ప్రభుత్వం ప్రకటించిన రివార్డును ఇప్పించాలని కోరుతూ ఓ వ్యక్తి బుధవారం జిల్లా ఎస్‌పి కె.నరసింహ ఎదుట నేరుగా లొంగిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా రాపర్తి మండలం ఊకల్లు గ్రామానికి చెందిన పెద్దోజు జగన్ అలియాస్ దేవేంద్రాచారి (39) జిల్లాలోని ఆత్మకూర్(ఎస్) మండలం, పాతర్లపహాడ్‌కు గత నాలుగు సంవత్సరాల క్రితం తన కుటుంబతో వలస వచ్చి జీవనం సాగిస్తున్నాడు. లైన్‌మెన్‌గా అదే గ్రామంలో పనిచేస్తున్న తన బావ జూలూరి సుధాకర్ వద్ద ఉంటూ అర్వపల్లి మండలం కోడూరు, కొమ్మాల గ్రామాల్లో వడ్రంగి పనిని చేస్తున్నాడు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని పామేడు మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన సునీతతో వివాహం జరుగగా ఇటీవల కాలంలో భార్య తరపు బంధువు చనిపోవడంతో అక్కడికి వెళ్ళాడు. అక్కడి వారు అతనిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడి నుంచి తప్పించుకొని నేరుగా జిల్లా ఎస్‌పి ఎదుట లొంగిపోయాడు. లొంగిపోయిన పెద్దోజు జగన్ అలియాస్ దేవేంద్రాచారి అసలు నక్సలైటేనా? లేక ప్రభుత్వం అందించే రివార్డు కోసం ఇలా చేశాడా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇతడిపై ఎక్కడెక్కడ కేసులు ఉన్నాయి అనే కోణంలో దర్యాప్తు జరుపుతూ రికార్డులను జల్లెడ పడుతున్నారు. ఇక్కడ ఎలాంటి ఆధారాలు దొరకకపోవడంతో హైదరాబాద్‌లోని ఇంటిలిజెన్స్ కార్యాలయానికి తరలించారు.

# జోరందుకున్న మొక్క జొన్న కొనుగోళ్లు

### ఇప్పటి వరకు 11.54 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు పూర్తి



ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోళ్లు జోరుందుకున్నాయి. ఈ రబీలో 43.18 లక్షల మెట్రిక్ టన్నులు మొక్కజొన్న ఉత్పత్తి కానుందని అంచనా ఉంది. ఇందులో 21.59 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరుగుతాయని అంచనా వేసిన . ప్రభుత్వం జిల్లాల వారీగా మొత్తం 14.89 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 336 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. మే 20వ తేదీ నాటికి మొత్తం 11.54 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశారు. ఇందులో 9.53 లక్షల మెట్రిక్ టన్నులు గోదాములకు తరలించగా ఇంకా 2.01 లక్షల మెట్రిక్ టన్నులు గోదాములకు తరలించాల్సి ఉంది.మొక్క జొన్న కొనుగోళ్లకు మొత్తం 3.10 కోట్ల గన్నీ బ్యాగులు అవసరం కాగా ఇప్పటివరకు 2.42 కోట్ల బ్యాగులు సరఫరా అయ్యాయి. ఇంకా 67.84 లక్షల గన్నీ బ్యాగులు సర్దుబాటు చేయనున్నారు. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, ఖమ్మం, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబ్‌నగర్, నిర్మల్ జిల్లాల్లో హమాలీల కొరత, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో రవాణా సమస్యలతో కొనుగోళ్లు నిదానంగా సాగుతున్నాయి.

**ముందంజలో ఖమ్మం**

మొక్క జొన్న కొనుగోళ్లలో ఖమ్మం జిల్లా ముందంజలో ఉంది. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 2.54 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. తర్వాతి స్థానాల్లో నాగర్ కర్నూల్ 1.55 లక్షల మెట్రిక్ టన్నులు,వరంగల్ 1.11 లక్షల మెట్రిక్ టన్నులు, నిర్మల్ 1.05 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. మొక్క జొన్న నిల్వ చేసేందుకు మొత్తం 15.53 లక్షల మెట్రిక్ టన్నుల స్టోరేజ్ అవసరం కాగా, ప్రస్తుతం 12.75 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ స్థలం అందుబాటులో ఉంది. దీంతో ఎక్కడికక్కడే సరిపడే నిల్వ స్థలాలను గుర్తించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అదనంగా బుధవారం 27 వేల మెట్రిక్ టన్నుల నిల్వ చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించారు.ఇంకా రాష్ట్రవ్యాప్తంగా 2.48 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ స్థలాన్ని గుర్తించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

**పురపాలక సంఘ కార్యాలయము తాండూరు :: వికారాబాద్ జిల్లా**

ఇ - ప్రొక్యూర్ మెంట్ టెండరు నోటీసు (రీకాల్)

NIT.No. E1/Tenders/13/2026 తేది: 20.05.2026

పనిపేరు: అభివృద్ధి పనులు మరియు మౌళిక వసతులు (2) నెం.లు అంచనా మొత్తం రూ.7.00 లక్షలు, బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది & సమయం: 21.05.2026, ఉదయం.11:00 గంటలకు, బిడ్ల స్వీకరణకు చివరి తేది & సమయం: 25.05.2026 సాయంత్రం 4:00 గంటలకు. తదుపరి వివరాల కోసం అధికారి పేరు చిరునామా, తాండూరు పురపాలక సంఘం, శ్రీ.పి.మధుసుధన్ రెడ్డి, కమీషనర్, మొబైల్ నెం. 9849905909, శ్రీ. మణిపాల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, మొబైల్ నెం. 9701362735 మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://tender.telangana.gov.in లో చూడవచ్చును.

సం/- కమీషనర్
పురపాలక సంఘం తాండూరు

DIPR R.O. No. : 2720-PP/CL/ADVT/2026-27, Date: 20-05-2026

తెలంగాణ ప్రభుత్వం
**రోడ్లు & భవనాల శాఖ**

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

జిల్లా R&B అధికారి, (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) నాగర్‌కర్నూల్ జిల్లా : NIT Short Tender Notice No. EE/R&B/NGKL/Repairs (1 no.s)/2026-27, తేదీ: 16.05.2026. 1. నాగర్‌కర్నూల్ జిల్లాలో 1 (ఒక) పనికి సంబంధించి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) NGKL నెం. EE/R&B/NGKL/Repairs (1no.s) / 2026-27/, తేదీ: 16.05.2026 ప్రకారం, ఇ-ప్రొక్యూర్‌మెంట్ వేదిక ద్వారా ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి. 2. టెండర్ దారులు, టెండర్ షెడ్యూళ్లను ఇ-మార్కెట్ ప్లేస్ అయిన https://tender.telanagana.gov.in నుండి 26.05.2026 తేదీ ఉదయం 11.00 గంటల నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్లను స్వీకరించడానికి చివరి తేదీ: 01.06.2026 లోపు, సాయంత్రం 3.30 గంటల వరకు. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అయిన https://tender.telanagana.gov.in లో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) డివిజన్,
నాగర్‌కర్నూల్.

DIPR R.O. No. : 2692-PP/CL/ADVT/2026-27, Date: 20-05-2026

GHMC
**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
ZCTO, చార్మినార్ జోన్.

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్

NIT No. 02/ZCTO/CRZ/GHMC/2026-27, తేది: 20.05.2026, పని పరిధి: 2026-27 ఆర్థిక సంవత్సరానికి GHMC చెత్త రవాణా వాహనాలు మరియు అధికారుల వాహనాల కోసం ట్యూబ్లు, ఫ్లాప్‌లతో కూడిన టైర్ల సేకరణ, అంచనా విలువ: రూ.31.68 లక్షలు, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 22.05.2026 ఉ.11.00 గం.ల నుండి, బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది: 25.05.2026 ఉ.11.00గం.ల వరకు, అధికారి పేరు & చిరునామా: శ్రీ ఎస్.శ్రీరాములు, జెడ్‌సిటిఓ, సిఆర్‌జెడ్, జిహెచ్ఎంసి, హైదరాబాద్. ఫోన్ నెం. 9515050849. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.tender.eprocurement.gov.inలో చూడవచ్చు. గమనిక: టెండర్ ప్రకటన తేదీ తర్వాత 1% EMDని పొందాలి.

సం/- జెడ్‌సిటిఓ, సిఆర్‌జెడ్,
జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 2733-PP/CL/ADVT/2026-27, Date: 20-05-2026



## పోక్సో చట్టాలు కఠినంగా అమలు

నిందితులు ఎంతటి వారైనా శిక్షలు పడాల్సిందే

టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ప్రజాపక్షం/జడ్చర్ల : పోక్సో చట్టాలు కఠినంగా అమలు చేసి నిరుపేద న్యాయం జరిగేలా చూడాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం నాడు జడ్చర్ల పట్టణం లోని నిమ్మబై గడ్డలో ఇటీవల హత్యకు గురై మృతి చెందిన వైష్ణవి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై దుమ్మెత్తి పోశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాల అమూర్చేయుటంలో పూర్తిగా విఫలమవుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్ బాలికలపై అత్యాచారం జరిగిన హత్య జరిగిన ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కావాలంటే నిందితుల కఠినంగా శిక్ష పడాలని రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా 700 కోట్ల రూపాయలతో మహిళల ప్రత్యేక భద్రత కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారని అప్పట్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా కాపాడారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా జడ్పివైస్ చైర్మన్ కొండయ్య, శ్రీకాంత్, ఇంతియాజ్, కర్టే శ్రీను, రామ్మోహన్, నాగిరెడ్డి, శశికిరణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు

ప్రజాపక్షం/మక్తల్ : మఖ్తల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవన నిర్మాణానికై ప్రభుత్వం జి.ఓ.ఆర్.టి నెం.81 ద్వారా 9 కోట్ల రూపాయలకు పరిపాలన అనుమతులు ఇచ్చినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇ.నారాయణగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు నిధులు సమకూర్చిన స్థానిక మంత్రి డా.వాకిటి శ్రీహరి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులకు అనుకూలమైన ప్రదేశంలో వేగవంతంగా భవన నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## దేవాలయ బావిలో పడి యువకుడు మృతి

ప్రజాపక్షం/ధన్వాడ : ధన్వాడ మండల కేంద్రంలో పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయం ముందు గల కోనేరు బావిలో పడి యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. ధన్వాడ పట్టణానికి చెందిన మున్నా(27) బిసి కాలనీలో నివాసం ఉండేవాడు. ప్రతిరోజు అమలు పని చేసి జీవనం సాగించేవాడు. బుధవారం రోజున మధ్యాహ్నం సమయంలో స్నానం చేయడానికి వెంకటేశ్వర దేవాలయం ముందు ఉన్న బావికి వెళ్లాడు, స్నానం చేసి బట్టలను నానబెట్టి ఈతకు వెళ్లి, అదే సమయంలో పక్షవాతం రావడంతో బావిలో పడి మునిగి మరణించాడు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని బయటకు తీశారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని జిల్లా నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందజేత

ప్రజాపక్షం/ వెల్దండ : మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి దంపతులు రూ. 1 లక్ష విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు ఈ విరాళాన్ని వారు ప్రత్యేకంగా అందించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించేందుకు ఇటువంటి సహాయాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుద్దేటి ప్రభాకర్, దామోదర్ రెడ్డి, శ్రీదేవి సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్,చ వార్డు సభ్యులు జంగిలి ఆనంద్ శేఖర్, పిల్లి దేవేందర్, బీఆర్ఎస్ యువ నాయకులు జంగిలి ప్రవీణ్, బిట్టి సైదులు, టైలర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు... పంటల రొటేషన్‌పై అవగాహన

ప్రజాపక్షం/వీపనగండ్ల : మండల పరిధిలోని గోపాల్దిన్నేలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో " రైతు ముంగిటలో శాస్త్రవేత్తలు " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ శాస్త్రవేత్త డా.కె.కవితా రైతులకు పంటల రొటేషన్ పద్ధతి యొక్క ప్రాముఖ్యత, ప్రయోజనాల పై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకే భూమిలో పదే పదే ఒకే పంటను సాగు చేయడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు పురుగులు, వ్యాధులు, ఫంగస్ సమస్యలు అధికమయ్యే ప్రమాదం ఉందన్నారు. దీనిని నివారించేందుకు రైతులు సీజన్లకు అనుగుణంగా పంటలను మారుస్తూ సాగు చేసే పంటల రొటేషన్ విధానాన్ని అనుసరించాలని సూచించారు. పంటల మార్పిడి ద్వారా భూమిలోని పోషకాలు సమతుల్యంగా నిల్వ ఉండటంతో పాటు నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. అదేవిధంగా పరుగు మందులు, ఎరువుల వినియోగం కూడా తగ్గి రైతులకు సాగు ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు. ఒకే పంట పై ఆధారపడకుండా విభిన్న పంటలు సాగు చేయడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు లేదా మార్కెట్ ధరల మార్పుల కారణంగా కలిగే ఆర్థిక నష్టాలను కూడా తగ్గించుకోవచ్చన్నారు. రైతులు భూమిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ నీటిపారుదల, ఎరువుల నిర్వహణ, పంటల ఎంపికలో శాస్త్రీయ పద్ధతులను పాటిస్తే స్థిరమైన దిగుబడులతో పాటు మంచి ఆదాయం పొందవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత, వ్యవసాయ విస్తరణ అధికారి నరేష్, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులకు తప్పనిసరిగా అందాలి

ప్రజాపక్షం/వంగూర్ : ప్రభుత్వ పథకాలు అర్హులకు సకాలంలో అందాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. బుధవారం కొండ రెడ్డి పల్లి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తాగునీరు, విద్యుత్, విద్య, పారిశుద్ధ్య పనులు, వైద్యం సేవలు వంటి మౌలిక వసతుల కల్పన పై నిర్లక్ష్యం చేయకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యేక్షంగా లబ్ధి చేకూరేలా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌ం దేవ సహాయం, పంచాయతీ రాజ్, ఇంజనీర్ అధికారి విజయకుమార్, డీఈఓ రమేష్ కుమార్,తాసిల్దార్ మురళీమోహన్, సర్పంచ్ వెంకటయ్య, ఉపసర్పంచ్ వేమారెడ్డి, మండల శాఖ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్ర

## భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

ఘనంగా సురవరం ప్రతాపరెడ్డి 130వ జయంతి ఉత్సవాలు



ప్రజాపక్షం/వనపర్తి టౌన్ : తెలంగాణ వైతాళికుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, వనపర్తి నియోజకవర్గ మొట్టమొదటి ఎమ్మెల్యే సురవరం ప్రతాపరెడ్డి 130వ జయంతి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. వనపర్తిలోని తన స్వగృహంలో సాహితీవేత్తలతో కలిసి ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్రను ఆవిష్కరించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి కేవలం ఒక మేధావి, సాహితీవేత్త, న్యాయవాది మాత్రమే కాకుండా, సామాజిక రుగ్మతలపై రాజీలేని పోరాటం చేసిన మహానుభావుడని కొనియాడారు. నాటి కాలంలోనే 'దళిత దండొరా' స్థాపించి అణగారిన వర్గాల హక్కుల కోసం అండగా నిలిచిన అపరమేధావి అని గుర్తుచేశారు.

తన అద్భుతమైన రచనలతో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును పొంది తెలంగాణ ప్రతిష్టను చాటారని, అలాగే 'గోల్కొండ' పత్రికను స్థాపించి నాటి జర్నలిస్టులకు ఆదర్శ ప్రాయుడిగా నిలిచారని అభినందించారు.

సురవరం ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం, వారి పేరు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోయేలా ఇప్పటికే ఆయన పేరిట గ్రంథాలయాన్ని, సురవరం పార్కులో వారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేసినట్లు మాజీ మంత్రి వివరించారు. సురవరం జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా..

సురవరం జీవితంపై సమగ్ర పరిశోధన చేసిన ప్రముఖులు గన్నమరాజు గిరిజామనోహర్‌బాబు, సాగునీటి రంగ నిపుణులు శ్రీధర్‌రావు దేశపాండే, తెలంగాణ అస్తిత్వవాద, రాజకీయ సామాజిక అంశాల విశ్లేషకులు, సహచర ఉద్యమకారుడు వి. ప్రకాష్ పాల్గొంటారని నిరంజన్ రెడ్డి వెల్లడించారు. కాబట్టి వనపర్తి ప్రాంతంలోని సాహితీవేత్తలు, విద్యావేత్తలు, సమాజం పట్ల పట్టింపు ఉన్న విజ్ఞులందరూ పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పత్రికా సమావేశంలో జిల్లా మాజీ అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, సాహితీ కళా వేదిక అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, సాహితీవేత్తలు వీరయ్య, బాలరామ్, బైరోజు చంద్రశేఖర్, కిరణ్, తిరుమలేశ్, జోహెబ్ హుస్సేన్, కుమార్, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మీడియా అక్రిడిటేషన్ కార్డులు అందజేసిన కలెక్టర్

ప్రజాపక్షం/నారాయణపేట్ : జిల్లాలో పనిచేస్తున్న గుర్తింపు కలిగిన జర్నలిస్టులను 2026–2028 కాలవ్యవధి కోసం మంజూరైన తొలి అక్రిడిటేషన్ కార్డులను జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ సిహెచ్.ప్రియాంక బుధవారం కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో లాంఛనంగా అందజేశారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, మీడియా జిల్లా ప్రతినిధులు, డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది కలెక్టర్ చేతుల మీదుగా కార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఒ ఎం.ఎ.రషీద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె. నారాయణ రెడ్డి, కె.భీమ్‌సేన్ రావు, శ్రీధర్‌రావు, అవుటి రాజశేఖర్, నారాయణ, మధుకర్, తాకి, నక్క శ్రీనివాస్ సురేష్ రాజేష్, రఘు సంజు ప్రకాష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎపిఎం, సిసిలను బదిలీ చేయాలని వినతి

ప్రజాపక్షం/అలంపూర్ : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఉండవెల్లి మండలంలో తమను వేధింపులకు గురిచేస్తున్న స్థానిక ఎపిఎం, సిసి రజితలను తక్షణమే బదిలీ చేయాలని కోరుతూ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుకి ఉండవెల్లి మండల విఓఎలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విఓఎల సంఘం అధ్యక్షుడు హెచ్.ఈదన్న మాట్లాడుతూ ఎపిఎం, సిసిలు అకారణంగా వేతనాలు నిలిపివేస్తామని బెదిరిస్తూ, ఉన్నతాధికారులకు అబద్ధాలు చెబుతూ మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. విధులకు అడ్డంకులు సృష్టిస్తున్న సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని మండలంలోని 18 మంది విఓఎలు ఎమ్మెల్యేని కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఓఎ ప్రతినిధులు రామాంజనేయులు, శివ, రాజు, కవిత, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యంలో కోతలు విధిస్తే కఠిన చర్యలు

రైస్ మిల్లర్లు వరి ధాన్యం వేగంగా అన్‌లోడ్ చేసుకోవాలి

కలెక్టర్ ఆదర్శ్ సురభి



ప్రజాపక్షం/పెబ్బేరు : రైస్ మిల్లర్లు వరి ధాన్యం లారీలను ఎక్కువ సమయం నిరీక్షింపచేయకుండా వేగంగా అన్లోడ్ చేసుకోవాలని, అదేవిధంగా ధాన్యంతో కోతలు వేయడానికి వీల్లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండలం పరిధిలోని సాయి గోపాల ఇండస్ట్రీస్‌ను సందర్శించి వరి అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా, మండల పరిధిలోని పాతపల్లి ఐకెపి కొనుగోలు కేంద్రం, చెలిమిల గ్రామ శివారులలో మెప్మా వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిల్లర్లకు పలు కీలక సూచనలు చేశారు. రైస్ మిల్లర్లు వరి ధాన్యం లారీలను ఎక్కువ సమయం నిరీక్షింప చేయకుండా వేగంగా అన్లోడ్ చేసుకోవాలని, అదేవిధంగా ధాన్యంలో కోతలు వేయడానికి వీల్లేదని సూచించారు. రైతులు ధాన్యం యొక్క తేమ శాతం నిర్దేశించిన దానికన్నా తక్కువే ఇస్తున్నారన్నారు. వరి ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించవద్దని స్పష్టం చేశారు. అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, మిల్లులు, గోదాముల వద్ద వేచి ఉన్న లారీలను వీలైనంత త్వరగా ఖాళీ చేయాలని సూచించారు. ట్రక్ షీట్లను వెంటనే వాట్సాప్ ద్వారా పిపిసి ఇన్‌చార్జ్‌లకు పంపించాలని మిల్లర్లను ఆదేశించారు. దీంతో ట్యాబ్ ఎంట్రీలు, త్వరగా పూర్తై రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరగా జమ అవుతాయని తెలిపారు. పాతపల్లి, చెలిమెల గ్రామాల వద్ద వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం నమోదు రిజిస్టర్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ ఇంచార్జీలకు సూచనలు చేస్తూ, తేమ శాతాన్ని పరిశీలించి వెంటనే రైతులను నిరీక్షింప చేయకుండా తూకం చేసి లోడ్ చేయాలని సూచించారు. రైతులు వరిని శుభ్రపరిచి తీసుకురావాలని అవగాహన కల్పించాలని తెలిపారు. దీంతో మిల్లర్లు కోతలు విధించే ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని ప్రశ్నించగా ట్రాన్స్పోర్ట్ కు సంబంధించి కొంత లారీల కొరత ఉందని రైతులు చెప్పగా అదనపు లారీ లు పంపి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వరి ధాన్యం తరలింపు విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అదేవిధంగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని వర్షం వస్తే రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఇంచార్జీలకు సూచించారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

అదనపు కలెక్టర్ మధుమోహన్



ప్రజాపక్షం/గద్వాల్ రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. బుధవారం గద్వాల మండలంలోని చెనుగోనిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. రైతులు ఎండలో ఎక్కువసేపు వేచి ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రానికి నిర్దిష్టంగా సమీపంలోని మిల్లులను కేటాయించి, నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యమును లారీల్లో తరలించాలన్నారు. కేంద్రాల వారీగా అవసరాన్ని అంచనా వేసి సరిపడా గన్నీ సంచులను పంపిణీ చేయాలని సూచించారు. రిజిస్టర్లలో రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు, మిల్లులకు రవాణా చేసిన వివరాలు, ఫోన్ నెంబర్లు, తదితర తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ప్రతిరోజు కేంద్రంలో ఉన్న ధాన్యం నిల్వలు, తేమ శాతం వచ్చిన పరిమాణం, పంపిన లోడ్ల వివరాలను నమోదు చేసి అప్‌డేట చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే అధికారిక వాట్సాప్ గ్రూపుల ద్వారా తెలియజేసి సంబంధిత ఉన్నతాధికారులతో తక్షణ పరిష్కారం పొందాలని ఆయా కేంద్రాల ఇంచార్జిలకు, అధికారులకు సూచించారు.

ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యం వర్షం పడితే తడవకుండా సాయంత్రం ఇంటికి వెళ్లే ముందు టార్పాలెన్స్ కప్పి వెళ్లాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును సంబంధిత అధికారులు తరచూ పర్యవేక్షణ చేస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే, అవకతవకలకు పాల్పడితే సంబంధిత కేంద్రాల ఇంచార్జిలు, అధికారులపై తగు చర్యలు తీసుకుంటామనిఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వా కుమార్, ఏఈఓ ఉషశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ల మరమ్మతుకు బైక్ యాత్ర

ప్రజాపక్షం/దామరగిద్ద : దామరగిద్ద మండల పరిధిలోని ఉల్లిగుండం అన్నాసాగర్ నర్సాపూర్ లోకుర్తి వరకు ఉన్న బిటి రోడ్డు పూర్తిగా పాడై పోయిందని, పాడైన బీటి రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలని ఈనెల 25 తేదీ నాడు ఉల్లిగుండం నుండి నారాయణపేట కలెక్టర్ కార్యాలయం వరకు జరుగు బైక్ యాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గోపాల్, సిపిఎం మండల కార్యదర్శి అంజిలయ్యగౌడ్ మాట్లాడుతూ మండలంలో వెళ్తున్న బీజపూర్, హైదరాబాద్ జాతీయ రహదారిని కలుపుతూ మండల కేంద్రంకు ఉన్నా ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయినప్పటికీ పట్టించుకునే నాధుడే కారువయ్యారని అన్నారు. జిల్లా కేంద్రంకు అతి చేరువలో ఉన్నా దామరగిద్ద మండలంలో ఉన్నా అనేక గ్రామాలకు రోడ్డు బస్సు సౌకర్యం కరువైందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా పాడైనా రోడ్లను కొత్త బీటి రొడ్లు మంజూరు చేయాలనీ మట్టి రోడ్లుగా ఉన్నా రోడ్లకు బీటీ రోడ్లుగా మార్చాలని కోరుతూ జరుగు బైక్ యాత్రలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహా, మోహన్, అన్నా సాగర్, మొగులప్ప, భీంసేన్, ఆయా గ్రామాల యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/వెల్దండ : యువత క్రమశిక్షణ తపాటు, నాయకత్వ లక్షణాలతో క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో గత వారం నుంచి నిర్వహించిన (ఆర్పిఎల్) క్రికెట్ టోర్నమెంట్ ముగింపు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోలి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కావని, యువతను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి స్నేహభావాన్ని పెంపొందించే సాధనమన్నారు. ముఖ్యంగా క్రికెట్ ఆటలో గెలుపు, ఓటములు సహజమని, కానీ క్రీడాస్ఫూర్తి అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలవాలనే లక్ష్యంతో ఆడాలని, అదే సమయంలో పరస్పర గౌరవం , క్రమశిక్షణను పాటించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతలో దాగి ఉన్న ప్రతిభను వెతికి తీయడంలో ఇలాంటి టోర్నమెంట్‌లు మంచి అవకాశాలుగా నిలుస్తాయని పేర్కొంటూ, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని యువతకు ఆకాంక్షించారు. టోర్నమెంట్‌ను విజయవంతం నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రంలో వెల్దండ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్టా రామిరెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్, సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ గణేష్, మాజీ ఎంపీపీ గోవర్ధన్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, కల్వకుర్తి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్, మాజీ సర్పంచ్ పవన్ కుమార్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, తాజుదిన్, రాజు, రమేష్, నగేష్, వార్డు సభ్యులు నరేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ ఔషధాల అమ్మకాలు నిషిద్ధం

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కొండ విజయ్‌కుమార్ డిమాండ్



ప్రజాపక్షం/మక్తల్ : సమాజంలో ఔషధాలు ప్రాణాలను కాపాడే సాధనాలు. కానీ అవే సరైన నియంత్రణ లేకుండా విక్రయించబడితే ప్రాణాలకు ప్రమాదమవుతుందని, ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయం వేగంగా పెరుగుతోందని, దీనివల్ల కొంత సౌలభ్యం ఉన్నా అనేక ప్రమాదాలు కూడా ఉన్నాయని, వెంటనే ఆన్‌లైన్ ఔషధాలు అమ్మకాలను నిలిపివేయాలని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కొండ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు సులభంగా అందుబాటులోకి రావడం చాలా ప్రమాదకరమని అన్నారు. నకిలీ మందులు, గడువు ముగిసిన మందులు, అధిక మోతాదులో మందుల వినియోగం వంటి సమస్యలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్రీస్ అసోసియేషన్ పిలుపుమేరకు బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో మెడికల్ షాప్‌లను స్వచ్ఛందంగా బంద్ పాటించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఉన్న అనంతరం స్థానిక రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతలో అవగాహన లేకపోవడం వల్ల ఆరోగ్య నష్టం ఎక్కువగా జరుగుతోందన్నారు. ఇంకా అత్యంత ఆందోళన కలిగించే విషయం నాశికారక మందుల వినియోగం కొన్ని మందులు మొదట నొప్పి తగ్గించే ఔషధాలుగా వాడినా, తర్వాత అవే వ్యసనంగా మారుతున్నాయన్నారు. యువత మానసిక ఒత్తిడి, స్నేహితుల ప్రభావం, ఆసక్తి కారణంగా ఈ మత్తు మందులకు బానిసలవుతున్నారు. ప్రతి మందు లైసెన్స్ ఉన్న ఫార్మసీల ద్వారా మాత్రమే విక్రయించాలని ఆ విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ సలహా లేకుండా మందులు కొనరాదన్నారు. సమాజంలో మనుషుల జీవితాలను దెబ్బతీస్తున్న ఆన్‌లైన్ ఔషద విగ్రహాలను తక్షణమే రద్దు చేయాలని కొండ విజయకుమార్ డిమాండు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఖాజా మైనొద్దీన్, మక్తల్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సుధాకర్, ఉమాకాంత్, తాళంపల్లి అశోక్ కుమార్, వట్టం నాగేందర్, అగ్లార్ అశోక్, కొత్తపల్లి రవికుమార్, మాగనూరు జగదీష్ పాల్గొన్నారు.



## ఆస్తి కోసమే అక్కను హతమార్చిన తమ్ముడు

### హత్యకేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్ : డిఎస్‌పి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఆస్తి కోసం తమ్ముడు సొంత అక్కను హతమార్చిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్న కుమార్ తెలిపారు. బుధవారం డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన సరభి సైదులు, అతని అక్క అంజమ్మ ఇరువురి మధ్య భూతగాదా ఉందన్నారు. ఈ విషయంలో అక్కను తప్పిస్తే ఆస్తి తన సొంతం అవుతుందని భావించి సైదులు సోమవారం ఉదయం తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో పనికి వెళ్తున్న అక్కపై విచక్షణా రహితంగా కత్తితో దాడి చేసి హత్య చేశాడని తెలిపారు. హత్య కేసులో విచారణ అనంతరం ప్రధాన నిందితుడు సురబి సైదులు, అతని భార్య ధనలక్ష్మి, కుమారుడు శివతేజ, బావమర్ధి కొండ భీమయ్యలపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పోలీసులు దర్యాప్తు నిర్వహించి నిందితులను బుధవారం నడిగూడెం మండలం, బృందావనపురం గ్రామంలో ఏ4 నిందితుడు కొండ భీమయ్య ఇంట్లో ముగ్గురు నింధితులు సైదులు, ధనలక్ష్మి, శివతేజలను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. కొండ భీమయ్య పరారీలో ఉన్నాడన్నారు. కేసులో బాగా పనిచేసిన సిబ్బందిని అభినందించారు. సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, ఆత్మకూర్ ఎస్ఐ ఐలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## షాట్ సర్క్యూట్‌తో స్టాటర్లు, మోటర్ వైర్లు దగ్ధం



**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం) :** ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో ఎలక్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్స్ షార్ట్ సర్క్యూట్‌తో స్టాటర్లు, మోటార్ వైర్లు కాలిపోయాయి. మంటిపల్లి వెంకటేష్, సారాజి మల్లేష్, పాలగాని కళమ్మ, సారాజి మధు సంబంధించిన వారివి మొత్తం పూర్తిగా కాలిపోవడం జరిగిందని బాధితులు తెలిపారు. బాధితులు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు రావడంతో గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్‌కి సమాచారం అందించడంతో వారు వెంటనే ఫైర్ స్టేషన్‌కి ఫోన్ చేయడంతో ఫైర్ ఇంజన్‌తో మంటలను ఆర్పారు. ఫైర్ ఇంజన్ రాక ముందు మంటలను ఆర్పాడానికి మంటిపల్లి వెంకటేష్, నాయిని యాది రెడ్డి, జినుకల నర్సింహ సహకారంతో తీవ్ర ప్రయత్నాలు చేసినా లాభం లేకపోవడంతో సర్పంచ్‌కి సమాచారం అందించామని తెలిపారు. సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయల పైననే నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు .

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన రాయగిరి పరిధిలోని దీప్తి హోటల్ సమీపంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. భువనగిరి రూరల్ ఎస్ఐ ఎం.అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన జమ్ముల లక్ష్మి కాంత్ వయస్సు(24) సంవత్సరాలు, మరొక వ్యక్తి వనపర్తి ప్రమోద్ (23) రాయగిరిలోని యూనిటీ కళాశాలలో చదువుతున్నారు. ఇద్దరూ కలిసి బైక్‌పై బుధవారం ఉదయం రాయగిరి నుంచి భువనగిరికి వెళ్తుండగా మార్గమధ్యంలో దీప్తి హోటల్ సమీపంలో అజాగ్రత్తగా అతివేగంగా లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో ఇద్దరు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులు జమ్ముల పెంటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు రూరల్ ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.

## పరీక్షల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలి : డిఎంహెచ్ఓ



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రయోగశాలల్లో పరీక్షల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని డిఎంహెచ్ఓ డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 24 మార్చి నుండి ప్రారంభమై టిబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా అధికారులతో 54 రోజుల ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల నుండి ప్రతిరోజు టిబి పరీక్షల నమూనాల సేకరణను పెంచాలన్నారు. రిపోర్టులు త్వరగా వచ్చేలా చూడాలని తెలిపారు. ప్రాథమిక పరీక్షల్లో నెగటివ్ వచ్చినప్పటికి, లక్షణాలు ఉంటే వెంటనే ట్రునాట్ లేదా సిబినాట్ పరీక్షలకు పంపాలని సూచించారు. మార్చి 24 నుండి 140 ప్రత్యేక టిబి నిర్ధారణ శిభిరాలకు ప్రణాళిక చేసి, ఇప్పటి వరకు 70 శిభిరాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. టిబి వ్యాప్తి ఎక్కువగా ఉన్న 67 గ్రామాలను గుర్తించి 32 గ్రామాల్లో ప్రత్యేక శిభిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటితోపాటు సూర్యాపేట, హుజూర్‌నగర్ జైల్‌లో మేళ్లచెరువు సిమెంట్ ఫ్యాక్టరీలలో కూడా ప్రత్యేక శిభిరాలు నిర్వహించారు. 6818 ఎక్స్‌రేలు తీసి, 2941 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించగా 149 టిబి వ్యాధిగ్రస్తుల గుర్తించి చికిత్స అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిబి యూనిట్ ఆఫీసర్ డాక్టర్ పి. వెంకట పాపిరెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీశైలం, డిప్యూటి డెమో వి. సంజీవరెడ్డి, డిఆర్‌టిబి సమన్వయ కర్త బి. ప్రసాద్ రావు, డిపిపిఎం సోనీ, ఎస్‌టిఎల్‌ఎస్, ఫార్మసిస్ట్‌లు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల్లో ఆర్‌డిఓ తనిఖీలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ, వేములపల్లి మండలాల్లోని రైస్ మిల్లుల్లో బుధవారం ఆర్డీవో రమణారెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వస్తున్న ధాన్యం బస్తాలను వేగవంతం గా దిగుమతి చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని దిగుమతి చేసుకోకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.

# ప్రజాసేవే లక్ష్యంగా.. ఇంటింటికీ ప్రభుత్వ పథకాల ప్రచారం

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/యాదాద్రి :** 'గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, నాయకులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే బాధ్యత పార్టీ నాయకులు , కార్యకర్తలపైనే ఉంది' అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు స్పష్టం చేశారు. బుధవారం భువనగిరి వివేరా హోటల్‌లో ఆలేరు నియోజకవర్గంలోని మండలాలు, పట్టణాలకు సంబంధించిన నూతన పార్టీ కమిటీ అధ్యక్షుల నియామక పత్రాల అందజేత కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి నూతనంగా ఎంపికైన ఎనిమిది మండలాల పార్టీ అధ్యక్షులకు, పట్టణ అధ్యక్షులకు అధికారిక నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల సత్యనారాయణను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతం లక్ష్యంగా నూతనంగా నియమితులైన మండల, పట్టణ కమిటీలు సమష్టి భావంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపడంలో కమిటీ సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ ఆశయాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేసి, ఆలేరు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షిస్తూ, కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా నియమితులైన వారిలో బొమ్మలరామారం మండల అధ్యక్షునిగా చీర సత్యనారాయణ, తుర్కపల్లి మండల అధ్యక్షునిగా దిరావత్ శంకర్ నాయక్, రాజపేట మండల అధ్యక్షునిగా బూడిద పెంటయ్య, యాదగిరిగుట్ట మండల అధ్యక్షునిగా మంగ సత్యనారాయణ, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షునిగా ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, ఆలేరు మండల అధ్యక్షునిగా గంధమల్ల అశోక్, మోటకొండూరు మండల అధ్యక్షునిగా గంగాపురం మల్లేష్, గుండాల మండల అధ్యక్షునిగా ఇమ్మిడి దశరథ గుప్తా, ఆత్మకూరు మండల అధ్యక్షునిగా కందడి అనంతరెడ్డి, ఆలేరు పట్టణ అధ్యక్షునిగా కట్టేగొమ్ముల సాగర్ రెడ్డి ఉన్నారు.

## కేతేపల్లి పోలీస్ స్టేషన్ వద్ద భారీ అగ్ని ప్రమాదం

### దగ్ధమైన సుమారు 30 సీజ్డ్ వాహనాలు.. కొయ్యకాళ్ల మంటలపై ఆరా..!

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌పి శరత్‌చంద్ర పవార్





**ప్రజాపక్షం/నకిరేకల్ (కేతేపల్లి):** నల్లగొండ జిల్లా కేతేపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం సంభవించిన అగ్నిప్రమాదం తీవ్ర కలకలం రేపింది. వివిధ కేసులు, రోడ్డు ప్రమాదాలకు సంబంధించి పోలీసులు సీజ్ చేసి భద్రపరిచిన సుమారు 30 వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. ద్విచక్ర వాహనాలతో పాటు ఆటో, కారు, లారీ పూర్తిగా దగ్ధమయ్యాయి. భారీగా పొగలు అలుముకోవడంతో స్థానికులు, పోలీసులు భయాందోళనకు గురయ్యారు.పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ సమీపంలోని పొలం వద్ద గడ్డికోయిల ప్రాంతంలో చెలరేగిన మంటలు ఎండ తీవ్రత,గాలి వేగానికి వేగంగా వ్యాపించాయి.పోలీస్ స్టేషన్ ఆవరణలో నిలిపిన సీజ్ వాహనాలకు మంటలు అంటుకోవడంతో పరిస్థితి ఒక్కసారిగా అదుపుతప్పింది.వాహనాల్లో నిల్వ ఉన్న పెట్రోల్, ఆయిల్ కారణంగా మంటలు మరింత ఉధృతంగా మారి క్షణాల్లోనే అగ్ని కీలలు ఎగసిపడ్డాయి.దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలనుకమ్మేయడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.అప్రమత్తమైన పోలీసులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.గడ్డికోయిల ప్రాంతంలో ఎవరైనా నిప్పు పెట్టారా..లేక ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.సమాచారం అందుకున్న జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి పూర్తి వివరాలను సేకరించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు.వారి వెంట సీఐలు రాఘవరావు, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ దాష్టీకం

### మైనర్ బాలికను వివాహమాడిన కానిస్టేబుల్

### పట్టుకున్న ఐసిడిఎస్ అధికారులు





**ప్రజాపక్షం/హుజూర్‌నగర్/అనంతగిరి:** అమాయక ప్రజలకు రక్షకుడిగా నిలవాల్సిన రక్షకభటుడే మైనర్ బాలికను వివాహమాడిన తన దాష్టీకాన్ని ప్రదర్శించాడు. ఒక కానిస్టేబుల్ మైనర్ బాలికను పెళ్లి చేసుకుని అడ్డంగా బుక్కయిన ఘటన ప్రస్తుతం హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా హట్ టాఫిక్‌గా నిలిచింది. మైనర్ బాలికను పెళ్లాడిన సదరు కానిస్టేబుల్‌పై ఐసిడిఎస్ అధికారుల ఫిర్యాదుతో హుజూర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే .. అనంతగిరి మండలం పాలేరు గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలికను హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సీతరాంనగర్ కాలనీకిచెందిన పోలీస్ కానిస్టేబుల్ నాయని అనిల్‌కుమార్ ఈనెల 9న వివాహం చేసుకున్నాడు. ఇరుపక్షాల తల్లిదండ్రుల సమక్షంలో ఈ పెళ్లి జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఈ బాల్య వివాహంపై ఐసిడిఎస్ హుజూర్‌నగర్ సెక్టార్ ఇన్‌ఛార్జి సారెడ్డి సోమమ్మకి పక్కా సమాచారం అందడంతో ఆమె రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఆది బాల్యవివాహమేనని తేలడంతో సదరు కానిస్టేబుల్‌తో పాటు బాధ్యులైన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులకు పిర్యాదు చేశారు. ఐసిడిఎస్ అధికారిణి ఇచ్చిన దరఖాస్తు మేరకు హుజూర్‌నగర్ ఎస్ఐ నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చట్టంపై అవగాహన ఉండాల్సిన కానిస్టేబులే ఇలా మైనర్ బాలికను పెళ్లి చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

## పానగల్ మ్యూజియంలో సందర్శకుల సందడి

### వారసత్వ సంపదకు ఉచిత ప్రవేశం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర వారసత్వ,పురావస్తు శాఖ ఆధ్వర్యంలో వారసత్వ వారోత్సవాలు బుధవారం పానగల్ మ్యూజియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని పురస్కరించుకుని తొలిరోజు సందర్శకులకు ఉచిత ప్రవేశం కల్పించడంతో పర్యాటకులు,విద్యార్థులు,చరిత్రాభిమానులుపెద్ద సంఖ్యలో తరలివచ్చారు.మ్యూజియంలోని చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు.మ్యూజియం సిబ్బంది ఎండి గౌస్ ఏర్పాట్లను పర్యవేక్షించి సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు.రాష్ట్ర వారసత్వ శాఖ సంచాలకులు అర్జున్ రావు,అదనపు సంచాలకులు నాగలక్ష్మి మాట్లాడుతూ వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రజాప్రతినిధులు, యువత, పర్యాటకులు,చరిత్రాభిమానులు భాగస్వాములు కావాలని కోరారు. 20న హెరిటేజ్ వాక్కు 21 న హెరిటేజ్ వాక్, వారసత్వ ప్రదేశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, పోస్టల్ కవర్ ఆవిష్కరణ 22న చారిత్రక ప్రదేశాల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం 23 న వారోత్సవాల ముగింపు వేడుకలు ఉంటాయని తెలిపారు.





## ఓటరు జాబితా సమగ్ర సవరణ పారదర్శకంగా పూర్తి చేయాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ఆదర్శవంతంగా,పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.ఈప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.బుధవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2002 నాటి ఓటరు జాబితా ఆధారంగా ఆ తర్వాత కొత్తగా చేరిన ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ 2026 ఓటరు మ్యాపింగ్ చేపడుతున్నామని తెలిపారు.ఇప్పటివరకు 80.65 ప్రక్రియ పూర్తయిందని,మిగిలిన పనిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఎస్ఐఆర్ కోసం 1575 మంది బీఎల్‌ఓలను నియమించామని, అన్ని పార్టీలు బీఎల్‌ఏలను నియమించి వివరాలు అందిస్తే మ్యాపింగ్ వేగవంతమవుతుందని చెప్పారు. ప్రతి ఓటరుకు 2 ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తామని, ఒకటి పూర్తి చేసి ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో సమర్పించవచ్చని తెలిపారు. ఓటరు గుర్తింపు కోసం ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల ధృవీకరణ పత్రాల్లో ఏదైనా ఒకటి ఇవ్వాలన్నారు.డబుల్ ఓట్లు లేకుండా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, మార్పులకు ఫారం8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.అక్టోబర్ 01,2026 నాటికి 18 ఏళ్లు నిండే యువత ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. త్వరలో బీఎల్‌ఓ, బీఎల్ఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని, సమస్యలుంటే జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం నిర్మాణాలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగించేందుకు నాలాపై బ్రిడ్జి కల్వర్టుల నిర్మాణ పనులను వేగవంతంగా కొనసాగిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది తెలిపారు. బుధవారం పట్టణంలోని 47వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధులు రూ.50లక్షలతో నిర్మిస్తున్న నాలాపై బ్రిడ్జి పనులను మున్సిపల్ కమీషనర్ హన్మంతరెడ్డితో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలాపై తగిన సంఖ్యలో బ్రిడ్జిలు లేకపోవడంతో ప్రజలతో పాటు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు 60 ఫీట్ల రోడ్డు నుంచి చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నాలాపై రెండు బ్రిడ్జి కల్వర్టలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ నిర్మాణాలతో ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతోపాటు సమయం కూడా ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ కిరణ్, డిఇ సత్యారావు, శానటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టిపిఓ సోమయ్య, కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కొణతం రాజేష్ రెడ్డి, నాయకులు ఫారూక్, గునగంటి సతీష్, పొలగని కృష్ణ, నరేందర్ నాయుడు పాల్గొన్నారు.

## 'సర్'పై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు లోని ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ఆర్డీవో వందనపు శ్రీదేవి చండూరు మండల రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులకు సర్ నియమ నిబంధలన గురించి వివరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రాజకీయ పార్టీల నాయకులు బిఎల్‌ఎలకు సహకారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం ,సిపిఐ మండల నాయకులు దోటి వెంకన్న, బిఆర్ఎస్ మండల నాయకులు బొడ్డు సతీష్ గౌడ్ , టిడిపి మండల నాయకులు గంట అంజయ్య , ఖలీల్ పాల్గొన్నారు.

## అక్రమ తవ్వకాలకు పాల్పడిన ఐదుగురి బైండోవర్



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల పరిధిలో గుప్త నిధుల కొరకు అక్రమ తొవ్వకాలకు పాల్పడుతున్న ఐదుగురి వ్యక్తులను ఎస్ఐ పరమేష్ తహశీల్దార్ ముందు ప్రవేశపెట్టి బైండోవర్ చేయించారు. అక్రమ తొవ్వకాలు జరుగుతున్నాయన్న సమాచారంతో మట్టపల్లి లక్ష్మి నారాయణ, అమరబోయిన నరసింహారావు, షేక్ మస్తాన్, ఎల్లేశ్వరి అశోక్, షేక్ సైదాలను పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి గడ్డపారలు, పారలు స్వాధీనం చేసుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా బైండోవర్ చేయించినట్లు వివరించారు.

## పక్కా ఓటర్ల జాబితా తయారే లక్ష్యం

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఎలాంటి తప్పులు లేని, అత్యంత పారదర్శకమైన పక్కా ఓటర్ల జాబితాను రూపొందించడమే జిల్లా యంత్రాంగం, రాజకీయ పార్టీల ముఖ్య లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లా యంత్రాంగం అత్యంత పారదర్శకంగా, ఖచ్చితమైన విచారణతో బాధ్యతాయుతంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. రాజకీయ నాయకులు సైతం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేయాలని సూచించారు. ఇందుకోసం ప్రతి రాజకీయ పార్టీ తక్షణమే తమ బూత్‌స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి, ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని, అధికారులతో రాజకీయ నాయకులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 15 నుండి ప్రారంభం అవుతుందని, జూన్ 15 నుండి 24 వరకు బూత్‌స్థాయి అధికారులకు పూర్తిస్థాయి శిక్షణ, ప్రిపరేషన్, ప్రింటింగ్ జూన్ 25 నుండి జూలై 24 వరకు బిఎల్‌ఓలచే ఇంటింటికి వెళ్లి సమగ్ర విచారణ, జూలై 24న పోలింగ్ కేంద్రాలను ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరించడం, జూలై 31న ఓటర్ల ముసాయిదా (డ్రాఫ్ట్) జాబితా ప్రచురణ, జూలై 31 నుండి ఆగష్టు 30వ తేదీ వరకు ముసాయిదాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ, జూలై 31 నుండి సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరములు, అభ్యంతరముల పరిష్కారం, అక్టోబర్ 1న ఓటర్ల తుది జాబితా అధికారిక ప్రచురణ చేయడం జరుగుతుందని వివరించారు. కొత్త ఓటర్ల నమోదు, జాబితా ప్రక్షాళనలో బూత్‌స్థాయి అధికారుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రతి కొత్త పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండాలని, ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించకుండా ఉండేలా వీలైనంత సమీపంలోనే కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తేది.01.10.2026 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండే ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఫామ్6 ద్వారా కొత్త ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, రాజకీయ పార్టీల నుండి చకిలం రాజేశ్వర రావు, ఎండి అజిద్, వి. రవి, కె. కరుణాకర్, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/కొందుర్గు:** ప్రజా సమస్యలను పరిష్కరించడంతోపాటు గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి వివరించారు. బుధవారం జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలోని ముష్టిపల్లి, జిల్లేడు, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కన్న జంగయ్య, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, రామకృష్ణ, సర్పంచులు రవీందర్ నాయక్, వెంకటయ్య, స్వప్న భూపాల్‌రెడ్డి, సోనీ శేఖర్, బాబురావు, కోనేరు నర్సింగ్‌రావు, ఉప సర్పంచులు బాల్‌రాజ్, పిట్ట చంద్రశేఖర్, అనంతమ్మ, హరినాయక్, శ్రీశైలం, శివకుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి



**ప్రజాపక్షం/కొత్తూరు:** కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు పాముల శ్రీనివాస్ షాద్‌నగర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆకర్షితులై బిజెపిని వదలి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో పార్టీలోకి ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్, మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి రమేష్, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు




**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాంను తెలంగాణ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం తెలంగాణ వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.వెంకట్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కోదండరాంను కలిసి సన్మానించారు. గ్రామీణ స్థాయిలో ఉన్న ఉద్యమకారులను, విద్యార్థి నాయకులను, ఆర్టీసి కార్మికులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని గుర్తించేందుకు కృషి చేయాలని కోరారు. ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించేందుకు విధి విధానాలను రూపొందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. కార్యక్రమంలో నేతలు పినపాక ప్రభాకర్, టిజి శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, కాదే సుధాకర్, కావలి యాదగిరి, రవిగౌడ్, మేకల వెంకటేష్, సిద్ధం విఠలయ్య, దొడ్డి రవీందర్ పాల్గొన్నారు.

## శాంతినికేతన్ ఆశ్రమంలో అన్నదానం



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎల్‌బి నగర్ ప్రజా నాయకుడు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ జన్మదిన వేడుకలను బుధవారం సాహెబ్ నగర్‌లోని గౌతమి నగర్ శాంతినికేతన్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో వికలాంగులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ నాయకుడు మనీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి రామ్మోహన్ గౌడ్ అని కొనియాడారు. రామ్మోహన్‌గౌడ్ జన్మదినం సందర్భంగా శాంతినికేతన్‌లో అన్నదానం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో శాంతినికేతన్ ఫౌండేషన్ నిర్వాహకులు బాలేశ్వర్, యూత్ నాయకులు శాండీ, సోను యాదవ్, ఆశీష్ చౌదరి, సన్నీ, అంజి, వంశీ, గౌతమ్, సాయి పాల్గొన్నారు.

## భార్య చేతిలో.. భర్త హతం..?



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** తమ్ముడు, అతని స్నేహితుడితో ఓ మహిళ తన భర్తపై దాడి చేసి చంపిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా హాజీపూర్, యాలాల్ మండలానికి చెందిన గురు వెంకటేష్(31)కు బిఎన్‌రెడ్డి నగర్‌కు చెందిన స్వప్నతో వివాహం జరిగింది. వారికి ముగ్గురు సంతానం కలదు. కొంతకాలంగా కుటుంబ వ్యవహారాల్లో భార్యభర్తలకు తరుచూ వివాదం జరుగుతుంది. దీంతో ఇద్దరూ వేరువేరుగా ఉంటున్నారు. మంగళవారం రాత్రి వనస్థలిపురం రైతు బజార్ వద్ద ఉన్న డబుల్ బెడ్ రూమ్‌లో మూడో ఫ్లోర్‌లో నివాసం ఉంటున్న స్వప్న వద్దకు వెంకటేష్ పిల్లలను చూడానికి రావడంతో ఆయన భార్య ఎందుకు వచ్చావని నిలదీసింది. తన తమ్ముడు పాండుతో కలిసి ఇద్దరి వెంకటేష్‌పై చేయిచేసుకున్నారు. గట్టిగా వెంకటేష్‌ను చేతులతో మొహంపై కొట్టారు. అంతేకాక పాండు స్నేహితుడు జగదీష్‌ను పిలుపించుకుని ముగ్గురు కలిసి వెంకటేష్‌ను గట్టిగా పిడిగుద్దులతో కొట్టి, మూడో అంతస్తు నుంచి కిందికి ఇడ్చికెళ్లి వదిలేశారు. బుధవారం ఉదయం డబుల్ బెడ్ రూమ్ వాసులు గ్రౌండ్ ఫ్లోర్‌లో పడి ఉన్న వెంకటేష్‌ను స్థానికులు గమనించి 108 కి సమాచారం అందించారు. 108 సిబ్బంది అతని పరిశీలించగా అప్పటికే అతడు మృతి చెందాడని సిబ్బంది నిర్ధారించారు. దీంతో పోలీసులకు సంఘటన స్థలానికి చేరుకుని మృతి దేహానికి పోస్టుమార్ట్ కొరకు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుడి తమ్ముడు తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వనస్థలిపురం సిఐ రవిబాబు తెలిపారు.

## క్షేత్రస్థాయిలో పనితీరుతోనే అధికారులకు గుర్తింపు



హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రజా సేవలో నిబద్ధత, పరిపాలనలో పారదర్శకత, ప్రజల సమస్యల పరిష్కారంలో చొరవ చూపించినప్పుడే అధికారులకు మంచి గుర్తింపు లభిస్తుందని హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ అన్నారు. ప్రతి నిర్ణయంలో ప్రజల సంక్షేమమే అధికారుల ప్రదాన లక్ష్యంగా ఉండాలని సూచించారు. సమస్యను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడంతో పాటు ప్రజలతో ప్రత్యక్ష అనుబంధం ఉన్నప్పుడే, వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని, తద్వారా ప్రజల విశ్వాసం పొందవచ్చన్నారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్నప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు ఎ.వి.రంగనాథ్ బుధవారం దిశానిర్దేశం చేశారు. భూముల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు అంశంపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రభుత్వ భూముల సంరక్షణలో రెవెన్యూ అధికారుల పాత్ర, భూ ఆక్రమణల నివారణకు అనుసరించాల్సిన చట్టపరమైన విధానాలు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఆయన వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని భూ రికార్డుల నిర్వహణ.. వివరాలను పొందు పరచడంలో చొరవ చూపాలని సూచించారు. ప్రతి నిర్ణయంలో నిష్పక్షపాత ధోరణి పాటిస్తూ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఉద్యోగాన్ని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి సేవా దృక్పథంతో ముందుకు సాగాలని రంగనాథ్ సూచించారు. అధికారులు విధులు నిర్వహించడంలో ప్రత్యేక కనపడాలని, తమకంటూ ఒక బ్రాండ్ సృష్టించాలని హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ అన్నారు.

## జలమండలి గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో.. ఎంప్లాయిస్ యూనియన్‌దే విజయం

మొగుళ్ళ రాజిరెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** జలమండలి గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ ఘన విజయం సాధిస్తుందని ఐఎన్‌టియుసి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు, తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి తెలిపారు. ఒక కంగర్ యూనియన్ తప్ప మిగితా జలమండలి ఉద్యోగ కార్మిక సంఘాలన్నీ ఎంప్లాయిస్ యూనియన్‌కు మద్దతు తెలుపుతున్నాయని అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని యూనియన్ ఎన్నికల కార్యాలయంలో బుధవారం జలమండలిలోని వివిధ ఉద్యోగ, కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జలమండలి ఆడిట్, ఫైనాన్స్, పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగుల సంఘాలు, ఎస్.సి, ఎస్.టి, మేవా మైనారిటీ కార్మిక సంఘాలు నాయకులూ పాల్గొని, జరగబోయే జలమండలి గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మొగుళ్ళ రాజిరెడ్డి వారికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో జలమండలి కార్మికుల ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని ఆరోపించారు. దీంతో కార్మికులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఈ ఎన్నికల్లో విశ్వాసఘాతకుడైన జి.రాంబాబు యాదవ్‌ను చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఎల్లవేళలా కార్మికులకు అండగా ఉండే ఐఎన్‌టియుసి అనుబంధ జలమండలి (ఇయు) త్రిశూలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మొగుళ్ళ రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జలమండలి ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు ఆర్.డి. చంద్ర శేఖర్, రాఘవేంద్ర రాజ్, మహేష్, అక్తర్ అలీ, విశ్వనాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విధుల నుంచి డిప్యూటీ కలెక్టర్ ఎం.షర్మిల తొలగింపు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** హెచ్‌ఎండిఎలో డిప్యూటేషన్‌పైన పని చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ ఎం.షర్మిలను రెవెన్యూ శాఖ సస్పెన్షన్ చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. షర్మిలను ఇటీవల ఉట్నూర్ ఆర్‌డిఒగా, ఆదిలాబాద్ జిల్లా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఆమె హెచ్‌ఎండిఎను వదిలి వెళ్లలేదు. దీంతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ పనుల పైన తీవ్ర ప్రభావం పడింది. బదిలీ చేసిన పోస్టులో చేరాలని పలు మార్లు సూచించినప్పటికీ ప్రయోజనం లేదని అధికారవర్గాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో టిసిఎస్ (సిసి,ఎ ) నియమావళి, 1991లోని నియమం 8 ప్రకారం డిప్యూటీ కలెక్టర్ షర్మిలను విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఈ నెల 19న రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సస్పెన్షన్ ఉత్తర్వులు అమలులో ఉన్న కాలంలో సిసిఎల్‌ఎ కమిషనర్ ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లొద్దని స్పష్టం చేశారు.

## పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ప్రభుత్వం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రజాపక్షం/షాద్‌నగర్ :** పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జిల్లేడు చౌదరిగూడ, కొత్తూరు మండలాలకు మంజూరైన కళ్యాణలక్ష్మి , షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తున్నామని వివరించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాకుండా



పెండింగ్‌లో లేకుండా బిల్లులు సైతం అందిస్తున్నామని తెలిపారు. రెండు మండలాలకు మొత్తం 31 చెక్కులు వచ్చాయని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్‌రెడ్డి, జాకారం చంద్రశేఖర్, తహసీల్దార్ జగదీశ్వర్, ఉప్పరిగడ్డ సర్పంచ్ చందునాయక్, నేతలు చంద్రబాబు, ఆంజనేయులు, గోరియానాయక్, కుమార్, జగన్మోహన్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/యాచారం :** తెలంగాణ ఉద్యమకారులు, అమరులు, కళాకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అమరుల అశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం డిమాండ్ చేశారు. మారోజు వీరన్న స్థూపం నుండి గద్దర్ సమాధి వరకు నిర్వహిస్తు బస్సు యాత్ర బుధవారం యాచారం మండలం మాల్ గ్రామానికి చేరింది, అంబేద్కరు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈసంధర్బంగా సాయిరాం మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయక పోతే అందోళన చేస్తామని హెచ్చరించారు. ఉద్యమకారులు సమిష్టిగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అడబిడ్డల వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు వెలుగు వనిత, రాష్ట్ర కోషాధికారి మాలోజు శ్రీనివాసచారి, పల్లే లింగన్న, సాంస్కృతిక సారధి బుల్లేట్ వెంకన్న, సలహాదారు, లింగయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వరికుప్పల కాలాస్త్రి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బట్టు లింగం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** గ్రామీణ ప్రాంతా విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికి తీయాలని మానవ హక్కుల సంఘం సభ్యురాలు విజయ భారతి సూచించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం వినోభానగర్ ప్రాంతంలో జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణ శిభిరం ముగింపు సమావేశానికి ఆమె ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ క్రీడలతో పాటు వ్యక్తిత్వ, సాధన వికాసాం కలిగి ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థుల్లు దేశభక్తి, సేవాభావం, నాయకత్వపై భాగస్వాములు కావాలన్నారు. జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25రోజుల పాటు విద్యార్థులను ఎంపిక చేసుకోని వివిధ రంగాలలో శిక్షణ ఇవ్వటం అభినందనీయమన్నారు. విద్యార్థులు శిక్షణను సద్వినియోగం కోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో క్రీడా శిక్షకులు సత్తీష్‌గౌడ్. జి.రాజేందర్ రెడ్డి, జిఎస్‌ఎఫ్ ఫౌండర్ సభ్యులు సదా వెంకట్, సత్యం, ప్రమోద, చంద్రా, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రజాస్వామ్యబద్ధంగా సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలి



**ప్రజాపక్షం /తుర్కయాంజల్:** ప్రజాస్వామ్య బద్దంగా సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలని జి హెచ్ ఎం సి ఆదిభట్ల, తొర్రురు, తుర్కయాంజల్ సర్కిల్స్ బిజెపి అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సహకార బ్యాంకుల పాలకవర్గాలకు వెంటనే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సహకార అధికారి డిసిఒ కి,పిఐసి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్యకు సహకార బ్యాంకు వైస్‌చైర్మన్ కొత్త రామ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు వద్దగోని పాపయగౌడ్, బచ్చిగళ్ళ రమేష్, కొంద్రు పురుషోత్తంలతో కలిసి ఎలిమినేటి నరసింహారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేటెడ్ పద్ధతి సరికాదన్నారు. సహకార రంగంపై ఆధారపడిన 30 లక్షల మంది సభ్యులు, ముఖ్యంగా రైతు కుటుంబాల సంక్షేమం కోసం, రుణాలు సకాలంలో అందడం కోసం వెంటనే ఎన్నికలు నిర్వహించే వరకు బిజెపి పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెల ప్రేమ్, మైలారం బాబు, నందగిరి సురేష్, సింగిరెడ్డి రాంరెడ్డి,యటెల్లి శేఖర్ రెడ్డి, గుండా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుల్లేని ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యం

కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**ప్రజాపక్షం/రంగారెడ్డి :** ఎలాంటి తప్పులు లేని, పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను కోరారు. బుధవారం ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై వివిధ పార్టీలకు చెందిన జిల్లా స్థాయి ప్రతినిధులతో కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ సి.నారాయణరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేయాలని సూచించారు. ఇందుకోసం ప్రతి రాజకీయ పార్టీ తక్షణమే తమ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి, ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు.

**బిఎల్‌ఓల పాత్ర అత్యంత కీలకం...** కొత్త ఓటర్ల నమోదు, జాబితా ప్రక్షాళనలో బూత్ స్థాయి అధికారుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. బిఎల్‌ఓలు ప్రతి ఇంటికీ వెళ్లి క్షుణ్ణంగా విచారణ చేసిన అనంతరం మాత్రమే కొత్త ఓటరు నమోదు ప్రక్రియ చేపడతారని, చనిపోయిన వారి పేర్లను తొలగించడం, వలస వెళ్లిన వారిని గుర్తించడంతో పాటు అర్హులైన కొత్త ఓటరును జాబితాలో చేర్చే బాధ్యత బిఎల్‌ఓలపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో తప్పుల సవరణలు, మార్పులు, చేర్పుల కోసం ఫామ్8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు నమోదు ప్రక్రియలో సహకరించాలని కోరారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి, అంబోజీ శ్రీనివాస్, కొప్పుల నర్సింహారెడ్డి, వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి, తులసి, ముఖేష్ ముదిరాజ్, సరికొండ దుర్గేష్, ఇఆర్.యాదయ్య, వి.నవీన్‌కుమార్, పి.ధర్మరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, ఆర్డీఓలు అనంత్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సరిత, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఎన్‌ఎఫ్ బిఎస్ త్వరితగతిన పూర్తి చేయాలి

నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం కింద కుటుంబ పెద్ద చనిపోతే గవర్నమెంట్ ద్వారా 20వేల రూపాయలు ఆ కుటుంబానికి రావడం జరుగుతుంది కాబట్టి ఎంపిడిఒలు పూర్తి స్థాయిలో పని చేసి ఆ కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్, మహిళా స్వయం సహాయక సంఘాలు, ఎన్‌ఎఫ్ బిఎస్ (నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం), తదితర అంశాలపై బుధవారం హైదరాబాదు నుంచి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి దాన కిషోర్, సెర్ప్ సిఇఒ దివ్య జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఆయా అంశాలపై కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఇజిఎస్‌లో లేబర్ కాంపోనెంట్ అదేవిధంగా వేజ్ కాంపోనెంటులను ఎంపిడిఒలు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల భాగంగా 99 డేస్ లో వివో బిల్డింగ్స్ మన జిల్లాలో 287 మంజూరు చేయడం జరిగిందనీ, పనులు ప్రారంభించడం జరిగినది, కానీ ఇంకా 89 వివో బిల్డింగ్స్‌కు నిర్మాణ పనులను ప్రారంభించలేదని, మిగిలినవి కూడా ప్రారంభించాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్షిప్ ప్రతి మండలం డ్రైవ్ మోడ్లో 200 మెంబర్లను చేర్పియవలసిందిగా ఆదేశించారు. సమావేశంలో డిఆర్డిఏ ఈసారి బ్యాంకు లింకేజీలో బెస్ట్ స్టేట్ లో బెస్ట్ అవార్డు తీసుకున్నందుకు అభినందించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి, జడ్ పి సిఇఒ సిహెచ్ కృష్ణారెడ్డి, డిఆర్డిఓ పిడి ఎల్ శ్రీలత, డిపిఒ వి.సురేశ్ మోహన్, అడిషనల్ పిడి సుభాషిణి, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మోదీ, అమిత్ షా దేశాన్ని అమ్మేస్తున్నారు

### ఆర్ఎస్ఎస్‌తో కలిసి నిత్యం రాజ్యాంగంపై దాడి చేస్తున్నారు
### ఎంజి నరేగాను బలహీనపరుస్తూ, కుల గణన నిర్వహించక కొందరు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు
### ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ విమర్శ



**రాయ్‌బరేలీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్‌లు ప్రతిరోజూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. దేశ ప్రయోజనాలను కొందరు పారిశ్రామికవేత్తలకు అమ్ముకున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీ రెండవ రోజు బుధవారం తన నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పైవిధంగా వ్యాఖ్యలు చేశారు. స్థానిక విప్లవకారుడు వీరపాసి స్మారకార్థం రాయ్‌బరేలీలో జరిగిన 'బహుజన స్వాభిమాన్ సభ'లో ఆయన ప్రసంగించారు. 'మీరు నిలబడి పోరాడాలి. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మీ ఇళ్లకు వచ్చి నరేంద్ర మోదీ, అమిత్ షా గురించి మాట్లాడినప్పుడు, వారి సంస్థ, మోదీ, షాలు దేశ ద్రోహులని మీరు వారికి చెప్పాలి. వారు మన దేశాన్ని అమ్మడానికి పనిచేశారు, మన రాజ్యాంగంపై, అంబేద్కర్ జీపై, మహాత్మా గాంధీపై దాడి చేశారు' అని గాంధీ ఆ ర్యాలీలో అన్నారు. ఎంజి నరేగాను బలహీనపరచడం, కులగణన నిర్వహించకపోవడం, కొందరు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరించడం ద్వారా ప్రధాన మంత్రి రోజూ 24 గంటలూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఇంధన వినియోగం, బంగారం కొనుగోలు, విదేశీ ప్రయాణాలను తగ్గించుకోవాలన్న మోదీ ఇటీవలి విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ, మనవైపు రాబోతున్న 'ఆర్థిక తుఫాను' గురించి ఆయన హెచ్చరించారు. రాబోయే నెలల్లో ద్రవ్యోల్బణం తీవ్రంగా పెరుగుతుందని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఆహార ధాన్యాలు, అన్నింటి ధరలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ చమురు సరఫరాకు అంతరాయం కలగడం వల్ల ఇరాన్–అమెరికా మధ్య యుద్ధం ఒక పెద్ద ఆర్థిక సంక్షోభానికి దారితీస్తుందన్నారు. మన జీవితకాలంలో ఇంతటి ద్రవ్యోల్బణాన్ని బహుశా ఎప్పుడూ చూసి ఉండమన్నారు. ఎరువుల కొరత రైతులను దెబ్బతీస్తుందని, కిరోసిన్ సరఫరాకు అంతరాయం కలగవచ్చని, అయితే దాని ఆర్థిక ప్రభావం 'అంబానీ, అదానీ'లను కాకుండా కేవలం సామాన్య పౌరులను మాత్రమే ప్రభావితం చేస్తుందని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు పెట్రోల్, గ్యాస్ కొరత ఉండదని, ఇంధన ధరలు పెరగవని ప్రజలకు హామీ ఇచ్చారని, కానీ ఇప్పుడు అది మారిపోయిందని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు ఆరోపించారు. 'ఈ రోజు పెట్రోల్ ధరలు పెరుగుతున్నప్పుడు, అంబానీ భారతదేశం వెలుపలకు ఇంధనాన్ని ఎగుమతి చేస్తున్నారు. ఆయన రష్యా నుండి చమురు కొనుగోలు చేసి విదేశాలలో అమ్మి, ఆ డబ్బును నరేంద్ర మోదీకి నిధులు సమకూర్చడానికి ఉపయోగిస్తున్నారు' అని ఆయన ఆరోపించారు. రాబోయే సంక్షోభం నుండి ప్రజలను ప్రభుత్వం కాపాడలేదని, దాని ప్రభావం రెండు మూడు నెలల్లో కనిపిస్తుందని గాంధీ అన్నారు. 'కొవిడ్, పెద్ద నోట్ల రద్దు సమయంలో చేసినట్లే, నరేంద్ర మోదీ టెలివిజన్‌లో ఏడుస్తూ, అది తన తప్పు కాదని చెప్పడం మీరు చూస్తారు. కానీ నేను మీకు చెబుతున్నాను, ఆ తప్పు నరేంద్ర మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్‌లదే. ఎందుకంటే వారే రాజ్యాంగాన్ని నాశనం చేశారు' అని ఆరోపించారు. ప్రజలు విదేశాలకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేసిన వెంటనే మోదీ ఐదు దేశాల పర్యటనకు వెళ్లడాన్ని కూడా రాహుల్‌గాంధీ విమర్శించారు. అంతకుముందు, అంబేద్కర్, వీరపసి, మహాత్మా గాంధీల సిద్ధాంతాలను పరిరక్షించినప్పుడే వారిని స్మరించుకోవడం సార్థకమని ఆయన అన్నారు. వారి విగ్రహాల ముందు చేతులు జోడించడం మాత్రమే సరిపోదు, మీరు బయటకు వెళ్లి వారి సిద్ధాంతానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే, దానికి అర్థం లేదు' అని ఆయన అన్నారు. భారతదేశ సమానత్వం, న్యాయం అనే ఆదర్శాలను సమష్టిగా కాపాడుకోవాలని సూచించారు. 21వ శతాబ్దపు వీరపస్సీలు, అంబేద్కర్లు, గాంధీలు మీలో నుంచే వస్తారని, అలాంటి వారు ఆకాశం నుంచి ఊడిపడరన్నారు. మోదీపై మరింతగా విమర్శలు చేస్తూ ఆయన 'ప్రజల జేబుల్లోంచి, ఇళ్లలోంచి డబ్బంతా దోచుకున్నారని మండిపడ్డారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రభుత్వరంగ వ్యవస్థ, రిజర్వేషన్లు, స్వతంత్ర న్యాయవ్యవస్థ వంటి నిబంధనలను నరేంద్ర మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్‌లు నిర్వీర్యం చేశారని, స్వేచ్ఛాయుత, స్వతంత్ర మీడియా అనే భావనను ఈ శక్తులు నాశనం చేశాయని ఆయన ఆరోపించారు. మోదీ భారత ఆర్థిక వ్యవస్థను అదానీ, అంబానీలకు, అమెరికాకు అప్పగించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగాన్ని ప్రైవేటీకరిస్తోందని, ఆర్ఎస్ఎస్‌తో సంబంధం ఉన్న వైస్‌ఛాన్సలర్లను నియమిస్తోందని ఆయన ఆరోపించారు. వీరికి సైన్స్, చరిత్ర, భూగోళశాస్త్రంపై పెద్దగా పరిజ్ఞానం లేదని, కేవలం వారి భావజాల అనుబంధం కారణంగానే వారిని ఎంపిక చేశారని ఆయన అన్నారు. ఒక వ్యక్తికి ఒక ఓటు అనే హామీని ఇచ్చే రాజ్యాంగాన్ని, ఓటర్ల జాబితాలను ప్రత్యేకంగా, విస్తృతంగా సవరించడం ద్వారా, కోట్ల ఓట్లను తొలగించడం ద్వారా బలహీనపరుస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. తమకు ఓటు వేయని వారిని ఓటర్ల జాబితాల నుండి తొలగిస్తూ రాజ్యాంగంపై 24 గంటలూ దాడి జరుగుతోందని దుయ్యబట్టారు.

### ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యస్థాయికి
# భారత్–ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు

### ఇరు దేశాల ప్రధానులు మోదీ, జార్జియా మెలోనీల మధ్య విస్తృత చర్చలు
### రోమ్‌లో ప్రధాని మోదీకి లాంఛనప్రాయ సైనిక గౌరవం, మెలోని విందు



**రోమ్ :** భారత్–ఇటలీ దేశాలు తమ సంబంధాలను ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకోవాలని, అలాగే వాణిజ్యం, పెట్టుడులు, నూతన సాంకేతిక రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవాలని మంగళవారం నిర్ణయించాయి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనిల మధ్య జరిగిన చర్చల అనంతరం ఇరుదేశాలు ఈ ఆకాంక్షను వెలిబుచ్చాయి. మెలోనితో జరిగిన చర్చల అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో మాట్లాడుతూ 'భారత్– ఇటలీ సంబంధాలను పెంచుకోవడంపై మేం విస్తృతంగా చర్చించాం' అని తెలిపారు. తన ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరగా మంగళవారం రాత్రి రోమ్‌లో అడుగుపెట్టిన మోదీ, మెలోనీతో చర్చల కోసం వచ్చినప్పుడు ఆయనకు లాంఛనప్రాయ సైనిక గౌరవం లభించింది. ద్వైపాక్షిక చర్చలకు ముందు ప్రధానమంత్రి మోదీ ఇటలీ అధ్యక్షుడు సెర్గియో మట్టరెల్లాను కలుసుకుని వాణిజ్యం, పెట్టుబడులు, సాంస్కృతిక సంబంధాలు సహా భారత్–ఇటలీ స్నేహానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కీలక ఖనిజాలు, అంతరిక్షం, అణుశక్తి తదితర రంగాలలో సహకారం గురించి కూడా వారు చర్చించారు. భారత్–ఇటలీ మధ్య సహకారాన్ని బలోపేతం చేసే మార్గాలపై ముఖ్యంగా ఇండియా–మిడిల్ ఈస్ట్–యురప్ ఎకనామిక్ కారిడార్ (ఐఎంఇసి)పై తన పర్యటన దృష్టి సారిస్తుందని అంతకుముందు మోదీ చెప్పారు. వివిధ రంగాలలో సహకారానికి సంబంధించిన సమగ్ర మార్గ సూచి అయిన ఉమ్మడి వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక 2025–2029ని ఇరుపక్షాలు సవరిస్తాయని ఆయన సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. మంగళవారం రాత్రి ప్రధాని మోదీ వచ్చిన వెంటనే, భారత్–ఇటలీ సంబంధాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో జరుగనున్న అధికారిక చర్చలకు ముందు ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ప్రధాని మోదీకి విందు ఇచ్చి, ప్రతిష్ఠాత్మక కొలాసియం సందర్శనలో తోడుగా వెళ్లారు. ఇటీవలి సంవత్సరాలలో ఇరువురు నాయకులూ సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్నారు. 2020లో జరిగిన జి–'20శిఖరాగ్ర సమావేశం కోసం మెలోని భారతదేశాన్ని కూడా సందర్శించారు. గత కొన్నేళ్లుగా భారత్–ఇటలీ మధ్య ఆర్థిక సంబంధాలు పెరుగుతున్నాయి. 2025నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 14.25 బిలియన్ యూరోలకు చేరుకుంటుంది. 2025లో భారతదేశ ఎగుమతులు 8.55 బిలియన్ యురోలు ఉండగా, ఇటలీ నుంచి భారతదేశానికి ఎగుమతులు 5.70బిలియన్ యూరోలుగా నమోదయ్యాయి. ఇది 2024తో పోలిస్తే 9.42శాతానికి పెరుగుదలను సూచిస్తుంది. 2029 నాటికి ఇరుదేశాలు వార్షిక ద్వైపాక్షిక లావాదేవీలను 20బిలియన్ యూరోలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. యూరోపియన్ యూనియన్‌లో ఇటలీ భారతదేశానికి నాలుగవ అతిపెద్ద భాగస్వామిగా ఉంది. ప్రపంచ వాణిజ్య వ్యూహం కింద భారతదేశాన్ని ప్రాధాన్యతా దేశాలలో ఒకటిగా గుర్తించింది. జనవరి 2025నాటికి 1,86,833గా అంచనా వేయబడిన ఇటలీలోని భారతీయ సమాజం ఐరోపా ఖండంలోని అతిపెద్ద భారతీయ సమూహం ప్రస్తుతం 5,100మందికి పైగా భారతీయ విద్యార్థులు ఇటాలియన్ యూనివర్సిటీలలో చదువుతున్నారు.

### పెట్రోలు ధరల పెంపుదల నేపథ్యంలో...
### మోదీని పాములవాడిగా
## చిత్రీకరించిన నార్వే కార్టూనిస్టు

ఓస్లో: చమురు ధరల పెంచిన ప్రధానమంత్రి నరేంద్రమోదీని రోడ్డు పక్కన పాములు ఆడిండే వ్యక్తిగా చిత్రీకరిస్తూ నార్వే పత్రిక ప్రచురించిన కార్టూన్ సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఒక్కవారం రోజుల వ్యవధిలోనే పెట్రోలు ధరలను రెండుసార్లు పెంచిన నరేంద్రమోదీ నార్వే పర్యటనలో ఆ దేశ ప్రధానమంత్రితో పెద్ద ఒప్పందాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా ఆ దేశంలోని అతిపెద్ద సర్క్యులేషన్ ఉన్న ''ఆఫ్టెన్‌పోస్టెన్ దినపత్రిక''కు చెందిన సీనియర్ కార్టూనిస్టు ఒకరు చిత్రించిన కార్టూన్‌ను పత్రిక ప్రచురించింది. పెట్రోలు పంపు పాము ఆకారంలో బుట్టలోంచి పైకి లేచి నిలబడి నాట్యం చేస్తుంటే, నరేంద్రమోదీ పాములను ఆడించే బూరతో నాగస్వరం ఊదుతూ ఆ పెట్రోలు పంపును ఆడిస్తున్నట్లుగా ఆయన కార్టూను గీశారు. ఈ కార్టూను జాత్యాహంకారంతో కూడుకున్నదని,అనేక దశాబ్దాలక్రితం నాటి కాలానికి తీసుకువెళ్ళి భారతదేశాన్ని పాములు ఆడించుకునే పాములవాళ్ళ దేశంగా చిత్రీకరించే మూస ధోరణులను బలపరుస్తూ అవమానించారని నెటిజన్లు, కొందరు విమర్శకులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.

SHRIRAM Finance

## వాహనముల బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS01UB 7075 | Swami Renukuntla | SWARAJ 735FE AUCTION DATE 23-05-2026 SHRIRAM AUTO MALL WARANGAL | 2016 |
| 2 | TS03EW 3051 | Ravula Thirupathi | NEW HOLLAND 4710 AUCTION DATE SHRIRAM AUTO MALL WARANGAL 23-05-2026 | 2019 |
| 3 | AP31CC0234 | Vignesh Gunda | DUSTER 85PS RXI DIESEL 5 SEATER AUCTION DATE SHRIRAM AUTO MALL PEDDAMBERPET 28-05-2026 | 2012 |
| 4 | TS25A 0051 | Shivarathri Prabhakar | MAHINDRA 475DI AUCTION DATE 23-05-2026 SHRIRAM AUTO MALL PATANCHERUVU | 2017 |
| 5 | TG03T 2633 | Moundaiah Gundeveni | MAHINDRA TREO PLUS AUTO EV-P | 2025 |
| 6 | AP15AY 1764 | Meesa Rajaiah | JOHN DEERE 5104 | 2011 |
| 7 | TS02EW 6647 | Kumaraswamy Rudrarapu | EICHER 280 | 2017 |
| 8 | TS02FJ 8661 | Arepalli Shiva Krishna | NEW HOLLAND 4710 | 2023 |
| 9 | TS30K 0959 | Bavu Mahender | JOHN DEERE 5310 HARVESTER | 2021 |
| 10 | TS24T 6424 | Merugu lavanya | SWARAJ 843 XM | 2016 |

**AUCTION DATE 26-05-2026**

VENUE : SHRIRAM AUTOMALL, KARIMNAGAR, ALUGUNURU, HYDERABAD ROAD, KARIMNAGAR

గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును

**SHRIRAM FINANCE LIMITED**

H.No :12-209/1,1st floor, Upstairs of Telangana Grameena Bank, Warangal Road, Huzurabad. Cell : 7702785091 .

### ఘటనలు అసాంఘిక శక్తుల పనే...
# కుట్రపూరితంగానే రైళ్లలో అగ్నిప్రమాదాలు

### రైల్వే శాఖ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ :** ఇటీవలి రైళ్లలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలపై రైల్వే శాఖ బుధవారం కీలక ప్రకటన విడుదల చేసింది. కుట్రపూరిత విద్రోహ చర్యల కారణంగానే ఆ ప్రమాదాలు జరిగాయని తెలిపింది. పలు ఘటనల్లో అసాంఘిక శక్తుల ప్రమేయం ఉందని దర్యాప్తులో తేలిందని వెల్లడించింది. మే 19న (మంగళవారం) మధ్యాహ్నం దాదాపు 3.45 గంటలకు బంగాల్‌లోని హౌరా స్టేషన్‌లో ఆగి ఉన్న మిథిలా ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీలో మంటలు చెలరేగిన విషయాన్ని రైల్వేశాఖ గుర్తుచేసింది. వెంటనే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్), ఫోరెన్సిక్ టీమ్స్ తనిఖీలు చేపట్టగా, ఆ బోగీలోని టాయిలెట్‌లో పెట్రోలుతో తడిపిన సగం కాలిన గుడ్డ ముక్క లభించిందని తెలిపింది. మొత్తం రైల్వే సిబ్బంది చురుగ్గా స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చి పెద్ద ప్రమాదాన్ని నివారించారని రైల్వేశాఖ పేర్కొంది. కొంత మంది అసాంఘిక శక్తులు ప్రయాణికుల భద్రతకు ముప్పు కలిగించడానికి, రైల్వే వ్యవస్థలో భయాందోళనలు, గందరగోళాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రాథమిక పరిస్థితులు సూచిస్తున్నాయని రైల్వేశాఖ వెల్లడించింది. ఆర్‌పీఎఫ్, సంబంధిత దర్యాప్తు సంస్థలు ఈ విషయాలన్నింటిపై లోతైన దర్యాప్తు చేస్తున్నాయని చెప్పింది.

**నాలుగు ప్రమాదాలు – కారణాలు :**

గత వారం రోజుల వ్యవధిలో రాజస్థాన్‌లోని అమరపుర స్టేషన్ సమీపంలో, మధ్యప్రదేశ్ పరిధిలోని కోట రైల్వే డివిజన్‌లో, బిహార్‌లోని ససారం రైల్వే స్టేషన్‌లో, బంగాల్‌లోని హౌరా స్టేషన్‌లో రైళ్లలో జరిగిన నాలుగు అగ్నిప్రమాద ఘటనలను తాజా ప్రకటనలో రైల్వేశాఖ ప్రస్తావించింది. ఈ సంఘటనలను తాము చాలా తీవ్రంగా పరిగణిస్తున్నామని, ప్రతి ఘటనలోనూ ఆర్‌పీఎఫ్ లోతైన దర్యాప్తును నిర్వహిస్తోందని తెలిపింది. రాజస్థాన్‌లోని అమరపుర స్టేషన్ సమీపంలో రైలుబోగీలోని పరుపు, సామగ్రికి నిప్పు పెట్టినట్లు ఆరోపణలు వచ్చాయని పేర్కొంది. బంగాల్‌లోని హౌరా స్టేషనులో అగ్ని ప్రమాదానికి గురైన రైలు బోగీలోని టాయిలెట్ నుంచి పెట్రోలులో తడిపిన వస్త్రాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారని చెప్పింది. మధ్యప్రదేశ్‌లోని కోట రైల్వే డివిజన్ పరిధిలో ఉన్న రత్లాంలో జరిగిన మరొక ఘటనలో రాజధాని ఎక్స్‌ప్రెస్ వాష్‌రూమ్ ఏరియా నుంచి మంటలు వచ్చినట్లు గుర్తించామని రైల్వేశాఖ తెలియజేసింది. బిహార్‌లోని ససారంలో గుర్తు తెలియని వ్యక్తి రైల్వే బోగీలోకి మండుతున్న వస్తువును విసిరినట్లు సమాచారం వచ్చిందని పేర్కొంది.

**అప్రమత్తంగా, సురక్షితంగా ఉండండి : రైల్వేశాఖ**

'రైల్వే ప్రయాణికులు అప్రమత్తంగా, సురక్షితంగా ఉండాలని మేం కోరుతున్నాం. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాన్ని గమనిస్తే, వెంటనే రైల్వే హెల్ప్‌లైన్ 139కు కాల్ చేసి సమాచారాన్ని అందించండి' అని రైల్వేశాఖ పిలుపునిచ్చింది.

**ఎసి కోచ్‌లో 68 మంది – బాత్‌రూమ్‌లో మంటలు**

మధ్యప్రదేశ్‌లోని రత్లాం జిల్లా అనేది కోట రైల్వే డివిజన్ పరిధిలోకి వస్తుంది. మే 17న ఉదయం 5.15 గంటలకు ఈ జిల్లాలోని విక్రమ్‌గఢ్ ఆలోట్, లూని రిచా రైల్వే స్టేషన్ల మధ్య తిరువనంతపురం హజ్రత్ నిజాముద్దీన్ రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో కలకలం రేగింది. ఈ రైలులోని ఒక ఏసీ కోచ్(బి1)లో ఉన్న బాత్‌రూమ్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. బాత్‌రూమ్ నుంచి మంటలు, దట్టమైన పొగలు బయటకు రావడాన్ని రైలు గార్డ్ గమనించారు. ఈ మంటలు ఆ తర్వాత వేగంగా పక్కనే ఉన్న లగేజీ కమ్ గార్డ్ వ్యాన్ దాకా వ్యాపించాయి. అయితే, ఈ ప్రమాదం జరిగిన సమయంలో బి 1 ఎసి బోగీలో 68మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ ప్రమాదానికి సంబంధించిన ఒక వీడియోలో, వేరుగా ఉంచిన రైలు బోగీ నుంచి దట్టమైన నల్లటి పొగ ఆకాశంలోకి ఎగజిమ్మడం కనిపించింది. కొన్ని చెట్లకూ మంటలు వ్యాపించాయి. మొత్తం మీద మే 17న ఈ ప్రమాదంతో విక్రమ్‌గఢ్ ఆలోట్, లూని రిచా రైల్వే స్టేషన్ల రూట్‌లో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాదాపు 18 రైళ్ల షెడ్యూళ్లపై ప్రభావం పడింది.

**రెండు రోజులకే హౌరాలోనూ ప్రమాదం**

మధ్యప్రదేశ్‌లో ఈ ప్రమాదం జరిగిన రెండు రోజులకే (మే 19న) బంగాల్‌లోని హౌరా స్టేషన్‌లోనూ రైలు బోగీలో మంటలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో గత వారం రోజుల వ్యవధిలో జరిగిన నాలుగు రైలు ప్రమాద కారణాల వివరాలతో రైల్వేశాఖ విడుదల చేసిన తాజా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## 'సూర్యా' ప్రయోగం విజయవంతం

**న్యూఢిల్లీ :** స్వదేశీ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా భారత్ మరో ముందడుగు వేసింది. ప్రైవేట్ రంగ రక్షణ సంస్థ అయిన నిబే లిమిటెడ్ తన సుదూర రాకెట్ వ్యవస్థ సూర్యా ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఒడిశాలోని చాందీపుర్ టెస్టింగ్ రేంజ్ నుంచి ఈ పరీక్షను చేపట్టింది. 150300 కి.మీ దూరంలోని లక్ష్యాలపై దాడి చేయగల రెండు రకాల సూర్యా రాకెట్ వేరియంట్లను పరీక్షించింది. 1.5 మీటర్ల నుంచి రెండు మీటర్ల కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించినట్లు అధికారులు వెల్లడించారు. దీనిని కొనుగోలు చేయడానికి భారత సైన్యం ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. సూర్యా అనేది ఒక సుదూర గైడెడ్ రాకెట్ ఫిరంగి వ్యవస్థ. త్వరలోనే ఈ సూర్యా భారత అమ్ములపొదిలో చేరనుంది.ఈ పరీక్షలు కేంద్ర ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమానికి పెరుగుతున్న ప్రైవేటు సంస్థల మద్దతును తెలియజేస్తున్నాయి.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 100 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., KU X ROAD-Branch** ... Disputant

AND

**CHINTHIREDDY MADHUKAR REDDY & Others** ... Opponents

1. Sri.Chinthireddy Madhukar Reddy, S/o, Laxma Reddy, Age: 56 Yrs, Occu: Business, R/o: H.No:15-2-733, Road No.2, Bank Colony, Hanamkonda.
6. Sri. Dodda Vikram Reddy, S/o, Satyanarayana Reddy, Age: 58 Yrs, Occu: Business, R/o: H.No: 5-11-457, Nayeemnagar, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 102 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., WARANGAL-Branch** ... Disputant

AND

**MOHAMMED ALLAUDDIN & Others** ... Opponents

1. Mr. Mohammad Allauddin, S/o, Yakub Miya, Age: 43 years, Occ: Business, H.No: 2-105, Rangapur, Nallabelly, Warangal.
2. Mr.Pannal Karnakar Reddy, S/o.Narsi Reddy, Age: 41 years, Occ: Business, H.No: 6-1, Opp: Sub-Station Regonda, Jayashankar Bhupalpally.
5. Smt. Gande Dhana Laxmi, W/o. Rajender, Age: 49 years, Occ: Business, H.No: 6-21/1, Pathipaka, Shayampet, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 92 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., WARANGAL-Branch** ... Disputant

AND

**MOHAMMED ALLAUDDIN & Others** ... Opponents

1. Mr. Mohammad Allauddin, S/o.Yakub Miya, Age: 43 years, Occ: Business, H.No: 2-105, Rangapur, Nallabelly, Warangal.
2. Mr. Pannal Karnakar Reddy, S/o. Narsi Reddy, Age: 41 years, Occ: Business, H.No:6-1, Opp: Sub-Station Regonda, Jayashankar Bhupalpally.
3. Mr. Mulagundla Prabakar Reddy, S/o. Narasimha Reddy, Age: 62 years, Occ: Line Inspector, Emp Id:40004376, O/o. NPDCL Regonda,H.No:3-49/2,Beside Bharath Petrol Pump, Regonda, Jayashankar Bhupalapally.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 86 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., WARANGAL-Branch** ... Disputant

AND

**INDLA YOGESHWAR & Others** ... Opponents

1. Mr. Indla Yogeshawar, S/o, Rajaiah, Age: 31 Years, Occ: Bussiness, H.No: 11-28-231/5, Thummalakunta, Kothawada, Warangal.
3. Mr.Akula Hemanath, S/o.Rajeshwar, Age: 35 Years, Occ:Bill Collector, Emp Id. 2151569, O/o: Nakkalagutta, Hanamkonda, H.No: 6-4-98, Near Keerthi Nursing Home, Bramhanawada, Hanamkonda.
4. Mr. Mohammed Abdul Gaffer Khan, S/o.Jon Mohammed Khan, Age: 32 Years, Occ: Bill Collector, Emp Id. 2157396, O/o:GWMC, Warangal, H.No: 5-3-33, Bokkalagadda, Hanamkonda.
7. Mr. Bareegala Ravi, S/o. Kattaiah, Age:45 Years, Occ:Wachman Govt College, Emp Id. 2159087, O/o: Govt College, Music & dance, Warangal, H.No: 5-5, SC Colony, Geesukonda, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 87 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., WARANGAL-Branch** ... Disputant

AND

**MOHAMMED ALLAUDDIN & Others** ... Opponents

1. Mr. Mohammed Allauddin, S/o, Yakub Miya, Age: 43 years, Occ: Business, H.No: 2-105, Rangapur, Nallabelly, Warangal.
2. Mr. Pannal Karnakar Reddy, S/o,Narsi Reddy, Age: 41 years, Occ: Business, H.No: 6-1, Opp: Sub-Station Regonda, Jayashankar Bhupalpally.
5. Smt. Gande Dhana Laxmi, W/o, Rajender, Age: 49 years, Occ: Business, H.No: 6-21/1, Pathipaka, Shayampet, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 88 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., WARANGAL-Branch** ... Disputant

AND

**GANDE RAJENDAR & Others** ... Opponents

1. Mr. Gande Rajender, S/o,Veeraiah, Age: 58 years, Occ: Business, H.No:6-21/1, Beside Govt Hight School, Pathipaka, Shayampet, Waranagl.
2. Smt. Gande Dhanalaxmi,W/o, Rajender, Age: 49 years, Occ: Business, H.No: 6-21/1, Beside Govt Hight School, Pathipaka, Shayampet, Waranagl.
4. Mr. Mohammad Allauddin, S/o, Yakub Miya, Age: 43 years, Occ: Business, H.No: 2-105, Rangapur, Nallbelly,Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 89 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., WARANGAL-Branch** ... Disputant

AND

**ANANTHULA RADHA & Others** ... Opponents

3. Mr. Geedi Suryaprakash, S/o. Vardillaiah, Age: 41 Years, Occ: inspector of Police, Emp Id: 2156026, O/o.Warangal, H.No: 4-52, Devampally, Manakondur, Karimnagar.
6. Mr. Akula Nikhil, S/o. Nanda Kumar, Age: 28 Years, Occ: Private Employee, H.No: 9-1-136, Girmajipet, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 90 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., WARANGAL-Branch** ... Disputant

AND

**ENGLI UPENDER & Others** ... Opponents

1. Mr. Engli Upender, S/o, Kashiram, Age: 52 Years, Occ: Business, H.No: 3-451, Vemulapally, Mogullapally, Jaya shankar bhupalpally.
2. Ms. Nomula Ravinder, S/o, Rajaiah, Age: 57 Years, Occ: Hindi Pandit Gr-II, ZPHS Hight School, Emp Id: 2136044, O/o: Mogullapally, Jayashankar, Bhupalpally, H.No: 29-5-6, Shubhashnagar, Chinthagattu, Hasanparthy, Hanakaonda.
4 Mr. Ratnam Rajireddy, S/o. Chandra Reddy, Age: 59 Years, Occ: Business, H.No: 7-82, Nizampally, Regonda, Jayashankaerbhupalpally.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 91 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., WARANGAL-Branch** ... Disputant

AND

**MIYAPURAM NAGARAJU & Others** ... Opponents

2. Mr. Vengala Srikanth, S/o. Sambaiah, Age: 43 Years, Occ: Business, H.No: 2-21/1, Rangapuram, Nallabelly, Waranagal.
3. Mr. Mohammed Khaja Hussain, S/o, Kaseem, Age: 48 Years,Occ:Male Nursing Orderly Grade-I, Emp Id: 2152742, O/o. MGM, Waranagal, H.No: 11-18-133, Road No: 3, Society Colony, Kashibugga, Waranagal.
8. Mr. Mamidala Shiva Kumar, S/o. Kishan, Age: 31 Years, Occ: Private Employee, H.No: 9-2-31/1, Nirmalamall, JPN Road, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 93 of 2025**

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., WARANGAL-Branch** ... Disputant

AND

**ELLAMULA ASHOK & Others** ... Opponents

1. Mr. Ellamula Ashok, S/o.Kistaiah, Age: 35 years, Occ: Private Employee, H.No: 1-60, Ramavaram, Kodakandla, Jangaon.
2. Mr. Mukkera Komuraiah, S/o. Yellaiah, Age: 60 years, Occ:Line Inspector, Emp Id.40004107, O/o:Shivunipally, Ippagudem, H.No:1-192/10, Rajavaram, Chilpur, Jangaon.
3. Mr. Mothe Jayasimha Reddy, S/o. Somi Reddy, Age: 60 years, Occ:Bussiness, H.No:6-1-P714, Beside Bharath Petrol Bunk, Balajinagar, Suryapet Raod, Jangaon.
4. Sri. Mukkera Saraswathi, D/o. Cheralu, Age: 32 years, Occ:Track Maintainer IV, Emp Id.24229800967, O/o:SCR, Charlapally, H.No:3-96/1, Rajavaram, Chilpur, Jangaon.
5. Mr. Mukkera Komuraiah, S/o. Sambaiah, Age: 60 years, Occ: Khalasi, Emp Id. 2421412653, O/o: SCR, Kazipet, H.No:3-96, Rajavaram, Chilpur, Jangaon.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

## ఇజ్రాయెల్ పార్లమెంట్ రద్దు బిల్లు ఆమోదం

### బిల్లుపై సంతకం జరగకుండా నెతన్యాహూ యత్నాలు

**జెరూసలెం:** ఇజ్రాయెల్ పార్లమెంటు క్నెస్సెట్‌ను రద్దు చేసేందుకు ప్రవేశపెట్టిన బిల్లుపై 110–0 అనుకూల ఓట్లతో ఎంపీలు ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేశారు. ఈ బిల్లులో ఎన్నికల తేదీని మాత్రం ఎక్కడా ప్రస్తావించ లేదు. బిల్లు చట్టరూపం దాల్చిన మూడు నెలల తర్వాత క్నెస్సెట్ హౌస్ కమిటీ ద్వారా ఎన్నికల తేదీలను నిర్దేశించాలని బిల్లు పేర్కొంది. క్నెస్సెట్‌ను రద్దు చేసేందుకు కొద్ది రోజుల క్రితమే అధికారపార్టీల కూటమి మద్దతుతో ఒక బిల్లును తయారు చేశారు. ఈ బిల్లుపై బుధవారం ఓటింగ్ జరిగింది. ఈ తీర్మానానికి దేశాధ్యక్షుడు ఆమోదముద్ర వేసి చట్టరూపం ఇవ్వాల్సి ఉంది. ఈ బిల్లుకు దేశాధ్యక్షుడు ఆమోదం తెలియజేయడంలో ఎలాంటి రాజకీయాలు కొనసాగినాగానీ, చట్ట ప్రకారం ఈ ఏడాది అక్టోబరు 27వ తేదీ నాటికి ఇజ్రాయెల్‌లో ఎన్నికలు పూర్తిచేసి కొత్త పార్లమెంటు ఏర్పాటు ప్రక్రియను సిద్ధం చేయాల్సి ఉంటుంది. బుధవారం పార్లమెంటులో ఈ బిల్లుపై జరిగిన ఓటింగ్ ప్రక్రియకు ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహూ హాజరుకాలేదు. ఆ సమయంలో ఆయన వివిధ సమీక్ష చర్చలలో పాల్గొన్నారు. రాజ్యాంగం ప్రకారం ఆలోచిస్తే సెప్టెంబరునెలలో ఏదో ఒక తేదీలలో ఇజ్రాయెల్ ఎన్నికల ఓటింగ్ జరగాల్సి ఉంది. క్నెస్సెట్‌ను రద్దు చేసినప్పటికీ దీనిపై దేశాధ్యక్షుడు సంతకం చేసి చట్టరూపం ఇవ్వకుండా పార్లమెంటును అధికారికంగా రద్దు కానివ్వకుండా కొనసాగించేందుకు తెరవెనుక నెతన్యాహూ పచ్ఛిమితవాద మత పార్టీలతో మంతనాలు సాగిస్తున్నారు. అందువల్ల రాజకీయ కుతంత్రాల కారణంగా ఈ బిల్లు చట్టరూపం దాల్చడం ఆలస్యం కావచ్చు. కాగా అధికార సంకీర్ణ కూటమి విప్ ఒఫిర్ కాట్జ్ మాట్లాడుతూ, తమ ప్రభుత్వం తన లక్ష్యాలను నెరవేర్చిందని చెప్పారు. ఈ పార్లమెంటు పదవీకాల సమయంలో తొమ్మిది బడ్జెట్‌లను ఆమోదించామని, 520 ప్రజోపయోగ చట్టాలను ఆమోదించామని చెప్పారు. అదేవిధంగా ఇజ్రాయెల్ రక్షణ దళం అవసరాలు తీర్చేందుకు వీలుగా చర్చల ద్వారా నిర్బంధ సైనిక సేవా చట్టాన్ని కూడా తీసుకువస్తామని చెప్పారు.

## వెనిజులాలో మరో 300 మంది రాజకీయ ఖైదీలకు క్షమాభిక్ష

**కారకస్:** వెనిజులాలో వివిధ జైళ్ళ నుండి 300 మంది రాజకీయ ఖైదీలను ప్రభుత్వం ఈ వారంలోనే విడుదల చేసేందుకు సిద్ధపడింది. గడచిన రెండు రోజుల్లో ఇప్పటికే 20 మంది విడుదలయ్యారు. నికొలస్ మదురో,ఆయన భార్యను అమెరికా ప్రత్యేక దళాలు గడచిన జనవరి నెలలో కిడ్నాప్‌చేసి తీసుకుపోయి నార్కోటిక్స్ నేరాల విచారణ పేరుతో బంధించిన తర్వాత డెల్సీ రోడ్రిగెజ్ అధ్యక్షురాలుగా పదవీ బాధ్యతలు తీసుకున్నారు. అప్పటి నుండీ ట్రంప్ అనుకూల వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు,వందలమంది ప్రతిపక్ష కార్యకర్తలు దేశంలోకి వచ్చారు. బహిరంగ కార్యకలాపాలు ప్రారంభించారు.జైళ్ళల్లో మగ్గుతున్న వారిని విడుదల చేసేందుకు క్షమాభిక్ష బిల్లును ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ పరిధిలో తాజాగా మరికొంతమందిని విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది.డోనాల్డ్ ట్రంప్ నిశిత పర్యవేక్షణలో రోడ్రిగెజ్ అమెరికా ప్రయోజనాలకు అనుకూలంగా అనేక సంస్కరణలు ప్రారంభించారు. వెనిజులా చమురు బావులను అమెరికా కంపెనీలకు లీజులకు ఇచ్చేందుకు కూడా రంగం సిద్ధమైంది.ఇంతకుముందు ఫిబ్రవరిలో కూడా రెండు విడతలుగా ఖైదీలను విడుదల చేశారు. ఈసారి పాతిక సంవత్సరాలుగా జైలులో ఉంటూ వైద్య సమస్యలు ఎదుర్కొంటున్న 70 ఏళ్ళు వయసుగల రాజకీయ ఖైదీలను కూడా ఈనెల 22వ తేదీన విడుదల చేస్తున్నారు. వెనిజులా మాజీ అధ్యక్షుడు హ్యూగో ఛావెజ్‌ను 2002 ఏప్రిల్‌లో కొద్దికాలంపాటు పదవీచ్యుతుణ్ణి చేయడానికి కారకులైన పోలీసు అధికారులు కూడా విడుదలైన ఖైదీలలో ఉన్నారు.

## పెరూలో భూకంపం – కాలిఫోర్నియాలో కార్చిచ్చు

# చైనాలో వరదలు : భారీ ఆస్తి, ప్రాణనష్టం

**బీజింగ్/లిమా:** చైనాలో వరదలు, కాలిఫోర్నియాలో శాండీ ఫైర్ కార్చిచ్చు బీభత్సం,పెరూలో భూకంపం వంటి ప్రకృతి వైపరీత్యాలతో ప్రపంచంలోని పలు ఖండాల్లోని దేశాల్లో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. శిలాజ ఇంధన ఉద్గారాల కారణంగా భూమి అదేపనిగా వేడెక్కుతూ ఉండటంవల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్ర వాతావరణ మార్పులు, వైపరీత్యాలు పెరుగుతున్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. కాగా దక్షిణ చైనాలో గడచిన నాలుగు రోజులుగా ఎనిమిది రాష్ట్రాలలో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగి పడటంవల్ల పౌర ప్రాంతాలు అతలాకుతలమవుతున్నాయి.వదల కారణంగా మరణించిన వారి సంఖ్య 22 పెరిగింది. ఈ వరద తీవ్రత కారణంగా మరో 20 మంది జాడ తెలియకుండా గల్లంతయ్యారని ప్రభుత్వ మీడియా ప్రకటించింది. హునాన్ ప్రావిన్స్‌లో ఐదుగురు మరణించగా, 11 మంది జాడ తెలియడంలేదు. ఒక ప్రావెన్షియల్ కౌంటీలో వర్షాలవల్ల 61,500 మంది ప్రభావితమయ్యారు. ఇళ్ళు ఖాళీ చేశారు. దక్షిణ గ్వాంగ్జీ ప్రాంతంలో ఒక నదిని దాటే ప్రయత్నంలో ఒక లారీ నీట మునిగిపోవడంలో అందులో ప్రయాణిస్తున్న 10 మంది మరణించారు. హుబే ప్రాంతంలో కుండపోత వర్షాల వల్ల ముగ్గురు మరణించారు. దెబ్బతిన్న ఐదు ప్రాంతాలకు ప్రభుత్వం 17.6 మిలియన్ డాలర్లు సహాయంగా కేటాయించింది. గిజౌ రాష్ట్రంలో చాలా ఎక్కువగా ఆస్తి,ప్రాణ నష్టం సంభవించింది.గిజౌ రాష్ట్రంలో 24,000 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సహాయ బృందాలు గల్లంతైనవారికోసం గాలిస్తున్నాయి. అనేక ప్రాంతాలలో



ప్రజలు నీటిమధ్య ఇళ్ళల్లో చిక్కుకుపోయారు. సహాయ బృందాలు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే పనుల్లో నిమగ్నమై ఉన్నాయి. ఈ వేసవికాలంలో చైనాలో ప్రకృతి వైపరీత్యాలు,వర్షాలు సర్వసాధారణం. కొన్ని ప్రాంతాలు తీవ్ర వర్షాలు ఎదుర్కొంటే, మరికొన్ని ప్రాంతాల ప్రజలు భయంకరమైన వడగాలులతో ఇబ్బందులు పడతారు.రికార్డుస్థాయి వర్షపాతం అనేక ప్రాంతాలు నీట మునిగాయని, భవంతులు దెబ్బతిన్నాయని దీనివల్ల పాఠశాలలు, కార్యాలయాలకు సెలవులు ప్రకటించారని ప్రభుత్వ వార్తా సంస్థ సిజిటిఎన్ పేర్కొంది. ఇదిలా ఉండగా లాటిన్ అమెరికా దేశం పెరూలో బుధవారం భూకంపం సంభవించింది. 5.8 తీవ్రతగా రిచ్‌టర్ స్కేలుపై నమోదైన ఈ భూకంపంవల్ల భవనాలు ధ్వంసమయ్యాయి. 27 మంది గాయపడ్డారు. దక్షిణ పెరూలోని పసిఫిక్ రీజియన్‌లో ఈ భూకంపం వచ్చింది. ఐకా రీజియన్‌లోని పాంపా డీటాట్ పట్టణానికి తూర్పు,ఆగ్నేయ దిశగా 20 కి.మీ లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూకంపంవల్ల ఎవరూ మరణించలేదు. ఇక దక్షిణ కాలిఫోర్నియా లాస్‌ఏంజెల్స్‌కు వాయువ్యంగా 48 కి.మీ దూరంలో ఉన్న సిమీవ్యాలీ కొండల్లో కార్చిచ్చు రేగింది.
పెనుగాలుల కారణంగా కార్చిర్చు విస్తరించడంతో 17,000 మంది ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలను ఇళ్ళు ఖాళీ చేయించి వేరేచోటకు తరలించారు. హెలికాప్టర్ల ద్వారా నీళ్ళు జల్లుతూ కార్చిచ్చు విస్తరించకుండా కొద్దిరోజులుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. శాంటా రోసా ద్వీపంలో 59 చదరపు కి.మీ విస్తీర్ణంలో చెలరేగిన కార్చిర్చును సహాయ బృందాలు అదుపుచేసే ప్రయత్నంలో ఉన్నాయి. బుధవారం ఉదయం నాటికే ఐదు కి.మీ ప్రాంతంలో అడవులను కార్చిర్చు మింగేసిందని వెంతురా ప్రాంత అగ్నిమాపకదళ విభాగం తెలియజేసింది. ప్రజలు ఖాళీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని మిగిలిన ప్రాంతాల వారికి హెచ్చరికలు జారీ చేశారు.

## 48 వేలమంది సామ్‌సంగ్ కార్మికులు సమ్మెబాట

**సువాన్ :** దక్షిణ కొరియాకు చెందిన ప్రపంచ ప్రసిద్ధి ఎలక్ట్రానిక్స్ కంపెనీ సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్‌కు చెందిన 48,000 మంది కార్మికులు సమ్మెబాట పట్టారు. కార్మికులకు పనితీరు ఆధారంగా బోనస్‌లు ఇవ్వాలని కార్మిక సంఘం డిమాండ్ చేస్తోంది. సెమీ కండక్టర్ పరిశ్రమలో పనిచేసే కార్మికులు ఇంతభారీస్థాయిలో సమ్మెకు పూనుకోవడం ఇదే మొదటిసారిగా చరిత్రలో శిలాక్షరాలతో నిలిచిపోతుంది. దాదాపు కార్మికులు 18 రోజులపాటు తమ ఉత్పత్తి, వివిధ రకాల పనులను నిలిపివేస్తారని భావిస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు,క్షీణించిన వేతనాల నేపథ్యంలో యాజమాన్యంతో వేతనాల పెరుగుదలకు సామ్‌సగ్ కార్మిక సంఘం చర్చలు జరిపింది. ఈ చర్చలు విఫలం కావడంతో గురువారం మే 21వ తేదీన భారీ ఎత్తున వేలాది మంది కార్మికులు సమ్మె చేస్తారని, నిరసన ప్రదర్శనలు జరుపుతారని యూనియన్ ప్రకటించింది. అదే సమయంలో యాజమాన్యంతో మరోవిడత కూడా చర్చలు ప్రారంభమైనట్లు వార్తలు వెలువడ్డాయి. కార్మికసంఘం గొంతెమ్మ కోరిక కోరుతోందని, ఈ కోరికలు తీర్చడం సాధ్యం కాదని సామ్‌సంగ్ యాజమాన్య ప్రతినిధులు వాదిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. సామ్‌సంగ్ సంస్థ చిప్ అమ్మకాల ద్వారా అత్యంత భారీ ఆదాయాలను నమోదు చేసుకున్న తర్వాత కార్మికులు న్యాయబద్ధంగా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వేతన పెరుగుదలను కోరుతున్నారు. కానీ యాజమాన్యం వీటిని అలవికాని డిమాండ్లుగా చిత్రీకరిస్తోంది.

## వీసా లేకుండా చైనాకు రష్యన్ల రాకపోకలు

### కొత్త వాణిజ్య ఒప్పందాలపై పుతిన్– జిన్‌పింగ్ సంతకాలు

**బీజింగ్:** స్నేహపూర్వక మైత్రీ,సహకార,ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలపై చైనా–రష్యా దేశాల అధ్యక్షులు జీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్ బుధవారం సంతకాలు చేశారు. చైనాలో రష్యా కంపెనీ రోసాటామ్ నిర్మించిన అణువిద్యుత్ యూనిట్ ప్రారంభంపై కూడా ఎంఓయుపై సంతకాలు జరిగాయి. ఈ మేరకు చాలా తక్కువ ధరకు చైనాలో గృహాలకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. దేశాల సమగ్ర వ్యూహాత్మక సమన్వయాన్ని మరింత మెరుగుపరచడం,మంచి ఇరుగు పొరుగు సంబంధాలను, స్నేహపూర్వక సహకారాన్ని పెంపొందించడానికి సంబంధించిన ఒక సంయుక్త ప్రకటనపై నాయకులు ఇద్దరూ సంతకాలు చేశారు. అదేవిధంగా చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి గుయో జియాకున్ బుధవారం పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, ఏడాదికాలంపాటు చైనాకు వీసాలు లేకుండా రష్యా పౌరులు రాకపోకలు సాగించడానికి అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. రెండు దేశాలమధ్యా మానవ సంబంధాలను సులభతరం చేసేందుకు వీలుగా ఈ నిర్ణయం అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు పుతిన్ చైనాలో పర్యటిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత సుందరమైన,పటిష్టవంతమైన స్నేహపూర్వక అధ్యాయాన్ని, సన్నిహిత సంబంధాలను పుతిన్–జిన్‌పింగ్ కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా గ్లోబల్ టైమ్స్ పత్రిక తన సంపాదకీయంలో వ్యాఖ్యానించింది.రెండు దేశాలమధ్య వ్యూహాత్మక మైత్రీ సహకార భాగస్వామ్యం ప్రారంభమై ఈ ఏడాదితో 30 సంవత్సరాలు పూర్తవుతాయి. మంగళవారం రాత్రి పుతిన్ బీజింగ్ విమానాశ్రయంలో దిగారు. చైనా విదేశీ వ్యవహారాల ప్రతినిధి వాంగ్ యీ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణమార్గంలో వీధుల్లో ప్రతిచోటా చైనా–రష్యా పతాకాలను అలకరించారు. ప్రత్యేక విద్యుత్ దీపాల శోభతో ఆయన ప్రయాణమార్గం కాంతులీనింది. ఈ విధంగా పుతిన్ 25వ సారి చైనాలో పర్యటించారు. ప్రపంచంలో ఏ అగ్రదేశ నాయకుడు కూడా ఇన్నిసార్లు స్నేహపూర్వకంగా, సౌహార్ద సంబంధాలను అభివృద్ధి చేసుకోవడానికి చైనాలో పర్యటించలేదు. ఈ విధంగా పుతిన్ రికార్డు సృష్టించారు. చైనా–రష్యా రెండు దేశాలూ ఇరవై ఐదేళ్ళ క్రితం మంచి పొరుగుదేశాలుగా,స్నేహపూర్వక దేశాలుగా ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయని ఈ సంద



ర్భంగా పుతిన్ గుర్తుచేసుకున్నారు. చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ సమాచారం ప్రకారం, రెండు దేశాల మధ్యా ద్వైపాక్షిక వాణిజ్యం 2025 నాటికి 228 బిలియన్ డాలర్ల మేరకు చేరుకుంది. వరుసగా 16వ సంవత్సరం కూడా చైనాకు అతిపెద్ద వాణిజ్యభాగస్వామిగా రష్యా తన స్థానాన్ని నిలబెట్టుకుంది.

## ఒఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచండి : సిఎం రేవంత్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలను తీసుకోవాలని, ఒఆర్‌ఎస్ ప్యాకెట్లను తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో తీవ్రమైన వడ గాలులు, ఎండ తీవ్రత పట్ల వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు జిల్లా ఆసుపత్రుల వరకు వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే, తగిన వైద్య సహాయం అందించాలని సిఎం బుధవారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం సమయంలో ప్రయాణాలు చేయకుండా ఉండాలని సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## కుల గణన సమర్థనీయమే

(మొదటి పేజీ తరువాయి)

న్యాయస్థానంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన సిజెఐ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీ, జస్టిస్ విపు పంచోలీతో కూడిన ధర్మాసం పిల్‌ను కొట్టివేసింది. జన గణన కులాల ఆధారంగా జరగాలా వద్దా అన్నది పూర్తిగా ప్రభుత్వ విధాన నిర్ణయమని ఈ సందర్భంగా ధర్మాసనం పేర్కొంది. సంక్షేమ చర్యల కోసం ఎన్ని మంది వెనుకబడిన వర్గాల్లో ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాలని తెలిపింది. ఈ అంశంలో న్యాయస్థానం జోక్యం చేసుకునే అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇది పూర్తిగా విధానపరమైన అంశమని, జోక్యం చేసుకునే కారణం కనిపించడం లేదంటూ చెప్పింది. 2027 జనగణనలో కులగణన తప్పనిసరిగా ఉండాలా వద్దా అన్నది కోర్టు నిర్ణయించే అంశం కాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల నిర్మాణం, వారి సంఖ్య వంటి అంశాలను అంచనా వేయడానికి ప్రభుత్వానికి ఈ సమాచారం అవసరం కావచ్చని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ అంశం పూర్తిగా ప్రభుత్వ విధాన పరమైనదని, ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయ సమీక్ష పరిధిలోకి రాదని పేర్కొంటూ ధర్మాసం ఈ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ పిల్‌ను సుధాకర్ గుమ్ముల అనే వ్యక్తి దాఖలు చేశారు. కుల ఆధారిత డేటా సేకరణను రాజకీయ నాయకులు, కార్పొరేట్ సంస్థలు దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని ఆయన వాదించారు. ఇంత భారీ స్థాయిలో కుల డేటా సేకరణకు సరైన కారణం లేదని కోర్టుకు తెలిపారు.

## వర్తక సంఘంలో 'ప్రక్షాళన'!

(మొదటి పేజీ తరువాయి)

ఒకే వర్తక సంఘంగా ఏర్పడి, జీవనోపాధి కల్పించాలని అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఆశ్రయించారు.
ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో... 113 షాపులను కేవలం 10 షాపులుగా కుదించి నడుపుకోవాలని ప్రభుత్వం సూచించింది. వీటిని కొండపై స్థిర నివాసాలుగా కాకుండా, మొబైల్ (కదిలే) తరహాలో నిర్వహించుకోవాలని నిబంధన విధించింది. కానీ, వర్తకులు తడకలతో తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ 10 దుకాణాల ద్వారానే 113 మంది వర్తకులు కొండమీద ఉమ్మడిగా వ్యాపారం సాగిస్తూ వస్తున్నారు.

**బహిరంగ టెండర్ల డిమాండ్..**
**రూ.30 కోట్ల ఆదాయం!**

గత కొంతకాలంగా ఈ దుకాణాల నిర్వహణపై స్థానికంగా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం 10 దుకాణాలకే పరిమితం చేయకుండా, పాత పద్ధతిలోనే 113 దుకాణాలకు బహిరంగ టెండర్లు నిర్వహించాలని ఇటీవల కొన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాయి. టెండర్లు వేయడం ద్వారా దేవస్థానానికి ఏటా సుమారు రూ.30 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని, అలాగే స్థానిక యువతకు స్వయం ఉపాధి లభిస్తుందని వారు వాదిస్తున్నారు. మరోవైపు, ఈ వర్తక సంఘాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి.. స్థానిక రేషన్ కార్డు, ఓటర్ కార్డు ఆధారంగా కేవలం యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని వాసులకే షాపులు కేటాయించాలనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది.
గతంలో యాదగిరిగుట్ట పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఇక్కడి క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. యాదగిరిగుట్టను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అనుసరిస్తున్న నిబంధనలను, సౌకర్యాలను అధ్యయనం చేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు తిరుమలలో పర్యటించి ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందించారు. అందులో... యాదగిరిగుట్ట దేవాలయ అభివృద్ధి, భక్తులకు కవలసిన అత్యాధునిక సౌకర్యాలు, తిరుమల తరహాలోనే స్వయం ప్రతిపత్తి ( అటానమి ) హోదా, ప్రత్యేక పాలకమండలి ఏర్పాటుతో పాటు భక్తుల రద్దీకి అనుగుణంగా దుకాణాలను విస్తరించాలనే అంశాలను పొందుపరిచారు. ఈ నివేదిక ఆధారంగానే ఈవో భవాని శంకర్ ప్రక్షాళన పనులను వేగవంతం చేశారు. అయితే షాపులు కేటాయింపు ఒక సంవత్సరం కాకుం డా మూడు సంవత్సరాల పాటు అదే ఇచ్చే విధంగా నిబంధనలు రూపొందించాలని దుకాణదారులు కోరుతున్నారు. ఈ దుకాణాల కేటాయింపు కూడా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోనే ఉండాలన్నది వ్యాపారుల వాదన.

సంపన్నులకు 'చెక్'.. పేదలకే ప్రాధాన్యం

గత కొన్నేళ్లుగా కొంతమంది సంపన్న వర్గాల వారు వర్తక సంఘం ముసుగులో కొండపై దుకాణాలను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నా యి. అంతేకాకుండా ఒకే కుటుంబంలో ఇద్దరేసి వ్యక్తులు దుకాణాలు కలిగి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తాజా ప్రక్షాళనతో ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది.

**కొత్త నిబంధనల ప్రకారం:**

కొండపై దుకాణాలను కేవలం దారిద్రరేఖకు దిగువన ఉన్న ( బిపిఎల్ ) పేదలకు మాత్రమే కేటాయిస్తారు. ఒక కుటుంబంలో కేవలం ఒకరికి మాత్రమే షాపు పొందే అర్హత ఉంటుంది.

**30 మందిపై ప్రభావం?**

అధికారుల తీసుకుంటున్న ఈ తాజా నిర్ణయం వల్ల వర్తక సంఘంలో శతాబ్దాలుగా చలామణి అవుతున్న సంపన్నులతో పాటు, ఒకే కుటుంబంలో రెండు షాపులు ఉన్న వారు కలిపి సుమారు 30 మంది వరకు తమ దుకాణాలను కోల్పోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పేదలకు న్యాయం జరిగేలా అధికారులు అడుగులు వేస్తుండగా, దుకాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్న వర్గాల్లో ఆందోళన మొదలైంది. ఏదేమైనా.. ఈ 'ప్రక్షాళన' అంశం ప్రస్తుతం యాదగిరిగుట్ట పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## జిసిసిలు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ఐటి ఉద్యోగాలు, పెట్టుబడులు కేవలం హైదరాబాద్‌కే కేంద్రీకృతం కాకుండా జిల్లాలకు చేరాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ హైవేల వెంట జిసిసిలు, డేటా సెంటర్లు ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూచించారు. బియాండ కోర్ అర్బన్ రీజియన్ ప్రాంతాలను గుర్తించి అక్కడ కొత్త ఐటీ ఎకోసిస్టమ్‌ను నిర్మించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే భారత్ ఫ్యూచర్ సిటీ (బిఎఫ్‌సి)ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని సిఎం స్పష్టం చేశారు. నెట్‌జీరో విధానాలు, అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులతో పాటు ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఇండస్ట్రియ ల్ కారిడార్ పనులను వేగవం తం చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రాంతీయ వైద్య పర్యాటక కేంద్రాల్లో ఒకటి ఫ్యూచర్ సిటీలోని హెల్త్ సిటీకే వచ్చేలా కేంద్రంతో చర్చలు జరపాలని సూచించారు. అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.
ఫ్యూచర్ సిటీలో ప్రతిపాదిత ఏఐ సిటీని త్వరితగతిన ప్రారంభించి ప్రపంచ స్థాయి కృత్రిమ మేధస్సు సదుపాయాలతో తీర్చిదిద్దాలని ఆదేశించారు. అక్కడ స్థాపించే పరిశ్రమలు నైపుణ్యాభివృద్ధి కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో ఒప్పందాలు కుదుర్చుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్యూచర్‌సిటీలో ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులను మరింతగా ఆకర్షించేందుకు ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు చేయాలని సీఎం ప్రకటించారు. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అనుమతులు, సేవలు అందించే విధంగా వ్యవస్థ రూపొందించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి తెలంగాణకు అనుకూలంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక డిజిటల్ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి సారించిన సిఎం, వచ్చే మూడు నెలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు టీ–ఫైబర్ ఇంటర్నెట్ సేవల్లోకి రావాలని స్పష్టం చేశారు. ఇప్పటికే టీ–ఫైబర్‌కు మారిన ప్రభుత్వ కార్యాలయాల నుంచి రూ.54 కోట్ల ఆర్డర్లు వచ్చినట్లు అధికారులు సమావేశంలో వెల్లడించారు.

## విజృంభిస్తున్నాయ్

(మొదటి పేజీ తరువాయి)

పిలుపు ఇచ్చారు. రష్యా–చైనా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రపంచవ్యాప్తంగా స్థిరత్వాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి,షాంఘై సహకార సంస్థ, బ్రిక్స్ వంటి బహుళపక్ష వేదికల ద్వారా రెండు దేశాలు సమన్వయాన్ని కొనసాగిస్తాయన్నారు.
ఏకస్వామ్య, ఆధిపత్యవాదం ఉన్నప్పటికీ, శాంతి, అభివృద్ధి,సహకారమే ప్రజల ఆకాంక్షగా ఉందని, వర్తమాన సమాజంలో శాంతి–అభివృద్ధే ప్రధాన ధోరణిగా కొనసాగుతోందని అన్నారు. ఆ తర్వాత పత్రికాగోష్ఠిలో మాట్లాడారు. పశ్చిమాసియాలో పరిస్థితి సంక్లిష్ట దశకు చేరుకుందని, ఘర్షణలకు తక్షణం స్వస్తి చెప్పాలని పుతిన్‌తో సంభాషణల సందర్భంగా పిలుపు ఇచ్చారు. గ్రేట్ హాల్‌లో పుతిన్‌కు ఆయన స్వాగతం పలుకుతూ, పశ్చిమాసియాలో మరోసారి ఘర్షణలు చెలరేగకుండా నివారిం చాలని, అమెరికా–ఇరాన్ మధ్య చర్చల ప్రక్రియ కొనసాగాలని అన్నారు. ఈ ఘర్షణలకు ముగింపు పలకడంవల్ల హోర్ముజ్ జలసంధి ద్వారా ఇంధన సరఫరా మెరుగుపడుతుందని, సరఫరా వ్యవస్థకు ఆటంకాలన్నీ తొలగిపోతాయ ని, అంతర్జాతీయ వాణిజ్యం ఒక క్రమ పద్ధతిలో కొనసాగుతుందని జిన్‌పింగ్ అన్నారు. ట్రంప్ మే 14–15 తేదీలలో చైనాలో పర్యటించిన వెళ్ళిన ఐదు రోజులకే అత్యంత సన్నిహిత మిత్రులైన పుతిన్ – జిన్‌పింగ్ అంతర్జాతీయ పరిస్థితులు,పరిణామాలపై సంభాషణలు జరిపారు. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ప్రారంభమైన యుద్ధం, అమెరికా జోక్యం, ఉద్రిక్తతలు, హోర్ముజ్ జలసంధిలో పరిణామాలు,ప్రపంచ ఇంధన సంక్షోభం వంటి విషయాలపై విస్తారంగా చర్చించారని పిటిఐ వార్తా సంస్థ పేర్కొంది. చైనా–రష్యా దేశాలకు అత్యంత సన్నిహిత సైనిక,ఆర్థిక వాణిజ్య భాగస్వామి ఇరాన్ ఈ పరిణామాలను చాలా నిశితంగా పరిశీలిస్తోంది. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం ద్వారా ఇరాన్ చాలా కఠినమైన నిర్ణయం తీసుకుంది. దీంతో గడచిన 80 రోజులుగా ప్రపంచ దేశాలకు గడ్డుకాలం దాపురించింది. పూర్తిగా దిగుమ తులపై ఆధారపడే చిన్న చిన్న దేశాలు ఇంధన సంక్షోభం, ధరల పెరుగుదలతో తల్లడిల్లిపోతున్నాయి. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ తీసుకున్న కఠిన వైఖరిని చైనా–రష్యా ప్రభావితం చేయగలుగుతాయని పిటిఐ వార్తాసంస్థ వ్యాఖ్యానించింది. పుతిన్ చైనా పర్యటన సందర్భంగా రెండు దేశాలమధ్యా దాదాపు 40 ఒప్పందాలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఈ ఒప్పందాలపై నాయకులు ఇద్దరూ సంతకాలు చేస్తారు. చైనాలో పుతిన్ ఇప్పుడు 25వ సారి పర్యటిస్తున్నారు. ప్రపంచంలో ఏ పెద్ద దేశ నాయకుడూ ఇన్నిసార్లు చైనాలో పర్యటించలేదు. ఈ ఘటన పుతిన్‌కే దక్కింది. జిన్‌పింగ్ ఆయనను ప్రతిసారీ ''డియర్ ఫ్రెండ్'' అని సంబోధిస్తారు. ఇది వారి మధ్య ఉన్న అత్యున్నతమైన సహకారాన్ని, సమన్వయాన్ని సూచిస్తుంది.
''డియర్ మిస్టర్ ప్రెసిడెంట్, జీ జిన్‌పింగ్, డియర్ ఫ్రెండ్, ఒక్కరోజు ఎడబాటు మూడు శరదృతువువలే కనిపిస్తుందని చైనీయులు తరచు ఉపయోగించే సామెత ఇక్కడ ఉపయోగించడం ఎంతో సముచితంగా ఉంటుంది, మిమ్మల్ని చూడటం మాకు ఎంతో ఆనందంగా ఉంది, వ్యక్తిగతంగా నూ, సహాయకుల ద్వారాను మిమ్మల్ని కలుసుకోవడానికి మేం ఎప్పుడూ గడియారంవైపు చూస్తూ ఉంటాం'' అని పుతిన్ తన ప్రారంభోపన్యాసంలో జిన్‌పింగ్‌తో అన్నారని టాస్‌వార్తా సంస్థ పేర్కొంది.

## అంత్య పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)

భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బిటి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పుష్కరాల పనుల కోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులను కేటాయించింది. పుష్కరాల తొలిరోజైన గురువారం తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లు పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 నుండి జూన్ 1 వతేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్య క్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు.

**రూ.1.20కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు**

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.20కోట్లలతో ప్రత్యేకంగా మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి నాగేంద్ర స్వామి ఆలయాన్ని 30 లక్షలతో పునర్నిర్మాణం చేశారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించే హారతి, హోమాలు, తెప్పోత్సవం లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు.

**245 ఎకరాల్లో 1.70 లక్షల వాహనాల పార్కింగ్ కై ప్రత్యేక ఏర్పాట్లు**

ఈసారి సరస్వతీ అంత్య పుష్కారాలకు లక్షా 70 వేల వాహనాలు వస్తాయని అంచనా వేసి వీటికి గాను 245 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. పార్కింగ్ ఏరియాలతో పాటు ఘాట్స్, టెంపుల్ తదితర ప్రాంతాలలో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ 12 రోజులపాటు పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకుగాను 300 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు. పుష్కార ఘాట్లలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టారు. పుష్కర స్నానాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా సుమారు 100 మంది గజ ఈతగాళ్లను నియమించారు.

**భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21 నుంచి జూన్ 1 వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు.
పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు తెలిపారు.

# గడ్డు కాలంలో ఆ ఇద్దరే నన్ను కాపాడారు

విరాట్ కోహ్లీ

టీమిండియా దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీ జాతీయ జట్టుకు కెప్టెన్గా వ్యవహరించడం వల్ల తనపై పడిన మానసిక, శారీరక ఒత్తిడి గురించి సంచలన విషయాలను పంచుకున్నాడు. 2021–2022 మధ్యకాలంలో తాను నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకునే సమయానికి పూర్తిగా అలసిపోయానని.. తనలో శక్తంతా హరించుకుపోయిందని విరాట్ కోహ్లీ తెలిపాడు. 68 టెస్టుల్లో 40 విజయాలతో టీమిండియా మోస్ట్ సక్సెస్ఫుల్ టెస్ట్ కెప్టెన్గా నిలిచిన విరాట్ కోహ్లీ.. తన కెప్టెన్సీలో జట్టుకు అనేక విదేశీ టెస్ట్ విజయాలను అందించాడు. అలాగే 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2019 వన్డే ప్రపంచ కప్ సెమీఫైనల్ వంటి ఐసీసీ వైట్‌బాల్ టోర్నమెంట్లలో జట్టును నాకౌట్ దశలకు చేర్చాడు. అయితే జట్టులో ప్రధాన బ్యాటర్గా ఉంటూనే మరోవైపు కెప్టెన్సీ బాధ్యతలను నిర్వహించడం తనను తీవ్రంగా అలసటకు గురిచేసిందని విరాట్ కోహ్లీ వెల్లడించాడు. కోహ్లీ మాట్లాడుతూ.. 'నిజం చెప్పాలంటే నేను ఒకానొక దశలో మా బ్యాటింగ్ యూనిట్కు కీ పాయింట్గా మారాను, అదే సమయంలో జట్టు నాయకత్వానికి కూడా కేంద్రబిందువు అయ్యాను. ఈ రెండు బాధ్యతలు నా దైనందిన జీవితంలో ఎంతటి భారాన్ని పెంచుతాయో నేను మొదట గ్రహించలేదు. కానీ భారత క్రికెట్ను అగ్రస్థానంలో ఉంచాలనే బలమైన కోరిక, ప్రేరణ నాలో ఉండటం వల్ల నేను ఆ ఒత్తిడిని పెద్దగా పట్టించుకోలేదు. సరిగ్గా అదే కారణం వల్ల నేను కెప్టెన్సీని వదిలేసే సమయానికి పూర్తిగా అలసిపోయాను. నాలో మరింతగా ఇవ్వడానికి ఏమీ మిగలలేదు. ఆ బాధ్యతలు నన్ను పూర్తిగా ఆవహించాయి. అవును అది నిజంగా చాలా భయంకరమైన పరిస్థితి' అని విరాట్ కోహ్లీ పేర్కొన్నాడు.



మంగళవారం జరిగిన ఆర్సీబీ ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఇండియన్ స్పోర్ట్స్ సమ్మిట్ మూడో ఎడిషన్లో విరాట్ కోహ్లీ మాట్లాడుతూ.. కెప్టెన్సీ కాలంలో వ్యక్తిగత ఫామ్ను, జట్టు ఫలితాలను సమన్వయం చేసుకోవడంలో ఎదుర్కొన్న ఒత్తిడిని విరాట్ కోహ్లీ వివరించాడు. అంచనాలను అందుకోవడం చాలా కష్టంగా ఉండేదని.. ఒకవేళ జట్టు గెలిచి పరుగులు చేయకపోతే వ్యక్తిగత ప్రదర్శన గురించి ప్రశ్నిస్తారని కోహ్లీ పేర్కొన్నాడు. ఒకవేళ పరుగులు చేసినా జట్టు గెలవకపోతే ఫలితాల గురించి నిలదీస్తారని వివరించాడు. కాబట్టి నేను ఎప్పుడూ ఈ రెండింటి మధ్య నలిగిపోతూ, నా శాయశక్తులా వాటిని మేనేజ్ చేయడానికి ప్రయత్నించేవాడినని కోహ్లీ చెప్పుకొచ్చాడు. టెస్ట్ క్రికెట్లో తను ఎదుర్కొన్నగడ్డుకాలంలో తనకు అండగా నిలిచిన మాజీ భారత ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్, మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్లను విరాట్ కోహ్లీ ఈ సందర్భంగా అభినందించాడు.

2016–2019 మధ్య టెస్ట్ క్రికెట్ను శాసించిన విరాట్ కోహ్లీ.. ఆ తర్వాత 2021, 2022లలో వరుసగా 28.21, 26.5 సగటుతో పేలవమైన ఫామ్ను ఎదుర్కొన్నాడు. అయితే 2023లో 8 టెస్టుల్లో 55.91 సగటుతో 671 పరుగులు చేసి మళ్లీ ఫామ్లోకి వచ్చాడు. 'రాహుల్ భాయ్, విక్రమ్ రాథోడ్.. ఈ విషయం నేను చాలాసార్లు చెప్పాను. 2023లో నా టెస్ట్ క్రికెట్ ప్రయాణం అద్భుతంగా సాగింది. నేను వారిని ఎప్పుడు చూసినా, కలిసినా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతాను. ఎందుకంటే వారు నన్ను అంతగా చూసుకున్నారు. 'నేను వారి కోసం ఆడాలి, రాణించాలి, మైదానంలోకి వెళ్లి కష్టపడాలి' అనే భావన నాలో కలిగించారు. వారు అంతలా ఆదరించారు, ప్రోత్సహించారు' అని విరాట్ కోహ్లీ స్పష్టం చేశాడు. అంతేకాకుండా ఉన్నత స్థాయి క్రికెట్లోని మానసిక స్థితిని ద్రవిడ్, విక్రమ్ రాథోడ్ ఇద్దరూ బాగా అర్థం చేసుకున్నారని కోహ్లీ తెలిపాడు. 'నేను ఈ రోజు నెట్స్కు వెళ్లినా.. నన్ను చూస్తున్న యువ ఆటగాళ్లు, నేను గనక తర్వాతి సెషన్లో సరిగ్గా ఆడకపోతే 'ఈయనేనా 20 ఏళ్లుగా క్రికెట్ ఆడుతున్నది' అనుకుంటారేమో అనే ఆలోచన మనసులో ఎప్పుడూ ఉంటుంది. అంటే మన సొంత ప్రమాణాలను మనమే నిలబెట్టుకోవాలి. రాహుల్ భాయ్ అత్యున్నత స్థాయిలో నాకంటే చాలా మెరుగ్గా టెస్ట్ క్రికెట్ ఆడాడు కాబట్టి ఆయనకు ఇవన్నీ తెలుసు. విక్రమ్ రాథోడ్ కూడా చాలా ఏళ్లుగా క్రికెట్ వాతావరణంలో ఉన్నాడు. అందుకే నేను ఎలాంటి మానసిక స్థితిని అనుభవిస్తున్నానో వారు అర్థం చేసుకోగలిగారు, నన్ను మానసికంగా చాలా బాగా చూసుకున్నారు' అని విరాట్ కోహ్లీ వివరించాడు.

# క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసి చరిత్ర సృష్టిస్తాడు..

వైభవ్ సూర్యవంశీపై కుంబ్లే ప్రశంసలు

**న్యూఢిల్లీ:** టీనేజ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీపై.. మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే ప్రశంసలు కురిపించారు. విండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసే సత్తా వైభవ్‌కు ఉన్నట్లు చెప్పారు. సూర్యవంశీ తన బ్యాటింగ్ శైలితో ఆకట్టుకుంటున్నట్లు తెలిపారు. ఐపీఎల్లో ఓ సీజన్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉన్నది. అయితే ఆ రికార్డును సూర్యవంశీ అధిగమిస్తాడని కుంబ్లే అభిప్రాయపడుతున్నారు. మంగళవారం లక్నోతో జరిగిన మ్యాచ్లో వైభవ్ ఆరు సిక్సర్లు కొట్టాడు. దీంతో ఇప్పటి వరకు ఈ సీజన్లో సూర్యవంశీ 53 సిక్సర్లు బాదాడు. అయితే గతంలో క్రిస్ గేల్ ఓ ఐపీఎల్ సీజన్లో అత్యధికంగా 59 సిక్సర్లు బాదాడు. ఇక ఆ సిక్సర్ల రికార్డును బ్రేక్ చేసే అవకాశం సూర్యవంశీకి ఉన్నట్లు కుంబ్లే పేర్కొన్నారు. ఆర్ఆర్ జట్టుకు లీగ్ దశలో మరో మ్యాచ్ ఆడనున్నది, ఒకవేళ ప్లే ఆఫ్స్కు అర్హత సాధిస్తే, అప్పుడు గేల్ రికార్డును కచ్చితంగా సూర్యవంశీ బ్రేక్ చేస్తాడని కుంబ్లే అన్నారు. వైభవ్కు సిక్సర్లు కొట్టే సత్తా ఉందని, అతను కవర్ మీదుగా చాలా ఈజీగా సిక్సర్ కొడుతున్నాడని, దిగ్వేశ్ రాథీ బౌలింగ్లో పలుమార్లు ఆ షాట్ ఆడాడనని, ఆ ట్యాలెంట్ను పొగిడేందుకు తనకు మాటలు రావడం లేదని కుంబ్లే అన్నారు. చాలా స్పెషల్ ట్యాలెంట్ ఉందని చెప్పారు. అతని మైండ్సెట్ కూడా చాలా భిన్నంగా ఉందని, మాట్లాడిన ప్రతిసారీ చాలా పరిపక్వతతో మాట్లాడినట్లుగా ఉంటుందన్నారు. చిన్న వయసులోనే అతను పెద్ద స్టార్ అయిపోయాడని, కానీ చాలా ఒదిగా ఉంటున్నాడని, అంటే చాలా సుదీర్ఘమైన కెరీర్‌కు అతను సిద్ధమైనట్లు తెలుస్తోందని కుంబ్లే అభిప్రాయపడ్డారు.



# సింహపర్వతం మీద 'సిగిరియా'




శ్రీలంక దేశ హృదయంలో ఆకాశాన్ని తాకేలా నిలిచిన ఓ మహారాయి ఉంది. అది కేవలం ఒక పర్వతం కాదు... అది మానవ ఆశ, భయం, కళ, అధికార తాపత్రయం కలిసి సృష్టించిన అద్భుతం. దాని పేరు సిగిరియా. సింహగిరి నుంచి వచ్చిన ఈ పేరు, ఒకప్పుడు అక్కడ నిలిచిన సింహాకార ద్వారాన్ని గుర్తుచేస్తుంది. ఈ రాయి మీద రాజమహల్, ఉద్యానవనాలు, జలకుంటలు, గోడలు, భిత్తిచిత్రాలు... అవన్నీ కలిసి ఒక అద్భుత చరిత్రను మౌనంగా చెప్పుకుంటాయి. క్రీ.శ.5వ శతాబ్దంలో శ్రీలంకను ధాతుసేన మహారాజు పాలించేవాడు. ఆయనకు ఇద్దరు కుమారులు..మొగ్గల్లానా, కాశ్యపుడు. రాజ్యానికి చట్టబద్ధమైన వారసుడు మొగ్గల్లానానే. కానీ కాశ్యపుడి మనసులో అధికార ఆకాంక్ష, అసూయ, భయం కలిసి ఒక తుఫాను లేపాయి. చివరికి అతడు తన తండ్రిని చెరబట్టి రాజ్యాన్ని ఆక్రమించాడు. తండ్రి హత్య అతని మనసులో శాశ్వత భయంగా మిగిలింది. ఎందుకంటే మొగ్గల్లానా భారతదేశానికి పారిపోయి సైన్యం సమీకరిస్తున్నాడు. ఈ భయంతో కాశ్యపుడు అనురాధపుర రాజధానిని వదిలి, ఎవ్వరూ చేరలేని ఒక అపరాజేయ స్థావరం వెతికాడు. అప్పుడు అతని చూపు ఈ మహారాయిపై పడింది. సముద్ర మట్టానికి దాదాపు 200 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ రాయి మీద అతడు ఒక అద్భుతమైన రాజకోటను నిర్మించాడు. రాజప్రాసాదాలు, రహస్య మార్గాలు, రక్షణ గోడలు, సింహ ద్వారం, ఉద్యానవనాలు, నీటి కుంటలు అన్నీ అక్కడే వెలిశాయి. ఒక రాయి మీద ఒక రాజ్యం పుట్టింది. సిగిరియాలోని జలవ్యవస్థ అప్పటి ఇంజనీరింగ్ ప్రతిభకు అద్భుతమైన సాక్ష్యం. ఎత్తైన రాయి మీదకు నీటిని తీసుకువెళ్లి, తోటలు, ఫౌంటెన్లు, కుంటలు ఏర్పాటు చేశారు.ఆశ్చర్యకరం ఏమంటే, వర్షం పడినప్పుడు ఈ ఫౌంటెన్లు ఇప్పటికీ పనిచేస్తాయి. రాయిపైకి ఎక్కే మార్గంలో గోడలపై కనిపించే చిత్రాలు 'సిగిరియా ఫ్రెస్కోలు'. అవే ఈ స్థలానికి ప్రాణం. ఇవి 1500 సంవత్సరాల క్రితం గీసినప్పటికీ, ఇంకా రంగుల్ని కోల్పోలేదు. సిగిరియాలోని ఉద్యానవనాలు కూడా అంతే అద్భుతం. జలతోటలు, రాతితోటలు, మెట్లతోటలు.. మూడు రకాల తోటలు ఇక్కడ ఉన్నాయి. ఇవన్నీ దాదాపు 1500 సంవత్సరాల క్రితమే నిర్మించబడ్డాయంటే అప్పటి మానవ మేధస్సు ఎంత గొప్పదో అర్థమవుతుంది. కానీ కాశ్యపుడి రాజ్యం ఎక్కువకాలం నిలువలేదు. మొగ్గల్లానా భారతదేశం నుంచి సైన్యంతో తిరిగి వచ్చి యుద్ధం చేశాడు. ఆ యుద్ధంలో కాశ్యపుడు



ఓడిపోయాడు. చివరికి అతడు తననే తానే కత్తితో గాయపరుచుకుని ప్రాణాలు విడిచాడు. రాజ్యం తిరిగి మొగ్గల్లానా చేతుల్లోకి వచ్చింది. అప్పటి నుంచి సిగిరియా రాజధాని కాకుండా బౌద్ధ సన్యాసుల ఆశ్రమంగా మారింది. అనేక శతాబ్దాల పాటు ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచింది. 1982లో యునెస్కో సిగిరియాను ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రకటించింది. నేడు ఇది శ్రీలంకలో అత్యంత ప్రసిద్ధ పర్యాటక స్థలం. ప్రపంచం దీనిని ఎనిమిదవ అద్భుతం అని కూడా పిలుస్తుంది. సిగిరియా శిఖరం మీద నుంచి కనిపించే పచ్చని అడవులు, నీలి ఆకాశం, మౌనం — ఇవన్నీ మనసును లోపలికి లాగేస్తాయి. ఇది కేవలం ఒక కోట కాదు. ఇది మానవ లోభం, భయం, పశ్చాత్తాపం, కళ, ఆధ్యాత్మికత కలిసి రాసిన ఒక చరిత్రాత్మక కావ్యం.

## జినైదా ప్రతీకారం!



నాజీలపై ఒక టీనేజర్ ప్రతీకారం తీర్చుకున్న విధానం నేటికీ స్ఫూర్తిదాయకంగా, ప్రత్యేకించి మహిళలకు మార్గదర్శకం చేస్తునే ఉంది. ఆమె పేరే జినైదా పోర్ట్‌నోవా. ఈ ఘటన చోటు చేసుకునే సమయానికి ఆమె వయసు కేవలం 16 సంవత్సరాలు. నాజీల దుర్మార్గాలను ఎదిరించాలని నిశ్చయించుకున్నప్పటికీ, ఆమె ఆయుధం పట్టుకోలేదు. కానీ, వయసుకు మించిన సాహసాన్ని ప్రదర్శించింది. బెలారస్‌కు చెందిన ఈ యువతి రెండో ప్రపంచ యుద్ధ సమయంలో భూగర్భ ప్రతిఘటనా ఉద్యమంలో చేరింది. ఎవరికీ అనుమానం రాకుండా శత్రువుల మధ్యకు చేరింది. నాజీలకు వాస్తవం తెలిస్తే తనకు మరణం తప్పదని తెలిసినప్పటికీ, అధైర్య పడలేదు. వారిలోనే ఉంటూ పనిచేసేది. నాజీ సైనికుల వంటశాలలో పనిచేస్తున్న సమయంలో ఆమెకు అవకాశమొచ్చింది. చేతులు వణుకుతున్నప్పటికీ, అచంచలమైన నిశ్చయంతో, ఆమె జర్మన్ అధికారుల కోసం సిద్ధం చేసిన ఆహారంలో విషం కలిపింది. కొన్ని గంటల్లోనే, వందకిపైగా నాజీ సైనికులు చనిపోయారు. ఒక టీనేజ్ అమ్మాయి ప్రతిఘటన చరిత్రలో అత్యంత ధైర్యవంతమైన దెబ్బ కొట్టింది. కానీ, విధి ఆమెను వెంబడించింది. జెస్టాపో అధికారులు జినైదాను పట్టుకుని, విచారణ కోసం చీకటి గదిలో వేశారు. అక్కడ ఆమెను విచారించడానికి వచ్చిన ఓ నాజీ అధికారి, హేళన చేయడాన్ని జినైదా జీర్ణించుకోలేకపోయింది. అతని వద్ద ఉన్న తుపాకీ లాక్కొని తలపై కాల్చింది. ఒకే ఒక్క బులెట్‌తో ఆ నాజీ అధికారి నేలకొరిగాడు. అక్కడి నుంచి బయటపడేందుకు ఆమె పరుగులు తీసింది. అడ్డుగా వచ్చిన ఇద్దరు నాజీ సైనికులను కాల్చి చంపింది. కానీ, వందల సంఖ్యలో చుట్టుముట్టిన నాజీ సైనికులు ఆమెను మళ్లీ పట్టుకున్నారు. తీవ్రంగా హింసించారు. మరణ శిక్ష విధించారు. జినైదా భౌతికంగా మరణించింది. కానీ, ప్రపంచ మొత్తం నాజీల దాష్టీకాలతో వణికిపోతున్న సమయంలో, ఒక టీనేజర్ ప్రతీకారం తీర్చుకున్న తీరు ఎప్పటికీ స్ఫూర్తిదాయక సంఘటనే.

## వేల సంవత్సరాల నాటి రాతి స్తంభాలు

గొబెక్లీ తెపే... ప్రాచీన టర్కీ లో స్థితమైన, ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన మానవనిర్మిత వేదుక స్థలం. ఇదిసుమారు 11,000 సంవత్సరాలకు పూర్వమే, అంటే మనిషి పాత్రలు తయారు చేయడానికి ముందు కాలానికి చెందిందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ స్థలంలోని 'T' ఆకారపు స్తంభాలు ఇప్పటికీ అందరినీ ఆశ్చర్యచకితులను చేస్తున్నాయి. ఈ స్తంభాలు ఒకొక్కటి పది టన్నుల బరువుతో ఉన్నాయి. గత చరిత్రకు ఆనవాళ్లుగా కనిపించే ఈ స్తంభాలపై జంతువుల ఆకృతులు, సర్పాకార రేఖలు, ఇతరత్రా వివిధ ఆకృతులు ఉన్నాయి. ఈ బావులు, అర్ధచంద్రాకారాలు, , 'H' రూపపు సంకేతాలు కనిపిస్తాయి. ఇవి గొబెక్లీ తెపే ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంబంధిత ముద్రలై ఉండవచ్చన్న అభిప్రాయం ఉంది. వాటి అర్థం ఇంతవరకూ తెలియలేదు. వ్యవసాయం మొదలుకాకముందే, హంటర్‌గాథర్ సమాజాలు దీన్ని నిర్మించారన్న సమాచారం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇందులో విశ్వరహస్యాలు ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఏదిఏమైనా గొబెక్లీ తెపె వద్ద ఉన్న రాతిస్తంభాలు వేల సంవత్సరాల క్రితం నాటి అబ్బుపరచే శిల్పకళ కు నిలయంగా విరాజిల్లుతున్నది.



# పెట్రో ధరల పెంపుతో ప్రజలపై మోయలేని భారం

పేదల హక్కుల కోసం

ఎర్రజెండా పోరాటం ఆగదు

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/నాంపల్లి:** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచిందని, దీంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలపై మోయలేని భారం పడుతుందని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తీవ్ర స్థాయిలో విమర్శించారు. ధరల పెరుగుదలతో కార్మికులు, రైతులు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ నిధులు తగ్గించడం, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేయడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని ఆయన ఆరోపించారు. మే డే వారోత్సవాల సందర్భంగా బుధవారం నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలోని దేవత్‌పల్లి, ముష్టిపల్లి, బండ తిమ్మాపురం, సుంకిశాల గ్రామాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అరుణ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం సుంకిశాల గ్రామ శాఖలో సిపిఐ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పేదలు, రైతులు, కార్మికులు, దళితులు, బలహీనవర్గాల హక్కుల కోసం శతాబ్ద కాలంగా కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు చేస్తోందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వేలాది మంది అమరుల త్యాగాలతో ఎర్రజెండా ఉద్యమం బలపడిందన్నారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో భూస్వామ్య, దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పోరాడిందని గుర్తు చేశారు. నేడు కొన్ని రాజకీయ పార్టీలు కమ్యూనిస్టు ఉద్యమం అవసరం లేదని ప్రచారం చేస్తున్నప్పటికీ, పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా పార్టీయేనని స్పష్టం చేశారు. శాసనసభల్లో పేద ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకలు తగ్గిపోయాయని, ప్రజా సమస్యలపై పోరాటం చేసే రాజకీయ శక్తులు అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఆర్థిక సాయం, వరి ధాన్యం కొనుగోళ్లు వంటి హామీల అమలులో విఫలమైందని ఆయన విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే కొనుగోళ్లు వేగవంతం చేయాలని నెల్లికంటి డిమాండ్ చేశారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా నీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా ప్రజా పోరాటాల ద్వారానే ఎమ్మెల్సీ స్థాయికి చేరుకున్నానని, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ఎప్పటికీ నిలబడతానని నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు జనం పాట జగన్, చెల్లం పాండురంగారావు, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ, నాయకులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, దండిగా వెంకటయ్య, గిరి స్వామి, బుషిపాక యాదయ్య, కానుగుల మహేష్‌తో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





# సామాన్యులపై భారం వేస్తున్న మోదీ




ఎఐటియుసి జగిత్యాల జిల్లా

అధ్యక్షుడు సుతారి రాములు

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల

పెంపును వెనక్కి తీసుకోవాలని నిరసన

**ప్రజాపక్షం/కోరుట్ల :** సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్రం ప్రభుత్వం రెండు సార్లు పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ నేత, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పారీ ఆధ్వర్యంలో బుధవారం కోరుట్ల బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుతారి రాములుమాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల అనంతరం, ఇరాన్, అమెరికా, జరిగిన యుద్ధం బూచిగా చూపి, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఒకే వారంలో రెండుసార్లు పెంచి సామాన్య ప్రజలపై భారాన్ని మోపాడని విమర్శించారు. ఇందన ధరల పెరుగుదల కారణంగా రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరుగుతున్నాయన్నారు. దీంతో మధ్యతరగతి పేద ప్రజల జీవనం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని, లేదంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా ప్రజాసంఘాల నాయకులు ఎండి ముక్రం, మునుగోరి హనుమంతు, కొక్కుల శాంత, ఎన్నం రాధా, మహమ్మద్ అలీ, ఎండి, సమీర్, అందే వంశీకృష్ణ, వెన్న సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు పూర్తిచేసి బస్సులు నడిపించాలి




ఎఐఎస్ఎఫ్ యాదాద్రి జిల్లా కార్యదర్శి

ఉప్పుల శాంతికుమార్

**ప్రజాపక్షం/అడ్డగూడూర్ :** అడ్డగూడూరు మండలం మానాయికుంట ఎక్స్ రోడ్ వద్ద గురజాల నుంచి జానకిపురం వరకు బిటీ రోడ్డు పనులు పూర్తి చేసి విద్యార్థుల సౌకర్యార్థం నకిరేకల్ టు మోత్కూర్ వయా అడ్డగూడూర్ రూట్లో బస్సులు నడిపించాలని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ యాదాద్రి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేల్ సొంత మండలం అడ్డగూడూరు, భువనగిరి ఎంపి చామల కిరణ్ సొంత మండలం శాలిగౌరారం మూడు జిల్లాలను అనుసంధానం చేసే ఈ రహదారి పనులు నిలిచిపోవడంతో ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు గుంతలుగా ఉండి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఎంపి చొరవ తీసుకొని రోడ్డు పనులు పూర్తి చేసి విద్యార్థుల సౌకర్యార్థం మోత్కూర్ టు నకిరేకల్ వయా అడ్డగూడూర్ రూట్‌లో బస్సు నడిపించాలని ఆయన కోరారు. ధర్నాకు బిఆర్ఎస్‌వి నాయకులు మేడబోయిన రాజు, బోయినపల్లి అఖిల్ మద్దతు తెలిపి పాల్గొన్నారు. కార్యక్రమంలో విజిఎస్ ఓయూ అధ్యక్షులు చెరుకు శివరాజ్, నాయకులు చిప్పలపల్లి వంశీకుమార్, ఉప్పల వంశీ, నిఖిల్, నాని, శశికాంత్, సత్తయ్య విజయ్ కుమార్ బాబు లచ్చయ్య లింగయ్య పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గ్రామీణ మంచినీటి సరఫరాలో 26 ఏళ్లుగా సేవలందిస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మిషన్ భగీరథ ఇఎన్‌సి కృపాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ స్కీం ప్రారంభం నుంచి పనిచేస్తున్న కార్మికులకు ప్రస్తుత వేతనాలు జీవనానికి సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదని తెలిపారు. మంచినీటి సరఫరా శాశ్వత ప్రక్రియ కావడంతో కార్మికులను పర్మినెంట్ చేసే వరకు నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని కోరారు. పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని, ప్రభుత్వ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, కాంట్రాక్టు పద్ధతిని రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, బీమా సౌకర్యం, లైన్‌మెన్లకు పెట్రోల్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. తక్కువ వేతనాలు కూడా సకాలంలో రాకపోవడంతో కార్మికులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చే కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల హక్కుల కోసం ఎఐటియుసి నిరంతరం పోరాడుతుందని పల్లా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జానీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పాక శీను, తిరుగుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బతో ప్రాణాలు కోల్పోయిన రైతుకూలీల కుటుంబాలను ఆదుకోవాలి

బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/వరంగల్ :** మండుటెండలలో ఉపాధి కూలీ పనులు చేస్తూ వడదెబ్బకు గురై మరణించిన, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మనస్తాపానికి గురై గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్న రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెక్కొండ మండలం అలంకానిపేట ధాన్యం మక్కల కొనుగోలు కేంద్రంలో 15 రోజులుగా ఉండి మనస్తాపం చెందిన రైతు గాజుల పెద్ద వెంకటేశ్వర్లు గుండెపోటుతో మృతి చెందడం, సంగెం మండలం గవిచర్లకు చెందిన గుండు వెంకటనర్సు మండుటెండలలో ఉపాధి పనికి వెళ్లి వడదెబ్బత ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో రైతు కూలీలు ఎందరో ప్రతినిత్యం ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకున్న నాధులే లేరన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న క్షేత్రస్థాయిలో టెంటు, మంచినీరు, మెడికల్ కిట్టు మొదలైన కనీస సౌకర్యాలు కలిగించి ఉంటే పడదెబ్బలకు, ఇతర ప్రమాదాలకు గురై కూలీలు మరణించే పరిస్థితి ఉండేది కాదన్నారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేసి ఉంటే రైతులు మనస్తాపాలకు గురై మరణించే పరిస్థితి ఏర్పడేదికాన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలతో రైతు కూలీల ప్రాణాలు గాలిలో కలిసి పోవాల్సిందేనా, వారి ప్రాణాలకు విలువే లేదా అని ప్రశ్నించారు. రైతు కూలీల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కుటుంబ యజమానులు మరణించడంతో ఆ కుటుంబాలు వీధుల పాలవుతున్నాయని, ప్రతి కుటుంబానికి రూ.25లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియో చెల్లించి, అన్ని విధాల ఆదుకోవాలని వెంకట్రాములు కోరారు.

### డ్రగ్స్ నుంచి సైబర్ నేరాల వరకు..

# పోలీసింగ్‌లో సమూల మార్పులు

సిఎం రేవంత్ ఆదేశాలు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో శాంతి భద్రతలు, సైబర్ భద్రత, అగ్నిమాపక వ్యవస్థలు, విజిలెన్స్ పనితీరును మరింత బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.ఎంసిఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్‌లో పోలీస్ సీనియర్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం. ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,రాష్ట్ర భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి, డిజిపి సివి ఆనంద్,సిఎంఒ ముఖ్య కార్యదర్శి శేషాద్రి ,అదనపు డిజి లు,పోలీస్ కమిషనర్ లు,ఐజి హాజరయ్యారు.ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ డ్రగ్స్ బాధితుల పునరావాసం నుంచి సైబర్ క్రైమ్ నియంత్రణ వరకు ప్రతి విభాగం ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపిలు పలు అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. డ్రగ్స్ వ్యసనంతో బాధపడుతున్న వారి కోసం ప్రత్యేక డి–అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు. అలాగే పోలీసు శాఖలో ఎస్ఐ నుంచి నాన్ క్యాడర్ ఐపిఎస్ స్థాయి వరకు పదోన్నతి పొందిన అధికారులు కనీసం రెండేళ్లపాటు ఇతర విభాగాల్లో పని చేసే విధానాన్ని పరిశీలించాలని ఆదేశించారు. దీనిపై సిఎస్, డిజిపి అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని తెలిపారు. సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటి నియంత్రణపై సమగ్ర అధ్యయనం చేసి కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు. ఫోరెన్సిక్ సెంటర్లు, డేటా సెంటర్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ శిక్షణ దశ నుంచే సైబర్ క్రైమ్ విభాగంలో పని చేసే సిబ్బందిని ఎంపిక చేసే విధానం ఉండాలని సూచించారు. అలాగే స్కిల్స్ యూనివర్సిటీలో పోలీస్ శాఖ కోసం ప్రత్యేక సైబర్ క్రైమ్ కోర్సు ప్రారంభించాలన్నారు. విజిలెన్స్ వ్యవస్థను మరింత సాంకేతికంగా బలోపేతం చేయాలని సిఎం ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, డేటా అనాలిసిస్ ఆధారంగా ఆర్గనైజ్డ్ క్రైమ్‌ను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. విజిలెన్స్ విభాగానికి మరిన్ని అధికారాలు కల్పించే అంశాన్ని కూడా అధ్యయనం చేయాలని చెప్పారు. అగ్నిప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తు నివారణ చర్యలే లక్ష్యంగా ఫైర్ డిపార్ట్‌మెంట్ పనిచేయాలని సిఎం స్పష్టం చేశారు. మునిసిపల్ శాఖ, హైడ్రాతో సమన్వయం చేసుకుని జూన్ 15లోగా ఫైర్ సేఫ్టీపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నాలాల నిర్వహణలో మెట్రో వాటర్ వర్క్స్‌తో సమన్వయం అవసరమన్నారు. మ్యాన్‌హోల్స్ నిర్వహణలో పోలీస్, ట్రాఫిక్ పోలీస్, హైడ్రా, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలు కలిసి పనిచేయాలని సూచించారు. నగరంలో విచ్చలవిడిగా ఏర్పాటవుతున్న ఫ్లెక్సీలపై సిఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. అడ్డగోలుగా ఫ్లెక్సీలు కడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? వాటిని నియంత్రించాల్సిందే అని వ్యాఖ్యానించారు. పోలీస్ కమిషనర్లు, .జిహెచ్ఎంసి అధికారులు కఠినంగా వ్యవహరించాలని, నగర భద్రత కోసం నైట్ పెట్రోలింగ్‌ను మరింత పెంచాలని ఆదేశించారు.

# భారీ డిస్కౌంట్లు, విఐపి పాస్‌ల పేరుతో వల

నకిలీ ఐపిఎల్ టికెట్ల మోసాలపై సైబర్ పోలీసుల హెచ్చరిక

అప్రమత్తంగా ఉండాలని సూచన

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఐపిఎల్ మ్యాచ్‌ల హడావుడిని ఆసరాగా చేసుకుని నకిలీ టికెట్ మోసాలు పెరుగుతున్నాయని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) హెచ్చరించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, నకిలీ వెబ్‌సైట్లు, టెలిగ్రామ్–వాట్సాప్ గ్రూపులు, అనధికార ఏజెంట్ల ద్వారా క్రికెట్ అభిమానులను లక్ష్యంగా చేసుకుని మోసగాళ్లు చురుకుగా వ్యవహరిస్తున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా విఐపి, వివిఐపి పాస్‌లు, భారీ తగ్గింపులు, చివరి నిమిషంలో టికెట్లు అందుబాటులో ఉన్నాయంటూ ఆకర్షించి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపింది. యుపిఐ, క్యూ ఆర్ కోడ్‌లు లేదా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్‌ల ద్వారా నగదు తీసుకుని నకిలీ టికెట్లు పంపడం లేదా పూర్తిగా అదృశ్యమవడం వంటి ఘటనలు నమోదవుతున్నాయని పేర్కొంది. ఐపిఎల్ టికెట్ల బుకింగ్‌కు డిస్ట్రిక్ట్ యాప్ మాత్రమే అధికారిక టికెటింగ్ భాగస్వామి అని స్పష్టం చేసింది. ప్రజలు ఇతర అనధికార వేదికలపై నమ్మకం ఉంచవద్దని సూచించింది. టికెట్లు కొనుగోలు చేసే ముందు వెబ్‌సైట్ యుఆర్‌ఎల్‌ను ధృవీకరించాలని, తెలియని వ్యక్తులు లేదా సోషల్ మీడియా విక్రేతలను నమ్మవద్దని, ఓటిపిలు, బ్యాంకింగ్ వివరాలు లేదా స్క్రీన్‌షాట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించింది. మోసాలకు గురైన వారు లేదా అనుమానాస్పద ఘటనలు గమనించిన వారు వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ లేదా cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ తెలిపారు.

### పిల్లలకు సురక్షితమైన రహదారులు నిర్మిస్తే..

# సమాజమంతటికీ భద్రత కల్పించినట్లే



**ప్రజాపక్షం/హైదరాబాద్:** పిల్లలకు సురక్షితమైన రహదారులు నిర్మిస్తే సమాజమంతటికీ భద్రత కల్పించినట్లే అని రవాణా శాఖ కమిషనర్ కె. ఇలంబర్తి అన్నారు. హైదరాబాద్‌లో 2030 బాలల రోడ్డు భద్రత కార్యాచరణ ప్రణాళికపై రాష్ట్ర స్థాయి తొలి సంప్రదింపుల సమావేశం బుధవారం నిర్వహించారు. రవాణా కమిషనర్ కె. ఇలంబర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రవాణా, పోలీస్, విద్య, వైద్య ఆరోగ్య, మున్సిపల్, రోడ్లుభవనాలు తదితర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. పిహెచ్‌ఎఫ్ఐఐ పిహెచ్‌ఎస్ డీమ్డ్ యూనివర్సిటీ, యూనిసెఫ్ సంయుక్త సహకారంతో జరిగిన ఈ సమావేశంలో బాలల కేంద్రిత రోడ్డు భద్రతపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై చర్చించారు. దేశవ్యాప్తంగా 2023లో దాదాపు 10 వేల మంది పిల్లలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, తెలంగాణలో 2024లో నమోదైన 7,281 రోడ్డు ప్రమాద మరణాల్లో వందలాది మంది చిన్నారులు ఉన్నారని అధికారులు వెల్లడించారు. సురక్షిత పాఠశాల జోన్లు, ట్రాఫిక్ అమలు, వేగ నియంత్రణ, రోడ్డు ఇంజనీరింగ్, ట్రామా వైద్యం, అవగాహన కార్యక్రమాలు, డేటా ఆధారిత ప్రణాళికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా రవాణా కమిషనర్ కె. ఇలంబర్తి మాట్లాడుతూ తెలంగాణ పట్టణ, గ్రామీణ, గిరిజన ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా 2030 బాలల రోడ్డు భద్రత కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ సిపి(ట్రాఫిక్) డి.జోయెల్ డేవిస్, డిసిపి రాహుల్ హెగ్డే, రవాణా శాఖ సంయుక్త కమిషనర్లు రమేష్, చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిటిషన్ ఉపసంహరణ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్‌లోని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను కుమారుడు బండి సాయి భగీరథ్ ఉపసంహరించుకున్నారు. పోక్సో కేసులో నిందితుడు ఇప్పటికే అరెస్టు అయినందున ముందస్తు బెయిల్ పిటిషన్ నిరర్థకమైందని, ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొంటూ ఆయన తరపు న్యాయవాది హైకోర్టు రిజిస్ట్రీకి లేఖ సమర్పించారు. ఈ విజ్ఞప్తి మేరకు జస్టిస్ టి. మాధవీదేవి గురువారం విచారించే కేసుల జాబితాలో ఈ పిటిషన్‌ను ఉపసంహరణ కేటగిరీలో నమోదు చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలతో నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈనెల 16న రాత్రి వరకు విచారణ జరిగింది. అనంతరం తీర్పును ఈనెల 21కి న్యాయమూర్తి వాయిదా వేశారు. తీర్పు వెలువడే వరకు పిటిషనర్‌ను అరెస్టు చేయకుండా తాత్కాలిక రక్షణ కల్పించాలని భగీరథ్ తరపు న్యాయవాది చేసిన విజ్ఞప్తిని న్యాయమూర్తి తిరస్కరించారు. గత శనివారం బండి సాయి భగీరథ్ లొంగిపోగా, పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. నిందితుడు అరెస్టు కావడంతో ముందస్తు బెయిల్ పిటిషన్ కొనసాగించడం అవసరం లేదని న్యాయవాది లేఖ.. పిటిషన్ ఉపసంహరణకు అనుమతిస్తూ గురువారం న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది.

### వయోధిక పాత్రికేయ సంఘం నూతన కార్యదర్శిగా...

# ఎన్.శ్రీనివాస రెడ్డి 'ఏకగ్రీవ' ఎన్నిక

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** వయోధిక పాత్రికేయ సంఘం నూతన కార్యదర్శిగా ఎన్.శ్రీనివాస రెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో సంఘం అధ్యక్షులు దాసు కేశవరావు అధ్యక్షతన జరిగిన వయోధిక పాత్రికేయ సంఘం కార్యవర్గ సమావేశంలో ఎన్.శ్రీనివాసరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొలుత కార్యవర్గ సమావేశంలో కార్యదర్శి కొండా లక్ష్మణ రావు మాట్లాడుతూ తాను కార్యదర్శి పదవి నుంచి స్వచ్ఛందంగా తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో కార్యదర్శి కొండా లక్ష్మణ రావు స్థానంలో నూతన కార్యదర్శిగా ఎన్.శ్రీనివాస్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వయోధిక పాత్రికేయ సంఘం 20ఏళ్ల క్రితం ఏర్పడ్డ నాటి నుంచి ఈ స్థాయికి ఎదగడంలో వ్యవస్థాపక అధ్యక్షులు వరదాచారితో కలిసి నిర్విరామంగా, అలుపెరుగని కృషి చేసిన లక్ష్మణరావు శ్రమను ప్రశంసిస్తూ సమావేశం తీర్మానించింది. సంఘం ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆయన తన సొంత ఖర్చుతో కార్యక్రమాలను నిజాయితీతో, నిబద్ధతతో నిర్వహించడం తాను కళ్లారా చూసానని, ఏ సంస్థ పురోగతి చెందాలన్నా కొండా లక్ష్మణరావు వంటి కష్టజీవుల అవసరం ఎంతైనా ఉంటుందని పలువురు వక్తలు అభినందించారు.

అయితే తాను వయోభారంతో సెలవు తీసుకుంటున్నానని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేదని లక్ష్మణరావు ప్రకటించి తప్పుకున్నారు. ముున్ముందు సంఘం నిర్వహించే అన్ని కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించేందుకు వీలుగా సంఘం గౌరవ సలహాదారుగా ఉండాలని సమావేశం లక్ష్మణరావును అభ్యర్థించింది. అనంతరం సంఘ సభ్యులు లక్ష్మణరావుకు కృతజ్ఞతలు, నూతన కార్యదర్శి ఎన్.శ్రీనివాస రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## విద్యాసంస్థల వాహనాలపై ప్రత్యేక ఫిట్‌నెస్ తనిఖీలు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: రవాణా శాఖ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాసంస్థలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నది. విద్యార్థులను రవాణా చేసే అన్ని విద్యాసంస్థల బస్సులు, ఇతర వాహనాలు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని రవాణా శాఖ స్పష్టం చేసింది. ఫిట్‌నెస్ లేని వాహనాలు, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకొని (ఓవర్ లోడింగ్) నడుపుతున్న వాహనాలు, భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోబడతాయని ఒక ప్రటకనలో తెలిపారు. వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర వాటిని ప్రత్యేక తనిఖీలలో పరిశీలిస్తారని వెల్లడించారు. ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న వాహనాలు లేదా ఓవర్ లోడ్ చేస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. మోటార్ వాహన చట్టం ప్రకారం వాహన యజమానులు, డ్రైవర్లు, సంబంధిత విద్యాసంస్థల యాజమాన్యాలపై కేసులు నమోదు చేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు తమ వాహనాలను క్రమం తప్పకుండా ఫిట్‌నెస్ పరీక్షలకు హాజరుపరచి, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రవాణా శాఖ సూచించింది.

## నూతన రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్టు తప్పుడు ప్రచారం

బండి సంజయ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తాను నూతన రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్టు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి బండిసంజయ్ మండిపడ్డారు. ఆయన బుధవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా బిజెపి ఎంఎల్‌ఎ రాకేశ్ రెడ్డి, ఎంఎల్‌సి అంజిరెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ మనోహర్ రెడ్డి, ఎన్.వి. సుభాష్ తదితరులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ తన శవంపైన కూడా కాషాయ జెండానే కప్పాలని పార్టీని అడుగుతానని, అదే తన చివరి కోరిక అని అన్నారు. తనను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కెసిఆర్, కెటిఆర్ నిర్ణయించుకున్నారేమో అని ఎద్దేవా చేశారు. పదేళ్ల కెసిఆర్ అధికారాన్ని కొల్లగొట్టామని, బిఆర్ఎస్ గడీల పాలనను బద్దలు కొట్టినందుకు కోపంతోనే తనను అరెస్ట్ చేయించాలని వారు చూస్తున్నారేమో అని బండి సంజయ్ అన్నారు. ఒక తండ్రిగా తానే తన కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించానని తెలిపారు. తన పట్ల కెసిఆర్ కొడుకు సోషల్ మీడియా ద్వారా ఫేక్ వీడియోలతో విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

# మళ్ళీ దాడి చేస్తే యుద్ధం ఎల్లలు దాటుతుంది

అమెరికా,ఇజ్రాయెల్‌కు ఐఆర్‌జిసి హెచ్చరిక

మధ్యవర్తి ద్వారా తెరవెనుక కొనసాగుతున్న చర్చలు



**టెహ్రాన్:** మళ్ళీ దాడులు ప్రారంభిస్తే ఈసారి యుద్ధం పశ్చిమాసియా సరిహద్దులు దాటి ఇతర ప్రాంతాలకు విస్తరిస్తుందని ఐఆర్‌జిసి (ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్) అమెరికా,ఇజ్రాయెల్ దేశాలకు కొత్త హెచ్చరిక చేసింది. మా విధ్వంసకరమైన దాడులు మిమ్మల్ని అణచివేస్తాయని పేర్కొంది. ఇరాన్‌పై మళ్ళీ అమెరికా దాడి చేయాల్సిన అవసరం ఉందని ట్రంప్ మంగళవారం పొద్దుపోయిన తర్వాత ప్రకటించారు. దీనిపై ఐఆర్‌జిసి తీవ్రంగా స్పందించింది. గల్ఫ్‌దేశాల విజ్ఞప్తి మేరకు మంగళవారం ప్రారంభించాల్సిన దాడులను ఒక్క గంట వ్యవధిలో నిలిపివేశామని ట్రంప్ చెప్పారు. ఆ తర్వాత ఒక సానుకూల పరిణామం సంభవించిందని కూడా మీడియాకు వైట్‌హౌస్‌లో చెప్పారు. అణ్వాయుధాన్ని, అణు కార్యక్రమాన్ని వదులుకుంటున్నట్లు ఇరాన్ లిఖితపూర్వకంగా తమకు తెలియజేయాలని, ఈ దిశగా తెరవెనుక జరుగుతున్న చర్చల్లో ఒక ఒప్పందం కుదరకపోతే రెండు మూడు రోజుల్లో, లేదా వచ్చేవారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులను పునరుద్ధరిస్తామని హెచ్చరించారు. తెరవెనుక చర్చలు జరుగుతున్నందు వల్ల ఆశాభావంతో ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఈ హెచ్చరికకు ప్రతిగా ఐఆర్‌జిసి బలమైన ప్రతిహెచ్చరిక చేసింది. తమ వద్ద ఉన్న ఆయుధాలలో చాలా శక్తిమంతమైన ఆయుధాలను ఇప్పటివరకూ ఇంకా ఉపయోగించలేదని ఇరాన్ ఇంతకుముందే ప్రకటించింది. ఈ పరిస్థితుల మధ్య చైనాలో పుతిన్ పర్యటన సందర్భంగా జీ జిన్‌పింగ్ కూడా ఒక ప్రకటన చేస్తూ పశ్చిమాసియాలో శత్రుత్వాలను,ఘర్షణలను తక్షణం ముగించాలని పిలుపు ఇచ్చారు. మమ్మల్ని ఓడించడం సాధ్యం కాదని ఇరాన్ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహ్మద్ అకమీనియా అమెరికా,ఇజ్రాయెల్ దేశాలకు హెచ్చరిక చేశారు. ఈ పరస్పర హెచ్చరికలమధ్య మధ్యవర్తి పాకిస్థాన్ ద్వారా చర్చలు కొనసాగుతున్నాయని ఇరాన్ విదేశీమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి చెప్పినట్లు అల్‌జజీరా బుధవారం రాత్రి ప్రకటించింది.



## మహమ్మద్ అన్సారీకి ఎమ్మెల్సీ కోదండరామ్ సంతాపం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మహమ్మద్ అన్సారీ అకాల మరణం పట్ల టిజెఎస్ అధ్యక్షులు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అన్సారీ మృతదేహంపైన కోదండరామ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల హక్కుల కోసం ప్రొఫెసర్ అన్సారీ నిరంతరం కృషి చేశారని, ఆయన మరణం మైనార్టీ హక్కుల ఉద్యమానికి, ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. యువ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలీం పాషా కూడా ప్రొఫెసర్ అన్సారీకి నివాళ్లు అర్పించారు.



## 'ఉపాధి హామీ ' పనులు వేగవంతం చేయండి : దానకిషోర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రానున్న జూలై 1వ తేదీ నుంచి 'విబిజి రామ్‌జీ' పథకం అమలులోనికి రానుందని, అప్పటి వరకు ఉపాధి హామీ పథకం (నరేగా ) కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి ఆయన బుధవారం సర్ప్ సిఇఒ దివ్యతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వే పురోగతిని సమీక్షించారు. ప్రస్తుతం రోజుకు 15 లక్షల మంది కార్మికులు నరేగా పనుల్లో పాల్గొంటున్నారని, వెంటనే ఆ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 5.30 గంటలకే పనులను ప్రారంభించి, ప్రధాన పనులను ఉదయం 10.30 గంటలలోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 40 రోజుల పాటు ఎంపిడిఒలు పూర్తిగా నరేగా పనులపైనే దృష్టి సారించి పనులను వేగవంతంగా అమలు చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, మహిళా సంఘాల భవనాలు వంటి నిర్మాణాలను నరేగా కింద ప్రణాళిక చేయాలన్నారు.

### పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో...

# భారత్ తప్పనిసరిగా అప్రమత్తం

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు

ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కోవడానికైనా దేశం సిద్ధంగా ఉండాలని పిలుపు



**రాంచీ :** పశ్చిమాసియాలో తీవ్రతరమవుతోన్న సంక్షోభం వల్ల తలెత్తే ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కోవడానికి దేశం సిద్ధంగా ఉండాలని, అయితే ప్రస్తుత పరిస్థితి భారతదేశానికి ఏమాత్రం ఆందోళనకరంగా లేదని బుధవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజవరపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. రాంచీలో ఆయన తన తొలి పర్యటన సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు, దేశంపై సంక్షోభాల ప్రభావాన్ని తగ్గించడానికి పౌర విమానయానంతో సహా ప్రతీ రంగం ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. 'ప్రస్తుతానికి పరిస్థితి ఆందోళనకరంగా లేదు. కానీ మనం అప్రమత్తంగా ఉండాలి. పౌర విమానయానంతో సహా ప్రతీ రంగం ప్రభావాన్ని అంచనావేసి స్వల్పకాలిక, దీర్ఘకాలిక, మధ్యకాలిక వ్యూహాలను సిద్ధం చేసుకోవాలి' అని రామ్మోహన్ నాయుడు విలేకరులకు వెల్లడించారు. ప్రపంచ అనిశ్చితి నేపథ్యంలో పెరుగుతున్న ప్రయాణ ఖర్చులపై ఆందోళనల గురించి మాట్లాడుతూ దేశీయ ప్రయాణికులపై ఎలాంటి భారం పడకుండా కాపాడేందుకు కేంద్రం ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని చెప్పారు. ఛార్జీలను స్థిరీకరించడానికి, విమానయాన రంగానికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం విమానాశ్రయాలలో ల్యాండింగ్, పార్కింగ్ ఛార్జీలతో పాటు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ధరలను తగ్గించిందని మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలియజేశారు. గత వారం ఢిల్లీ ప్రభుత్వం ఏవియేషన్ టర్బైన్ ఇంధనంపై విలువ ఆధారిత పన్నును 25శాతం నుంచి 7శాతానికి తగ్గించింది. దేశీయ మార్గాలలో ప్రతీ రోజూ దాదాపు 5లక్షల మంది ప్రయాణిస్తున్నారని, విమాన ఛార్జీలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, డిమాండ్ పెరిగితే కనెక్టివిటీని పెంచి మరిన్ని విమానాలను మోహరిస్తామని నాయుడు చెప్పారు. రాంచీ విమానాశ్రయంలో ప్రయాణికులకు అనుకూలమైన పలు కార్యక్రమాలను మంత్రి ఆవిష్కరించారు. పౌర విమాన శాఖ సవరించిన ప్రాంతీయ కనెక్టివిటీ పథకం ఉడాన్–2 దాదాపు 29,000 కోట్లతో త్వరలోనే ప్రారంభించబడుతుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. సవరించిన పథకంలో భాగంగా రాబోయే 10సంవత్సరాలలో భారతదేశంలో 100 కొత్త ఎయిర్‌పోర్టులు, 200 హెలిప్యాడ్‌లు ఏర్పాటు కానున్నాయని మంత్రి చెప్పారు. విమాన ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని విమానాశ్రయాలలో అందరికీ సరసమైన ధరలకు ఆహార పదార్థాలను అందించడానికి ఉడాన్ యాత్రి కేఫ్‌లను ప్రారంభించనున్నట్లు వివరించారు. ప్రయాణాన్ని మరింత సులభతరం, సౌకర్యవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నొక్కిచెప్పారు. భారత ప్రభుత్వ బడ్జెట్ మద్దతుతో 10సంవత్సరాల కాలానికి ప్రాంతీయ అనుసంధాన పథకం ఉడాన్‌ను ప్రారంభించి, అమలు చేయడానికి కేంద్ర మంత్రివర్గం మార్చి 25న ఆమోదం తెలిపింది. గతేడాది అహ్మదాబాద్‌లో జరిగిన విమానప్రమాదంపై కొనసాగుతున్న దర్యాప్తు గురించి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ ఈ విచారణ తుది దశలోఉందని, 'దీనిని నిష్పక్షపాతంగా, పారదర్శకంగా,జవాబుదారీ'గా నిర్వహిస్తున్నారని చెప్పారు.



కేరళ ముఖ్యమంత్రి వి.డి.సతీశన్‌ను తిరువనంతపురంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్



## కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** పారిశ్రామికవాడలో పనిచేస్తున్న కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇన్నారెడ్డి, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ తెలంగాణ కోఆర్డినేటర్ డైనోటెక్ ఇండస్ట్రీస్ ఎండి, చర్లపల్లి ఐలా మాజీ చైర్మన్ కట్టంగూర్ హరీష్‌రెడ్డి అన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని డైనాటెక్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గోల్డెన్ జూబ్లీ, నీలిమ వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. వారికి ఉచిత వైద్య పరీక్షలు, ఇసిజి, సిబిబి వంటి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈకార్యక్రమంలో గోల్డెన్ జూబ్లీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాం

### అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కమఠం శిరీషా కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** పేద ప్రజల కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమఠం శిరీషా కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం అలియాబాద్ మున్సిపాలిటిలోని 7, 8వ వార్డుల్లో మూడు ఇందిరమ్మ ఇండ్లకు కమిషనర్ వెంకట్‌రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి త్వరితగతిన ప్రజలకు అందజేస్తామని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తామని అన్నారు. ప్రభుత్వ నిబంధలనలకు అనుగుణంగా నిర్మాణ పనులు చేపట్టి ఇందిరమ్మ ఇంటి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మించి డ్రైనేజ్ ఏర్పాటు చేస్తాం

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అంగన్వాడి కేంద్రాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. బుధవారం శామీర్పేట మండలంలోని మూడవ అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మూడో అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ అలాగే డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, ఆర్ అండ్ బి ఏఈ దినేష్ రెడ్డి, అంగన్వాడి టీచర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/వికారాబాద్ :** మున్సిపల్‌లోని అలంపల్లికి చెందిన దాకి నారాయణ (33) ఇంట్లో ఎవ్వరులేని సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని మృతి చెందాడు. మేస్త్రీ పని ముగించుకుని ఇంటికి వచ్చిన తండ్రి,తల్లి,భార్య,వెళ్లిచూడగా ఫ్యానుకు ఉరేసుకుని చనిపోయినట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రఘుకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరికీ లేని బాధ మనకు రాదు చిన్న చిన్న సమస్యలు ఉంటే కుటుంబ సభ్యులతో చర్చించి వాటికి పరిష్కారం తెలుసుకోవాలి. అంతేగని ఎవరు కూడా ఇలా ఆత్మహత్య చేసుకోవద్దు అని కోరారు. అధిక వడ్డీకోసం బలవంత పెట్టి ఆత్మహత్య చేసుకునేలా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో మరో పోక్సో కేసు

### ఎవరికైనా చెబితే ప్రాణం తీస్తానంటూ బెదిరింపు

**ప్రజాపక్షం/దుండిగల్ :** మైనర్ బాలికలపై రోజురోజుకు, హత్యలు, మానభంగాలు అధికమవుతున్నాయి. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పోక్సో కేసు ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం అయ్యింది. బండి భగీరథ కేసు మరువక ముందే దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో మరో ఫోక్సో కేసు సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రెండు రోజుల క్రితం బాధిత బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి విచారణ ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుండిగల్ గ్రామానికి చెందిన దార శివకుమార్ (20)కు 2025 సెప్టెంబర్ నెలలో డబుల్ బెడ్ రూమ్ దగ్గర టెంట్ హౌస్‌లో పనిచేస్తున్నప్పుడు అటుగా వెళుతున్న మైనర్ బాలికపై కన్ను పడింది. అదునుగా భావించిన అతను మైనర్ బాలికను ఫాలో అయ్యాడు. దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ లో ఆమె వివరాలు తెలుసుకున్న దార శివ కుమార్ అదునుకోసం వేచిచూశాడు. మూడు రోజుల అనంతరం బాలిక తల్లిదండ్రులు ఇంట్లోలేని విషయాన్ని గ్రహించిన నిందితుడు బాలిక ఇంట్లోకి చొరబడి బాలికపై రేప్ అటెంప్ట్ చేసినట్లు పోలీస్ విచారణలో తేలింది. ఎవరికైనా చెపితే చంపేస్తానంటూ బెదిరించడంతో బాధిత బాలిక ఎవరికీ చెప్పలేదు. అదే నెలలో మరోసారి అతని స్నేహితుడు దుండిగల్ కు చెందిన నిజాంపేట్ రాము (30) తో కలిసి ఇద్దరు మరోసారి బలవంతంగా రేప్ అటెంప్ట్ చేశారు. నిత్యం చిత్రహింసలకు గురిచేస్తుండడంతో బాధిత బాలిక తల్లిదండ్రులకు ఐదురోజుల క్రితం జరిగిన విషయం చెప్పింది. ఆందోళనకు గురైన బాలిక తల్లిదండ్రులు ఈ నెల 17న దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు, ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఈ నెల 20న ఉదయం 7.30 గంటలకు నిందితులను అరెస్ట్ చేసిన వారిపై సెక్షన్ 64(2),(ఎం),351(2), రెడ్‌విత్ 2(5),బి ఎన్ ఎస్ అండ్ 5(1), రెడ్ విత్ 6 ఫోక్సో యాక్ట్ 2012 ప్రకారం నిందితులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## స్థలాలు కేటాయింపుతో పాటు పొజిషన్ ఇవ్వాలి

### ఆర్ కృష్ణయ్య విజ్ఞప్తి



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** నగరానికి వలస వచ్చి ఏళ్ల తరబడి నివాసాలుంటున్న పేద ప్రజలకు ఓ వైపు ఇళ్ల స్థలాలు కేటాయించటంలో విఫలమవుతున్న ప్రభుత్వం గుడిసెలు వేసుకొని ఉంటున్న వారి ఇళ్లను కూల్చటం, ఆ స్థలాలను వేలం ద్వారా మరొకరికి కేటాయించటాన్ని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తీవ్రంగా ఆక్షేపించారు. ఘట్‌కేసర్ మండలం కాచువన సింగరంలో పట్టాలిచ్చిన 1500 మంది స్థలాలు కేటాయించటంతో పాటు పోజిషన్ ఇవ్వాలని, ప్రభుత్వ స్థలాలు వేలం వేయరాదన్న డిమాండ్లతో పెద్ద సంఖ్యలో బుధవారం కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఉప్పల్ మండలంలోని జైపూర్ కాలనీ, నాగోల్ వద్ద వత్తులగూడ గ్రామంలో పేద ప్రజలు, అసంఘిటిత కార్మికులు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న తరుణంలో వారందరికి పట్టాలివ్వాలన్న విజ్ఞప్తుల మేరకు అప్పటి రంగారెడ్డి కలెక్టర్ ప్రభుత్వ సర్వే నంబరు 66లో అర్హులైన 1500 మందికి పట్టాలు కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద ప్రజల్లో వెలుగులు నిండుతాయని, ఇళ్ల స్థలాలు వస్తాయని ఆశిస్తున్న తరుణంలో ఆ స్థలాలను మరొకరికి కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి విద్యార్థి సంఘం కన్వీనర్ మోదిరాందేవ్, భీంరాజ్, ఖాకీ రవి, అనంతయ్య, అజయ్, రాజేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ కట్టడాలుగా కీసరగుట్ట ఆలయానికి గుర్తింపు



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** రాష్ట్రంలో అతి పురాతన చరిత్ర కలిగిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని టూరిజం శాఖ చారిత్రాత్మక కట్టడాల్లో ఒకటిగా గుర్తించింది. ఈ ఆలయం వద్ద హెరిటేజ్ వాక్ నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో బుధవారం జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా యువజన మరియు క్రీడ లు, పర్యాటక అధికారి విజయకుమారి, ఎల్డీఎం శివప్రసాద్, జిల్లా ఉపాధి శాఖాధికారి రాధిక, ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్ శర్మ తదితరులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, ఎంపిఒలు, ప్రజా ప్రతినిధులు కల్సి హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇకపై ఆలయ కార్యక్రమాలను మరింత వన్నెతెచ్చేలా నిర్వహిస్తామని, ప్రభుత్వం, దాతల సహకారంతో నిధులు సేకరించి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం





**ప్రజాపక్షం/నవాబుపేట్:** నవాబుపేట మండల పరిధిలోని గంగ్యాడ గ్రామం లో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డాక్టర్ వాణిశ్రీ, పద్మజ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తక్కువ యూరి యా వాడకం, సాగు ఖర్చును తగ్గించడం అవసరం మేరకు రసాయనల ఎరువులను వాడకం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులకు పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల వినియోగం, విత్తనాల ఎంపిక, కీటక నివారణ చర్యలపై వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రైతు లు నకిలీ విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే వ్యవసాయ భూముల్లో నేల పరీక్షలు చేయించుకొని, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని తెలిపారు. వేసవి కాలంలో పంటలకు తగిన నీటి నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పంటల సాగులో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి జ్యోతి, ఏఈఓ వెంకటేష్, ఫార్మ్ ఫీల్డ్ అసిస్టెంట్ శివ, రైతులు పాల్గొన్నారు.

## ఇఎస్ఐ డిస్పెన్సరీలలో ఔట్ సోర్సింగ్‌కు జూన్ 10వరకు టెండర్ల గడువు

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఈఎస్ఐ డిస్పెన్సరీలలో ఔట్ సోర్సింగ్ సేవల కోసం జారీ చేసిన టెండర్ల ధరఖాస్తుల స్వీకరణ తుది గడువును జూన్ 10 వరకు పొడిగించారు. జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి ఔట్ సోర్సింగ్ కమిటీ చైర్మన్ ఆదేశాల మేరకు ఈ నెల 18తో ముగిసిన గడువును పొడిగించా రు. టెండర్లను తెరవడానికి సంబంధించిన తేదీని ధరఖాస్తుల విక్రయం పూర్తయిన అనంతరం ప్రకటిస్తామన్నా రు. ఈ టెండర్ ప్రక్రియలో గతంలో ఎంప్యానెల్ చేసిన ఏజెన్సీలతో పాటు అర్హత కలిగిన అన్ని ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు పాల్గొనవచ్చని, టెండర్ ధరఖాస్తు ఫారం కోసం రూ.2 వేల విలువైన డి.డి జిల్లా కలెక్టర్/చైర్మన్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పేరిట తీసుకొని సమర్పించాల్సి ఉంటుంది. అలాగే ఎంపికైన ఏజెన్సీలు సెక్యూరిటీ డిపాజిట్/ఈఎండి కింద రూ.5 లక్షలు జిల్లా కలెక్టర్/చైర్మన్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పేరిట డిపాజిట్ చేయాల్సి ఉంటుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాధిక తెలిపారు.

### కమీషన్ల సర్పంచ్..?

## అభివృద్ధి పనుల పేరుతో అక్రమ ఎర్రమట్టి దందా...!!



**ప్రజాపక్షం/నవాబుపేట్ :** అభివృద్ధి పనులు అడ్డుపెట్టుకొని మండలంలోని చిట్టిగిద్ద గ్రామ సమీపం నుండి స్థానిక సర్పంచ్ ఎర్రమట్టి అక్రమ దందా సాగిస్తున్నాడు. గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నానని గ్రామ ప్రజలను మభ్యపెడుతూ ట్రాక్టర్, టిప్పర్ యజమానుల తో కుమ్మక్కై ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నా డు. ఒక్కో ట్రాక్టర్‌కు సుమారు రూ.3 వేలు, టిప్పర్‌కు రూ.6వేల వరకు ట్రాక్టర్, టిప్పర్ యజమానులతో మాట్లాడి దానిలో కూడ కమిషన్ సర్పంచ్ శ్రీధర్ రావు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరైనా అధికారి సమాచారం తెలుసుకొని విచారణకు రాగ గ్రామంలో రోడ్లు వేస్తున్నామని, పలు అభివృద్ధి పనులకు మట్టిని వాడుకుంటున్నామని సర్పంచ్ శ్రీధర్ రావు చెప్పుకొస్తున్నారు. కనీసం మండల సంబంధిత అధికారులు సమాచారం లేకుండా ఎర్రమట్టి అక్రమ రవాణా చేస్తున్నా కూడా ఆ సర్పంచ్ పై ఏ అధికారి చర్యలు తీసుకోవడం లేదంటే ఆయన వెనుక రాజకీయ అండదండలు ఉన్నాయనే వినికిడి వినిపిస్తుంది.

**ఆ సర్పంచ్‌కి ఎర్రమట్టితో దందాకు సంబంధం ఉందా..?**

చిట్టిగిద్ద సర్పంచ్‌కి ఎర్రమట్టి దందాకు సంబంధం ఉందా..? ఒకవేళ సంబంధం లేకపోతే తరలిస్తున్న చోట ఆ సర్పంచ్ ఎందుకు ఉన్నట్లు..? మట్టి దందాను ఆ సర్పంచ్ ఆపడానికి వస్తే సంబంధిత అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదు..?ఎర్రమట్టిలో సర్పం చ్ శ్రీధర్ రావుకు పర్సంటేజ్ వస్తున్నందుకే ఎర్రమట్టి సహకరిస్తున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తే తాను చేసే దందా బయటపడుతుందని చెప్పకుండా గుట్టు చప్పుడుగా ఎర్రమట్టి దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. అవును ఎర్రమట్టి పట్టా తరలించాను. ఆ భూమి పట్టాదారును అడిగిన అధికారుల పర్మిషన్ మాకెందుకని చిట్టిగిద్ద సర్పంచ్ తెలపడం విమర్శలకు తావిస్తుంది. అధికారులకు కూడా చెప్పిన అని ఆయన చెప్పారు. అంటే ఈ మట్టి దందాలో అధికారులకు కూడా పర్సంటేజీలు వెళ్తున్నాయనే సందేహాలు వెల్లువెత్తుతున్నాయి.



## తోటి మిత్రుడికి క్లాస్ మేట్స్ చేయూత

### వైద్య ఖర్చులకు రూ.51వేలు అందజేత

**ప్రజాపక్షం/నవాబ్‌పేట్ :** ఎల్లకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థుల్లో రాజశేఖర్ అనే వ్యక్తికి ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగింది. ఆ సమాచారం అందిన వెంటనే తోటి క్లాస్ మేట్స్ అంత కలిసి 51,000 రూపాయలు రాజశేఖర్‌కు అందజేశారు. ఆ నిధులను వైద్య ఖర్చులకు వినియోగించుకోవాలని, తాము అండగా ఉంటామని ఆయనకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నవీన్, రాజేందర్, రవీందర్, రాఘవేంద్రర్, నర్సిములు, తదితరులు ఉన్నారు.

## రూ.10లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు





**ప్రజాపక్షం/నవాబుపేట్:** నవాబుపేట మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ ఆర్‌ఈజీఎస్) నిధుల ద్వారా రూ.10లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ కౌకుంట్ల అరుణ బంధయ్య గౌడ్ బుధవారం ప్రారంభించారు. గ్రామంలోని ప్రేమ్ నగర్ కాలనీలో ప్రధాన వీధుల్లో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యలను పరిష్కరించేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడనున్నాయని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ బంధయ్య గౌడ్ మాట్లాడుతూ..గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలను ప్రాధాన్యతగా చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్లు బురదమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్ల వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులను సక్రమంగా వినియోగిస్తూ గ్రామ ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. చేపట్టిన సిసి రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సర్పంచ్ అరుణ బంధయ్య గౌడ్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కౌకుంట్ల బంధయ్య గౌడ్, ఉప సర్పంచ్ బేగరి సంజీవ్ రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వార్డుసభ్యులు, స్థానిక నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నా రు.



## సిఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** సిఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని అవసరమైన పేద ప్రజలు వినియోగించుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నియోజకవర్గంలో డివిజన్ల వారీగా సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను అందచేసారు. మచ్చబొల్లారం డివిజన్‌కు చెందిన సీతాలక్ష్మి కి రూ.9500, ఆల్వాల్ డివిజన్‌కు చెందిన నీహారికకు రూ. 31500, గోవిందరాజ్‌కు రూ.60 వేలు, శ్రీలక్ష్మి కి రూ.50 వేలు, వెంకటాపూర్ డివిజన్‌కు చెందిన ప్రేం అగర్వాల్‌కు రూ.42500, నరసింహకు రూ.40500, గౌతంబాబుకు రూ.60 వేలు, జ్యోతి వెంకటేష్‌కు రూ.19 వేలు, ఫణీంద్రచారికి రూ.48 వేలు, నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన శశికుమార్‌కు రూ.29900, విజయ్‌భాస్కరరెడ్డికి రూ.23 వేలు, విశాలాక్షికి రూ.60 వేలు, ప్రమీలకు రూ. 60 వేలు, షకీరాబికి రూ.27500, శిరీషకు రూ.31 వేలు, బాలగోవింద్‌కు రూ.60 వేలు అందించారు.

## వివక్షతలు లేకుండా ఆలయ ప్రతిష్ట పెంచాలి

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** ఎలాంటి వివక్ష తలకు తావివ్వకుండా ఆలయ ప్రతిష్టను పెంచేందుకు ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో ముందుకు వెళ్లాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టి కమిషనన్ సభ్యులు బిట్ట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విచారణ కమిటీ తీర్మానించింది. ఇటీవల ఆద్రాస్‌పల్లి గ్రామంలో జరిగిన శ్రీరామనవమి కళ్యాణ కార్యక్రమంలో కొందరు దళితులకు అవమానం జరిగిందన్న ఫిర్యాదు మేరకు బుధవారం ఆలయంలో విచారణ నిర్వహించారు.

ఇరువర్గాల పెద్దలు, ధనరాజ్‌నాయక్, పాకాల ఆశోక్, రాంమోహన్, మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ నాగేశ్వరచారి, ఎసిపి జవహర్‌నగర్, శామీర్‌పేట తహసీల్దార్ తదితరులు హాజరయ్యారు.

## సరైన పత్రాలు లేని వాహనాలు స్వాధీనం

### తాండూరు డిఎస్‌పి నర్సింగ్ యాదయ్య

**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరు మున్సిపల్ పరిధి హైదరాబాద్ రోడ్డు మార్గంలోని ఇందిరమ్మ కాలనీ పోలీసులు ముట్టడించారు. జిల్లా ఎస్‌పి స్నేహా మేహ్రా ఆదేశాల మేరకు ఇందిరమ్మ కాలనీని బుధవారం తెల్లవారు జామున తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య ఆధ్వర్యంలో పోలీసులు ముట్టడించి కార్డన్ సర్చ్ చేపట్టారు. కాలనీ చుట్టుముట్టిన పోలీసులు ఎవ్వరు బయటకు వెళ్ళకుండా తెల్లవారు జామున ప్రతి ఇంటిని క్షుణంగా తనిఖీ చేపట్టారు. పోలీసులు కాలనీలోని ఇంటింటికి తిరిగి వివరాలను సేకరించడంతో పాటు ఇంట్లో ఉంటున్న వారి ఆధార్ కార్డులను పరిశీలించారు. వారి వద్ద ఉన్న వాహనాలకు సంబంధించిన పత్రాలను సైతం పరిశీలించారు. తాండూరు డిఎస్పీ స్వయంగా పోలీసులు చేపట్టిన కార్డన్ సర్చ్‌లో పాల్గొని పరిశీలించారు. ఈ కార్డన్ సర్చ్‌లో సరైన పత్రాలు లేని 6ఆటోలు, 30ద్విచక్ర వాహనాలను సైతం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డిఎస్పీ నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ ప్రజల భద్రత కోసమే కార్డన్ సర్చ్ చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలందరు శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. ఇందిరమ్మ కాలలోని కొత్తవారు ఎవ్వరైన అనుమానస్పదంగా కన్పిస్తే పోలీసులు సమాచారం అందించాలని సూచించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీజ్ చేసిన వాహనాలకు సంబంధించిన సరైపత్రాలు చూపించి తమ వాహనాలను తీసుకువెళ్ళాలని అన్నారు. ఈ కార్డన్ సర్చ్‌లో తాండూరు టౌన్, రూరల్ సిఐలు పరమేశ్వర్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, స్థానిక కౌన్సిలర్ జావిద్, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.



## దుండిగల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్‌లో డబ్బులు ఇస్తేనే ఫైళ్ళకు సంతకాలు

### అవినీతి అధికారులతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి







**ప్రజాపక్షం/దుండిగల్:** దుండిగల్ సర్కిల్లో అవినీతి రాజ్యమేలుతుంది డబ్బులు ఇస్తేనే ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇస్తున్నారు ఇవ్వకపోతే ఏదో ఒక సాగు చెప్తూ రిజెక్ట్ చేస్తున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు గండి మైసమ్మ మసీద్ ఎదురుగ ఉన్న కె.తారమ్ చౌదరి, జ్యోతి చౌదరిలు ఇంటి నిర్మాణంకోసం ప్లానర్ వీర రెడ్డి ద్వారా ఇంటి నిర్మాణానికి బిల్డ్ నౌలో అనుమతులు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఫైల్స్‌ను పరిశీలించిన టిపిఎస్ ముకేశ్ సింగ్ ఇది కన్సర్వేషన్ జోన్, కామర్షియల్ జోన్ అంటూ సాకులు చెపి రెండు ఫైల్స్‌ను రిజెక్ట్ చేశారు. ఆ తరువాత సదరు ఇంటి యజమానులు దాదాపు 5లక్షలు రూపాయలు అయ్యగారికి సమర్పించగానే మళ్ళీ అప్లై చేయండిఅంటూ సెలవిచ్చాడు. దీంతో అనుమతులు రాకముందే పనులు ఊపు అందుకోవటం విశేషం. ఇది దుండిగల్ సర్కిల్‌లో టౌన్ ప్లానిం గ్ అధికారుల పరిస్థితి. ఇటీవల ఎసిబి దాడులు జరిగిన ఇక్కడ అవినీతి పరిస్థితి ఏ మాత్రం మారడంలేదు. ఉన్నతాధికారులు అవినీతి అధికారులపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రీల్

‘ రామ్ చరణ్ హీరోగా నటించిన తాజా పాన్ ఇండియా చిత్రం ‘పెద్ది’. ట్రైలర్ విడుదలైన తర్వాత సినిమాపై అంచనాలు బాగా పెరిగాయి. దేశవ్యాప్తంగా ట్రైలర్‌కు వస్తున్న అద్భుతమైన స్పందనకు తోడు ఇప్పుడు ప్రముఖ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి ప్రశంసలు కురిపించడం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. ’

## ‘రమణి కళ్యాణం’ పక్కా ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ : నటుడు ఆలీ



ఈ మధ్యకాలంలో ప్రేక్షకులు భారీ యాక్షన్, హంగామా కంటే మనసుకు దగ్గరయ్యే కథలకే ఎక్కువగా కనెక్ట్ అవుతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీతో కలిసి చూసేలా ఉండే క్లీన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్స్ కోసం ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అలాంటి సమయంలో ‘రమణి కళ్యాణం’ మంచి ఫీల్‌గుడ్ సినిమాలా కనిపిస్తోంది అని అలీ అన్నారు. ఇప్పటికే టీజర్, టైటిల్ సాంగ్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా, ఇప్పుడు ట్రైలర్‌తో అంచనాలను మరింత పెంచేసింది. కోల్పోయిన ప్రతి వారి దగ్గర ఒక కథ ఉంటుంది అనే డైలాగ్‌తో మొదలయ్యే ట్రైలర్ మొదటి క్షణం నుంచే కథలోకి తీసుకెళ్లింది. సంజన ఆర్ జె, సింగర్. తనకి చూపులేదు.. మరోవైపు నడవలేని స్థితిలో ఉంటాడు రాజ్. ఈ రెండు పాత్రల మధ్య ప్రేమ కథని చాలా ఎంటర్‌టైనింగ్ అలాగే ఎమోషనల్ గా చెప్పారు డైరెక్టర్ విజయ్ ఆదిరెడ్డి. సూర్య వశిష్ట, దీప్శిక చంద్రన్ కెమిస్ట్రీ చాలా సహజంగా అనిపించింది. ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు, సంభాషణలు ట్రైలర్‌కు మంచి ఫీల్ తీసుకొచ్చాయి. ముఖ్యంగా సైలెంట్ ఎమోషన్స్ కూడా బాగా వర్కౌట్ అయ్యాయి. కోర్ట్ ఫేం రామ్ జగదీష్ రాసిన డైలాగ్స్ ట్రైలర్‌కు మరో బలం. కొన్ని మాటలు నేరుగా హార్ట్‌ను టచ్ చేసేలా ఉన్నాయి. విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కైట్స్ క్రియేటివ్స్ బ్యానర్‌ని నిర్మిస్తున్నారు. 22న విడుదల కానుంది.

## ‘హై లెస్సో’ హైదరాబాద్ షెడ్యూల్ పూర్తి

‘సుడిగాలి సుధీర్’గా పాపులరైన సుధీర్ ఆనంద్, టెలివిజన్, సినిమా రంగాలలో అలరిస్తున్నారు. ఆయన తాజా ప్రాజెక్ట్ ‘హై లెస్సో’తో ప్రసన్న కుమార్ కోట దర్శకుడిగా పరిచయం కాగా, వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. హీరోగా సుధీర్ ఆనంద్ నటిస్తున్న ఐదవ చిత్రం ఇది. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు శివాజీ విలన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా నుంచి విడుదల చేసిన కొత్త పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. పోస్టర్‌లో సుధీర్ ఎంతో రఫ్, ఇంటెన్స్ అవతార్‌లో కనిపించారు. గంటలు కట్టిన ఖడ్గాన్ని చేత పట్టుకుని, రక్తపు మరకలతో కనిపించే ఆ లుక్ పవర్ ఫుల్‌గా వుంది. ముఖం కొంతవరకు మాత్రమే కనిపించేలా డిజైన్ చేయడంతో క్యారెక్టర్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఆలయ వాతావరణం, కత్తులు పట్టుకున్న జాతర కళాకారుల వరుస పోస్టర్‌కు డివోషన్, వైలెన్స్ కలగలిసిన ఓ ప్రత్యేకమైన మూడ్‌ను తీసుకొచ్చింది. డివైన్ మిస్టిసిజం, యాక్షన్‌ను కలిపిన ఈ పోస్టర్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ కథలో స్ట్రాంగ్ ఎమోషన్స్ డ్రామా ఉండబోతున్నాయి. సుధీర్ ఆనంద్ ఇప్పటి వరకు చేసిన పాత్రలకు పూర్తి భిన్నంగా, పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 25 రోజుల పాటు కీలక షెడ్యూల్ పూర్తి చేశారు.



ఇందులో ప్రధాన టాకీ పార్ట్‌తో పాటు జాతర సీక్వెన్స్‌లు, ఒక పాటను చిత్రీకరించారు. త్వరలోనే ఏలూరులో 40 రోజుల భారీ షెడ్యూల్ ప్రారంభం కానుండగా దాంతో మొత్తం షూటింగ్ పూర్తికానుంది. ఈ చిత్రంలో నటాషా సింగ్, నక్షా సరన్ కథానాయికలుగా నటిస్తున్నారు. కన్నడ నటి అక్షర గౌడ కీలక పాత్రలో కనిపించనుండగా, మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బేవర దుహిత సారన్య ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ సౌత్‌లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

## తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్‌కు సునీల్ నారంగ్ రాజీనామా



తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష పదవికి ప్రముఖ సినీ నిర్మాత, పంపిణీ దారుడు సునీల్ నారంగ్ రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన సమర్పించిన రాజీనామా లేఖను ఛాంబర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ పరిశీలించి ఆమోదించింది. తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున విడుదల చేసిన అధికారిక లేఖలో, సునీల్ నారంగ్ సమర్పించిన రాజీనామా పత్రాన్ని పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, ఆయన నిర్ణయాన్ని గౌరవిస్తూ అధ్యక్ష పదవి నుంచి తక్షణమే విముక్తి కల్పించినట్లు వెల్లడించారు. తెలంగాణ పంపిణి దారులంతా సినిమా థియేటర్లలో పర్సంటేజ్ విధానం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో సునీల్ నారంగ్ తెలంగాణ పంపిణీదారులు మద్దతుగా నిలిచారు. అయితే పర్సంటేజ్ విధానాన్ని వ్యక్తిరేకించే సూర్యదేవర నాగవంశీ , మైత్రి రవి వంటి నిర్మాతలు కొందరు సునీల్ నారంగ్ ను టార్గెట్ చేసి మాట్లాడారు. దీంతో ఆయన తెలంగాణ స్టేట్ ఛాంబర్ లో అధ్యక్షుడిగా ఉన్న పదవికి రాజీనామా చేసినట్లు ఫిలిం నగర్ లో చర్చ జరుగుతోంది.

## చిరు 158 చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాశ్ కొల్లా



చిరంజీవి హీరోగా వాల్తేర్ వీరయ్య తర్వాత మరో మాస్ ఎంటర్‌టైనర్ కోసం సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ బాబీ కొల్లితో మరోసారి జతకడుతున్నారు. ఈ చిత్రాన్ని బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె.నారాయణ నిర్మిస్తున్నారు. చిరు158వ చిత్రం 21న అధికారికం ప్రారంభం కానుంది. సినిమాటోగ్రాఫర్ విజయ్ కార్తీక్ కన్నన్ ఈ చిత్రానికి డిఒపిగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా టీంలో చేరారు. చిరంజీవిని ఇప్పటివరకు ఎప్పుడూ చూడని అత్యంత ఫెరోషియస్ అవతార్‌లో ప్రజెంట్ చేయడానికి, భారీ స్థాయి సినిమాటిక్ వరల్డ్ తన విజన్, ఎక్స్‌పర్టైజ్‌తో అవినాష్ కొల్లా అద్భుతంగా ఆవిష్కరించనున్నారు. ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను మేకర్స్ త్వరలో ప్రకటించనున్నారు.

## త్వరలో జనార్ధన్ మహర్షి రవి శంకర్ కొత్త చిత్రం



పొలిటికల్ సెటైర్ చిత్రంగా రూపొందిన ‘రాజధాని ఫైల్స్’ చిత్రాన్ని నిర్మించిన ఈ సంస్థ, సామాజిక సమస్యలపై అవగాహన కల్పించే దిశగా మరో అడుగు వేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పర్యావరణ సంక్షోభాన్ని ప్రధానాంశంగా తీసుకుని తమ రెండో చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు రవి శంకర్ వెల్లడించారు. ప్రముఖ రచయిత, నటుడు, దర్శకుడు, నిర్మాత జనార్ధన్ మహర్షి ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం రవిశంకర్‌తో చేతులు కలిపారు. ఇదే సమయంలో ఈ చిత్రం ద్వారా రవిశంకర్ దర్శకుడిగా పరిచయం కానుండటం విశేషం.ఈ సందర్భంగా జనార్ధన్ మహర్షి మాట్లాడుతూ రవిశంకర్ కష్టపడి పని చేసే తీరు, కమిట్‌మెంట్, క్రియేటివిటీ, ఎప్పటికీ లొంగని తత్వం మాటల్లో చెప్పలేం. దశాబ్దం క్రితం ఆయనను కలిసినప్పుడే తెలుగు ప్రజల కోసం సమగ్ర వేదికను నిర్మించాలనే పట్టుదల నన్ను ఆశ్చర్యపరిచింది. ఇటీవల జరిగిన చర్చల్లో ఆయన ఆలోచనల లోతు నాకు మరింత అర్థమైంది. మొదట నేను నా కథతో ఆయనను సంప్రదించాను. కానీ ఆయన చెప్పిన విజన్ వెంటనే నన్ను ఆకట్టుకుంది అని అన్నారు. కంఠంనేని రవిశంకర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత తెలుగువన్‌కు ఎంతో ముఖ్యమైనది. మా రెండో చిత్రం కూడా అదే దిశగా ఉంటుంది. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేస్తామని చెబుతున్నాను. జనార్ధన్ మహర్షి మార్గదర్శకత్వంలో ఒక థ్రిల్లింగ్, ఎంగేజింగ్, అవసరమైన సినిమాటిక్ అనుభూతిని అందించాలనుకుంటున్నాను అన్నారు. ఈ చిత్రాన్ని కె. హిమబిందు సమర్పిస్తుండగా, వై.జితిన్ కుమార్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## ‘డోంట్ స్లీప్’లో సునీల్ థాపా ఫస్ట్ లుక్ రిలీజ్



‘చౌర్య పాఠం’లో ఆకట్టుకున్న ఇంద్ర రామ్ హీరోగా, మమ్ముట్టి నటించిన ‘స్ట్రీట్ లైట్స్’కి దర్శకత్వం వహించిన సినిమాటోగ్రాఫర్ షామ్‌దత్ దర్శకత్వంలో సైకలాజికల్ థ్రిల్లర్ ‘డోంట్ స్లీప్’ రూపొందుతోంది. వి.చూడామణి ఈ చిత్రాన్ని వి డ్రీమ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం 2గా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు సునీల్ థాపా ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఆయన పోషించిన టాంజిన్ పాత్ర పవర్‌ఫుల్‌గా, ప్రభావవంతంగా ఉండబోతోంది. తన ప్రత్యేకమైన స్క్రీన్ ప్రెజెన్స్, నటనతో సునీల్ థాపా ప్రేక్షకులను మెస్మరైజ్ చేయనున్నారు. ‘పుష్ప: ది రైజ్’ చిత్రానికి పనిచేసిన మోనికా రామకృష్ణ ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తున్నారు. గోకుల్ హర్షన్ సంగీతం అందించారు. స్టేట్ అవార్డు గ్రహీత అయిన మనోజ్ ఎడిటింగ్ చేశారు. గతంలో ఆర్ డీ ఎక్స్, దుల్కర్ సల్మాన్ నటించిన ఐయామ్ గేమ్ చిత్రాలకు పనిచేసిన సజీర్, లూనా కథను అందించారు.

## ‘టూరిజం ఆన్ వీల్స్’తో తెలంగాణ పర్యాటక వైభవానికి విస్తృత ప్రచారం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక సంపద, సాంస్కృతిక వారసత్వం, ప్రకృతి అందాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, హస్తకళలు, సంప్రదాయ వంటకాలు, ప్రత్యేక పర్యాటక అనుభవాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో తెలంగాణ టూరిజం శాఖ వినూత్న కార్యక్రమంగా ‘టూరిజం ఆన్ వీల్స్’ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.ఈ కార్యక్రమం కింద ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార వాహనాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రదేశాలు, పర్యాటక కేంద్రాలు, వివిధ జిల్లాల్లో నిర్వహించే కార్యక్రమాలకు తీసుకెళ్లి తెలంగాణ పర్యాటక విశిష్టతను ప్రజలకు పరిచయం చేస్తున్నారు. ఆకర్షణీయమైన బ్రాండింగ్, ఎల్ఇడి డిస్‌ప్లేలు, బ్రోచర్లు, డిజిటల్ కంటెంట్, ప్రచార కార్యక్రమాల ద్వారా తెలంగాణను ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా నిలబెట్టే ప్రయత్నం జరుగుతోంది. అంతేకాకుండా ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ సంప్రదాయ కళలు, హస్తకళలు, చేనేత ఉత్పత్తులు, జిఐ ట్యాగ్ పొందిన ఉత్పత్తులకు కూడా ప్రాధాన్యం కల్పిస్తూ స్థానిక పర్యాటకాన్ని, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా ఇప్పటివరకు పెద్దగా గుర్తింపు పొందని పర్యాటక ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు స్థానిక కళాకారులు, పర్యాటక ఆధారిత జీవనోపాధులకు ఈ కార్యక్రమం తోడ్పడుతోంది.

ఇప్పటివరకు ఈ ప్రచార వాహనం బుద్ధవనం–నాగార్జునసాగర్ (నల్గొండ జిల్లా), యాదగిరిగుట్ట, పెంబర్తి, వరంగల్ హరిత కాకతీయ హోటల్, వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి, హనుమకొండ జిల్లా కలెక్టరేట్, భద్రకాళి ఆలయం, రామప్ప దేవాలయం, లక్నవరం సరస్సు, కాళేశ్వరం ఆల యం, మంచిర్యాల జిల్లా జన్నారం, కడెం రిజర్వాయర్, నిజామాబాద్ హరిత ఇందూర్ ఇన్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు వెయ్యికి పైగా పర్యాటకులు ఈ వాహనాన్ని సందర్శించి ప్రభుత్వ వినూత్న కార్యక్రమంగా అభినందించారు. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలపై మెరుగైన అవగాహన కలిగిందని సందర్శకులు అభిప్రాయపడ్డారు.




## ఎపిలో తెలంగాణ ఎన్‌ఆర్ఐ అడ్వైజరీ కమిటీ పర్యటన



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్‌ఆర్ఐ అడ్వైజరీ కమిటీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించింది. రెం డు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు కమిటీ చై ర్మన్ బిఎం వినోద్ కుమార్, నిజామాబాద్ రూరల్ ఎంఎల్‌ఎ ఆర్.భూపతి రెడ్డి నాయకత్వంలో ఎపి ప్రభుత్వం ఎన్‌ఆర్ఐ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో సమావేశమైంది. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా తాడేపల్లిలోని ఎపి ఎన్‌ఆర్‌టి సొసైటీ కార్యాలయంలో ఎపి ఎన్‌ఆర్‌టి అధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేమూరు విజయ్ కుమార్, సిఇఒ కృష్ణ మోహన్‌లతో సమీక్ష నిర్వహించారు. ఎన్‌ఆర్ఐల సం క్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే విధివిధానాల రూపకల్పనలో ఎపి ప్రభుత్వం, తమ మంత్రిత్వ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారుగా 50 లక్షల మంది వలసదారులు ఉన్నారన్నా రు. ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని, ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వ ఎన్‌ఆర్ఐ కొత్త పాలసీని రూపొందించేందుకు అడ్వయిజరీ కమిటీ వివిధ రాష్ట్రాలలో పర్యటిస్తుందని వివరించారు.

## ముగ్గురు చిన్నారులు మృతి

(మొదటి పేజీ తరువాయి)

అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. కొండపూర్ గ్రామానికి చెందిన మనవిత్ (10), మనస్విని (9), షర్విండ్ (7) అనే ము గ్గురు చిన్నారులు ఆడుకోవడానికి బయటకు వెళ్లారు. ఈ క్రమంలో గ్రామంలోని కోనే రు సమీపంలోకి వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. లోతు ఎ క్కువగా ఉండటంతో నీటి నుంచి బయటకు రాలేక ఊపిరాడక ముగ్గురూ నీటిలోనే ప్రాణాలు విడిచారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. చిన్నారులు కోనేరులో పడిపోయిన విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆ వెంటనే మేడిపల్లి పోలీసులు హుటాహుటిన స్పాట్‌కు చేరుకున్నారు.స్థానికుల సాయంతో కోనేరులో గాలించి చిన్నారుల మృతదేహాలను వెలికితీశారు. ముక్కుపచ్చలారని చిన్నారుల శవాలను చూసి తల్లిదండ్రులు,బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఇబ్బందేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించాను. ఇందు లో భాగంగానే హైదరాబాద్ మెట్రో రెం డోదశ ప్రాజెక్టుకు సంబంధించిన అం శంపైనా కూడా వారు చర్చించారు. ఇ ప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఎల్అండ్‌టి సం స్థ నుంచి మెట్రోను టేక్ ఒవర్ చేసుకు న్న నేపథ్యంలో మిగిలిన రెండో దశ ప నులకు సంబంధించిన డిటేల్డ్ ప్రాజెక్ట్ రి పోర్ట్ (డిపిఆర్ ), ఇతర సాంకేతిక వివరాలు అందిన తర్వాత కేంద్ర ప్రభు త్వం సమగ్రంగా పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపినట్టు కిషన్ రెడ్డి వివరించా రు. హైదరాబాద్ నగర అభివృద్ధికి, ప్ర జలకు మెరుగైన మౌలిక వసతులు క ల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తోందని మనోహర్ లాల్ ఖట్టర్ స్పష్టం చేసినందుకు కి షన్ రెడ్డి ఆయనకు హైదరాబాద్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

‘మూసీ’ 39 ఎస్‌టిపిలకు మంజూరు...

కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం లో భాగంగా మూసీనదిలో కలుస్తున్న మురుగు నీటిని శుద్ధి చేసేందుకు మొత్త ం 39 సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను (ఎస్‌టిపి) మంజూరు చేసిందని, ఈ ప్రాజెక్టుల మొత్తం వ్యయం రూ.3,975 కో ట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపా రు. ఈ 39 ఎస్‌టిపిల ద్వారా రో జుకు 972 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసే సామర్థ్యం ఉందని, తద్వారా శుద్ధి చేయని వ్యర్థ నీరు నే రుగా మూసీనదిలో కలవకుండా నిరోధి ంచడంతో పాటు మూసీనది పరిరక్షణ, నగర పారిశుద్ధ్య మెరుగుదలకు ఇది ఎ ంతో దోహదపడుతుందని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపినట్టు కిషన్ రెడ్డి తెలిపారు.

## ‘ఆపరేషన్ ఆక్టోపస్ 3.0’

(మొదటి పేజీ తరువాయి)

వచ్చినప్పుడు లేదా మొబైల్ నంబర్ పోర్టబిలిటీ కేవైసీ కోసం వచ్చినప్పుడు, వారికి తెలియకుండానే అదనపు సిమ్ కార్డులను యాక్టివేట్ చేస్తున్నారు. కస్టమర్ల నుంచి బయోమెట్రిక్ తీసుకునే క్రమంలో.. 'నెట్‌వర్క్ సరిగా లేదు', 'సర్వర్ డౌన్ అయ్యింది', 'వేలిముద్ర సరిగా పడలేదు' అంటూ ఏజెంట్లు నమ్మబలికి.. రెండు, మూడు బయోమెట్రిక్ ను తీసుకుంటున్నారు. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైనట్లు గుర్తిస్తే.. ఆ మొదటి గంట గోల్డెన్ అవర్ అత్యంత కీలకం. ఏమాత్రం ఆలస్యం చేయకుండా, కంగారు పడకుండా.. వెంటనే 1930 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయండి లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయండి. హైదరాబాద్ సిటీ పోలీస్ అందిస్తున్న 'సిమిత్ర' సేవలను కూడా సద్వినియోగం చేసుకోండి.

## వైఫల్యానికి నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతున్నాయన్నారు. ప్రస్తుతం నీట్ ప్రశ్న పత్రం లీకేజీ వల్ల సుమారు 24 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడి, ఆందోళనలో ఉన్నప్పటికీ కేంద్రం కనీస బాధ్యత కూడా తీసుకోవడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ఒకే దేశం, ఒకే విధానం, ఒకే భాష, ఒకే పరీక్ష లాంటివి ప్రజలకు, విద్యార్థులకు కీడు తప్ప మేలు చేయడం లేదని విమర్శించారు. గతంలో మాదిరిగా రాష్ట్రాల వారీగా ఎంట్రన్స్ ఎగ్జామ్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ప్రతి పరీక్ష సమయంలో ఏదో ఒక కుంభకోణం వెలుగు చూస్తుందని, ప్రతి దాంట్లో కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు పరీక్ష ప్రశ్నా పత్రాల లీకేజీకి పాల్పడినవారికి శిక్షలు పడినట్లు తానూ చూడలేదన్నారు. ప్రైవేట్ కాలేజీల దోపిడీ, అన్యాయాలు, ఆకృత్యాలను అరికట్టాలంటే, ఇంటర్మీడియట్ నుంచి చదువు మొత్తం ప్రభుత్వ రంగ ఆధీనంలోకి తీసుకు రావాలని సూచించారు. ప్రొఫెసర్ ఎం.కొదండరాం మాట్లాడుతూ చదువు కోసం అప్పులు చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. విద్యా వ్యాపారం అయ్యాక ప్రశ్న పత్రాలు అమ్ముకోవడం సర్వ సాధారణమైందని, 1990 తర్వాత కోచింగ్ సెంటర్లు వెలిసిన నాటి నుంచే కుంభకోణాలు జరుగుతున్నాయని తెలిపారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ దేశంలో విద్యను పూర్తిగా కార్పొరేటీకరణ దిశగా నెట్టివేస్తున్న కేంద్ర ప్రభుత్వం, ప్రవేశ పరీక్షలను కేంద్రీకరించడం ద్వారా రాష్ట్రాల హక్కులను హరిస్తోందని విమర్శించారు. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.వి. చలపతిరావు,ఎన్ఎస్‌సియు రాష్ట్ర కార్యదర్శి మురహరి, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, అరుణోదయ తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు విమలక్క, బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. తుంగ బాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలు పూర్తిగా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ దిశగా సాగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘా నేతలు నితీష్, గడ్డం నాగార్జున, ఎం. కుమార్, స్వాతి, ఎ. గణేష్ ప్రవేశపెట్టిన నీట్ నిషేధించడం, ఎన్‌టి రద్దు, కోచింగ్ మాఫియా అరికట్టడం, పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ, నిందితులను కఠినంగా శిక్షించడం, రాష్ట్రాలకు పరీక్షల నిర్వహణ హక్కు కల్పించడం, రీనీట్‌ను స్వతంత్ర సంస్థతో నిర్వహించడం తదితర తీర్మాణాలను ఆమోదించారు. ఈ సమావేశంలో కె.మణికంఠ రెడ్డి, డా,గ్యార నరేష్,రెహమాన్, క్రాంతి, చైతన్య, పయాజ్, (ఎఐఎస్ఎఫ్), కె.పృథ్వీ, హారీష్, ధరణి, అశ్వనీ, (పిడి.ఎస్‌యు) రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేశ్( పిడి ఎస్‌యు), పల్లె మురళీ, రిషిక్, ప్రసాద్, జాస్మిన్ (ఎఐఎఫ్‌డిఎస్) దామెర కిరణ్, కె.అశోక్ రెడ్డి, (ఎస్ఎఫ్ఐ)తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సహాయం తదితర అంశాలపైన కేంద్ర మంత్రి నిర్మలా సీతరామన్‌కు భట్టి విక్రమార్క వినతిపత్రాన్ని సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా రాష్ట్రాలకు 50 ఏళ్ల వడ్డీ లేని రుణాల రూపంలో అందిస్తున్న సహకారానికి తెలంగాణ ప్రభుత్వం తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమని తెలిపారు. వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్యా,మౌలిక వసతుల పెట్టుబడులు కీలక పాత్ర పోషిస్తాయని, కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన మద్దతు లభిస్తే రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

**అప్పుల భారంతో పెరిగిన ఆర్థిక ఒత్తిడి...**

దేశంలో నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, 2014 నుంచి 2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థలు (ఎస్పివిల) ద్వారా చేపట్టిన అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందని భట్టి విక్రమార్క కేంద్ర మంత్రికి వివరించారు. అయిన ప్పటికీ విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందన్నారు. ప్రత్యేకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ (వైఐఐఆర్ఎస్ ) ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లాల వారీగా కొత్త మెడికల్ కళాశాలలు, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణ, విద్యా మౌలిక వసతుల బలోపేతం వంటి కార్యక్రమాలు సామాజిక సమానత్వంతో కూడిన సుస్థిర అభివృద్ధికి దోహదపడతాయని ఆయన తెలిపారు.

**రూ.30వేల కోట్ల పెట్టుబడులతో ప్రణాళిక**

విద్యా రంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.30 వేల కోట్ల పెట్టుబడులతో ప్రణాళికను రూపొందించిందని భట్టి విక్రమార్క అన్నారు. ఇందులో రూ.21వేల కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యా సంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నామని వివరించారు. ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎడిబి ) సహకారంతో రూ.4,049.11 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రాజెక్ట్, ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఎఐఐబి) సహకారంతో రూ.4,903.44 కోట్ల వ్యయంతో తెలంగాణ ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అప్‌గ్రేడేషన్ మిషన్ ప్రాజెక్టులకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ ఆమోదించినందుకు భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించిన రుణాలను రాష్ట్ర ఎఫ్ఆర్‌బిఎం పరిమితుల నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు.సాధారణ ఖర్చులు కాకుండా, భవిష్యత్ తరాల మానవ వనరుల అభివృద్ధికి, ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి,బిసి,మైనారిటీ వర్గాల విద్యా సాధికారతకు దోహదపడే దీర్ఘకాలిక మూలధన పెట్టుబడులని వివరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక కార్యదర్శి గౌరవ ఉప్పల్ ఉన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com